www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



16

ప్రకాశం

మంగళవారం 29, ఆగస్టు 2017



అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

- రాష్ట్రంలో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేయాలి
- అధికారులకు జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశం
- పెండింగ్ అర్జీలపై సమీక్ష

16 లో



తెలుగు.. వెలుగు

- నేడు తెలుగు భాషా దినోత్సవం
- రోజురోజుకూ మసకబారుతున్న మాతృభాష గొప్పతనం
- పరభాష మోజులో అన్యాయం

2 లో

- డీసీసీబీ చైర్మన్‌కు మద్దతుగా 10 మంది డైరెక్టర్‌ల రాజీనామా
- ఎమ్మెల్యేలను సంప్రదించిన అనంతరం నిర్ణయం
- మంత్రి ఆదినారాయణరెడ్డికి లేఖలు
- మెజారిటీ సభ్యుల సంఘీభావం
- ముదురుతున్న వివాదం
- నేడు అందుబాటులోకి రానున్న చైర్మన్ మోహన్

మీ వెంటే.. మేము!



ఆంధ్రజ్యోతి ప్రతినిధి, ఒంగోలు

డీసీసీసీబీ పాలకవర్గానికి, సహకార శాఖ ఉన్నతాధికారులకు మధ్య నెలకొన్న వివాదం ముదురుతోంది. బ్యాంకుపై రాష్ట్ర సహకార శాఖ కమిషనర్ (ఆర్‌సీఎస్) వేధింపులు ఎక్కువయ్యాయని ఆరోపిస్తూ మూడ్రోజుల క్రితం రాజీనామా చేసిన చైర్మన్ మోహన్ బాటలోనే మెజారిటీ డైరెక్టర్‌లు పయనిస్తున్నారు. ఆయనకు మద్దతుగా 10 మంది డైరెక్టర్‌లు రాజీనామా చేస్తున్నట్లు సోమవారం ప్రకటించారు. అందుకు సంబంధించిన లేఖలను రాష్ట్ర సహకార శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డికి రిజిస్టర్ పోస్టులో పంపారు. దీంతో సమస్య కొత్త మలుపు తిరుగుతున్నట్లు కన్పిస్తున్నప్పటికీ మోహన్‌ను శాంతింపజేసేందుకు గతంలో ఆయనకు బ్యాంకు చైర్మన్

మిగతా 15వ పేజీలో

రాజీనామా చేసిన డైరెక్టర్‌లు వీరే..

1. జాగర్లమూడి యల్లమందరావు, 2. చిట్టి సుభాషిణి, 3. గంగవరపు మీరమ్మ, 4. పూసపాటి సుబ్బరాజు, 5. గండికోట చిన్నవీరయ్య, 6. నీరుకట్టు రామారావు, 7. కర్నా లక్షారావు, 8. జానయ్య, 9. కందిమళ్ల చంద్రమౌళి, 10. దేవరకొండ రాములు



రిమ్స్ వైద్యశాలను సందర్శిస్తున్న వైద్యవిద్య డైరెక్టర్ సుబ్బారావు

రిమ్స్‌లో అక్రమాలపై విచారణ షురూ

- పోస్టుల భర్తీ, ప్రైవేటు వైద్యశాలలకు రోగుల తరలింపుపై ఫిర్యాదులు
- వైద్యశాలను సందర్శించిన వైద్య విద్య డైరెక్టర్
- ఆర్థోపెడిక్ విభాగం, తరగతి గదుల పరిశీలన
- నలుగురు వైద్యులకు రిమ్స్ డైరెక్టర్ మెమోలు

16 లో



విజయోత్సాహం

నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భారీ ఆధిక్యంతో విజయం సాధించడం ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా సోమవారం జిల్లావ్యాప్తంగా సంబరాలు చేసుకున్నారు. బాణ సంచా కాల్చుతూ, ప్రజలకు స్వీట్లు పంపిణీ చేస్తూ ఆనందోత్సాహాలను పంచుకున్నారు. పలు చోట్ల ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఒంగోలులోని కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ కేక్ కట్ చేశారు. అనంతరం డ్రమ్ము వాయిస్తూ కార్యకర్తల్లో మరింత ఉత్సాహం నింపారు.

15 లో

ఇంటర్వ్యూ

డీఎస్పీ యన్.వి. రామాంజనేయులు



వాట్సాప్ లోనూ ఫిర్యాదుల స్వీకరణ

ప్ర: డివిజన్‌లో శాంతి భద్రతల పరిస్థితిపై ప్రత్యేకంగా చేపట్టిన చర్యలు ఏమిటి?

గ్రామాల వారీగా అన్ని మండలాల్లో కానిస్టేబుళ్లను కేటాయించాం. వారి ద్వారా ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తున్నాం. ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూప్ కూడా ఏర్పాటు చేసి ప్రజల నుంచి ఫిర్యాదులు సేకరిస్తూ ఎప్పటికప్పుడు సమస్యను పరిష్కరిస్తున్నాం.

ఇటీవల కంభం ప్రాంతంలో జరుగుతున్న దొంగతనాలపై ఎటువంటి చర్యలు తీసుకున్నారు?

పట్టణ ప్రాంతంలో, గ్రామాలలో గస్తీ ముమ్మరం చేశాం. అనుమానితులను విచారిస్తున్నాం. దేవాలయాల వద్ద కూడా భద్రతను పెంచాం.

ఎస్‌ఐ, లేదా కింది స్థాయి సిబ్బంది సివిల్ పంచాయితీలకు పాల్పడి వసూళ్లకు దిగిన చర్యలు ఏమిటి?

పోలీసు శాఖలో సివిల్ పంచాయితీలకు తావులేదు. ఆ విధంగా ఎవరైనా పంచాయితీలు చేసినట్లు ఫిర్యాదులు అందినా, వసూళ్లకు దిగినట్లు రుజువు అయినా వెంటనే జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్తాం. వారిపై కఠిన చర్యలు కూడా ఉంటాయి.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులు పెండింగులో ఎన్ని? పరిష్కారంలో జాప్యానికి కారణమేమిటి?

డివిజన్‌లో దాదాపు 20 ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటి కేసులు పెండింగులో ఉన్నాయి. వాటిలో ఎక్కువగా భూ వివాదాల కారణంగా నమోదు అయిఉన్నాయి. అందుకు రెవెన్యూ అధికారులు సర్వేలో జాప్యం కారణంగా పరిష్కారం కాలేదు. త్వరలోనే పరిష్కరిస్తాం.

గణేష్ ఉత్సవాలపై తీసుకున్న ప్రత్యేక చర్యలేమిటి?

గణేష్ ఉత్సవాల నిర్వాహకులకు ముందుగానే అన్ని సూచనలు ఇచ్చాం. నిమజ్జన సమయంలో జాగ్రత్తలు తీసుకుంటూ గతంలో జరిగిన సంఘటన ఆధారంగా అన్ని చర్యలు తీసుకున్నాం.

-మార్కాపురం టౌన్

తెలుగు.. వెలుగు



నేడు తెలుగు భాషా దినోత్సవం

రోజురోజుకూ మసకబారుతున్న తెలుగు భాష గొప్పదనం

పరభాష మోజులో అన్యాయం

తేటతేట తెలుగు
ఇది తియ్యనైన తెలుగు
తేనె కన్నా మెరుగు
ఇది తీపిపాల పెరుగు

తెలుగుభాష గొప్పదనాన్ని, ఔనత్యాన్ని ఎందరో ఎలుగెత్తి చాటారు. అలనాటి శ్రీకృష్ణదేవరాయల మొదలు నేటి ఆధునిక కవుల వరకు తెలుగుభాష తియ్యదనం, ఆవశ్యకత గురించి ఎన్నో గ్రంథాలు రచించారు. కొన్నేళ్ల పోరాటం తరువాత తెలుగుభాషకు ప్రాచీనహోదా సంపాదించుకున్నాం. అయినప్పటికీ నేడు తెలుగుభాషకు లభిస్తున్న ప్రాధాన్యత, ఆదరణ ప్రశ్నార్థకమే. దాని ఆవశ్యకతను ప్రతి ఒక్కరికీ చాటిచెప్పాలనే ఉద్దేశంతో ఏర్పడిందే 'తెలుగు భాషా దినోత్సవం'.

తెలుగును వ్యావహారిక భాషలోకి తెచ్చిన ఘనత గిడుగుదే

ప్రతి ఏటా ఆగస్టు 29వ తేదీని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటాం. ఆ రోజున తెలుగు భాషోద్యమ స్ఫూర్తిదాత, ప్రథమ భారతీయ భాషాశాస్త్రవేత్తగా ఎన్నదగిన గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి. ఆయన జయంతినే తెలుగు భాషా దినోత్సవంగా రాష్ట్రప్రభుత్వం గుర్తించింది. 1863 ఆగష్టు 29న శ్రీకాకుళం జిల్లా పర్వతాలపేటలో గిడుగు జన్మించారు. ఆయన తెలుగు భాషపై పెద్ద ప్రయోగమే చేశారని చెప్పవచ్చు. అప్పటివరకు గ్రాంధిక భాషలో ఉన్న వచనాన్ని నిత్య వాడుకభాషలోకి తీసుకొచ్చి అందులోని మాధుర్యాన్ని సామాన్య ప్రజలకు సైతం తెలియజేశారు. ఆయన నడిపిన భాషోద్యమం కారణంగా... చదువు వ్యావహారిక భాషలోకి మారి అందరికీ అందు బాటులోకి వచ్చింది. అప్పటివరకు కేవలం పండితులకే పరిమితమైన సాహిత్యసృష్టి, అభిరుచి, సృజనాత్మకత ఉన్న ప్రతి ఒక్కరి ముంగిటికి చేరింది. 1906 నుంచి 1940వరకు దాదాపు మూడున్నర దశాబ్దాలు ఆయన తెలుగుభాష అభివృద్ధికి, తెలుగుభాషోద్యవానికి ఎనలేని కృషి చేశారు. ఆయన 'తెలుగు' అనే పత్రికను కూడా నడిపారు. 'శిష్టజన వ్యావహారికభాష లోకంలో సదా వినబడుతూనే ఉంటుంది. అది ఎప్పుడూ జీవంతో కళకళలాడుతూనే ఉంటుంది. గ్రాంధికభాష గ్రంథాలలో కనబడేదేకానీ వినబడేది కాదు." అంటూ వ్యావహారిక భాష ఆవశ్యకతను తెలియజెప్పారు రామ్మూర్తి పంతులు.

ఆంగ్లం అవసరమే అయినా...

కాలం మారిపోతోంది. దినదినప్రవర్ధమానం కావాల్సిన తెలుగు భాష అంతరించిపోతుందేమోనన్న ఆందోళన కలిగించే స్థాయికి చేరటం అందరూ బాధపడాల్సిన విషయమే. ఇందుకు కారణం లేకపోలేదు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యాబోధనలో తెలుగు మాధ్యమం ఉనికి ప్రశ్నార్థకంగా మారి దాని స్థానాన్ని ఆంగ్ల మాధ్యమం పూర్తిగా ఆక్రమించింది. తరానికి తరానికి వారధులు, భాషకు సారథులు అయిన యువతరం తెలుగు మాట్లాడడం, రాయటం మర్చిపోతున్నారు. కొన్ని ప్రైవేట్ పాఠశాలల్లో ఏ విద్యార్థి అయినా తెలుగులో మాట్లాడితే దండించి అపరాధరుసుం వసూలుచేసే దౌర్భాగ్య పరిస్థితులను తెలుగురాష్ట్రాల్లో నెలకొనడం దౌర్భాగ్యం. మారిన దేశ కాల పరిస్థితులు, పెరిగిన సాంకేతిక పరిజ్ఞానం, జీవనభృతి వీటన్నిటి దృష్ట్యా ఆంగ్లం అవసరమే అయినప్పటికీ, మన మాతృభాష తెలుగును మరచిపోవటం ఏ మాత్రం సమంజసం కాదు. తెలుగు భాషా వికాసానికి ప్రభుత్వం, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తగినంత కృషి చేయటం లేదన్నది వాస్తవం. కేవలం మార్కులకే ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్న తల్లిదండ్రులు సైతం తెలుగు భాషను పట్టించుకోకపోవడం గమనార్హం.

ఏది ఏమైనప్పటికీ ఏడాదికి ఒకసారి తెలుగు భాష దినోత్సవాన్ని మొక్కుబడిగా నిర్వహించకుండా, అధికారులు, ప్రజాప్రతినిధులు, సాహిత్యవేత్తలు నిరంతరం కృషి చేసినపుడే తెలుగుభాషకు పూర్వవైభవం సమకూరి పరిఢవిల్లుతుంది.

-ఒంగోలు కల్చరల్



జిల్లా గ్రంథాలయానికి నిధుల కొరత

పఠనం ద్వారా భాష వ్యాప్తి చెందుతుంది. అటువంటి పఠనానికి కేంద్రమైన గ్రంథాలయంలో గ్రంథాల కొనుగోలు నిలిచిపోయింది. జిల్లా గ్రంథాలయ సంస్థకు పాలకవర్గం ఏర్పాటు కాకపోవటం, స్థానిక సంస్థల నుంచి గ్రంథాలయ సంస్థకు అందాల్సిన నిధులు అందడం లేదు. దీంతో కొన్నేళ్లుగా గ్రంథాలయ సంస్థ చెప్పుకోదగిన మంచి గ్రంథాలను కొనుగోలు చేయలేకపోతోంది.

తెలుగు మాద్యమంలో చదివితే 5 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి

తెలుగుభాషకు పూర్వవైభవం తేవాలంటే అటు ప్రభుత్వం, ఇటు ప్రజలు ఎవరివంతు కృషి వారు చేయాలి. తెలుగు మాద్యమంలో చదివిన విద్యార్థికి ఉద్యోగ నియామకాలలో కనీసం 5 శాతం రిజర్వేషన్ ఇచ్చేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి. తల్లిదండ్రులు సైతం ఇంట్లో తమ పిల్లలకు తెలుగులో స్పష్టంగా మాట్లాడి, రాసేలా శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉంది. మన రాష్ట్ర అధికార భాష అయిన తెలుగు అభివృద్ధికి ఏర్పాటు చేసిన అధికారభాషా సంఘం ఎక్కడ ఉందో తెలియని పరిస్థితి. దాని కార్యకలాపాలను విస్తృతం చేయాల్సిన అవసరం ఉంది.



ఘనంగా తెలుగుభాష దినోత్సవ సదస్సు

ఒంగోలు కల్చరల్ : ప్రకాశం జిల్లా ముస్లిం రచయితల సంఘం ఆధ్వర్యంలో తెలుగుభాష దినోత్సవ సదస్సు సోమవారం ఉదయం ఘనంగా జరిగింది. ఇస్లాంపేటలోని లిటిల్ ఏంజిల్స్ పాఠశాలలో జరిగిన ఈ సదస్సుకు షేక్ మహబూబ్ జాన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా షేక్ మహబూబ్ జాన్ రచించిన అభిషిక్తులు అపోస్తలు అను పుస్కకాన్ని ఆవిష్కరించారు. మధురభారతి అధ్యక్షుడు మల్లవరపు రాజేశ్వరావు మాట్లాడుతూ తెలుగుభాష గొప్పదనం విద్యార్థులకు తెలిసేలా కార్యక్రమాన్ని పాఠశాలలో ఏర్పాటుచేయటం అభినందనీయమన్నారు. శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవాసమితి అధ్యక్షుడు కుర్రా ప్రసాద్‌బాబు, పాఠశాల కరస్పాండెంట్ షాజీ, కె.బాదరయ్య, షేక్ ఫజీలుల్లా పాల్గొన్నారు.



మహబూబ్‌జాన్ రచించిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రాజేశ్వరరావు, ప్రసాద్‌బాబు, షాజీ, బాదరయ్య, ఫజీలుల్లా

నేడు గిడుగు రామ్మూర్తి జయంతి వేడుకలు

ఒంగోలు కలెక్టరేట్ : తెలుగు వ్యవహారిక భాషా పితామహులు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు స్థానిక అంబేద్కర్ భవన్‌లో తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు డీఆర్వో, జిల్లా అధికార భాషా సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి సోమవారం ఒక ప్రకట నలో తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాషాభిమానులందరూ పాల్గొనాలని ఆయన కోరారు.

అంతర్ జిల్లాల దొంగ అరెస్టు

రెండు సెల్‌ఫోన్లు, రూ.25,400 స్వాధీనం


వివరాలను వెల్లడిస్తున్న తాలూకా సీఐ వెంకటేశ్వర్లు, వెనుక నిందితుడు

ఒంగోలు క్రైం : రాష్ట్రంలో పలుప్రాంతాలలో దొంగతనాలకు పాల్పడుతున్న కొమ్మాలపాటి గోవర్దన్‌ను పోలీసులు అరెస్టు చేశారు. రెండు సెల్‌ఫోన్లను, రూ.25,400, రోల్డుగోల్డు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. తాలూకా ఇన్‌స్పెక్టర్ గంగా వెంకటేశ్వర్లు సోమవారం విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. నెల్లూరు జిల్లా కావలి సంకలవారి తోటలో నివాసం ఉండే కొమ్మాలపాటి గోవర్దన్ చిన్ననాటి నుండే దొంగతనాలకు అలవాటు పడ్డాడు. బడ్డీకొట్లు, గుడిలో హుండీలు, ఇళ్లలో దొంగతనాలను చేస్తూ అనేక మార్లు పట్టుబడ్డాడు. ఇతనిపై కృష్ణా, నెల్లూరు, ప్రకాశం జిల్లాలో అనేక దొంగతనం కేసులు నమోదై ఉన్నాయి. గత నెలలో ఒంగోలు ప్రగతి కాలనీలో ఓ ఇంట్లో బీరువాలోని బంగారు చైను, ఉంగరం దొంగిలించాడు. అదేరోజు మంగళాద్రి పురం పోలేరమ్మగుడిలో హుండీని దొంగిలించి పరారయ్యాడు. అమరుసటి రోజు పేర్నమిట్టలో ఓ ఇంట్లో రెండు సెల్‌ఫోన్లు, రోల్డుగోల్డు అభరణాలను ఆపహరించుకెళ్ళాడు. ఈ మేరకు కేసులు నమోదు చేసిన తాలూకా పోలీసులు నిందితుడ్ని పట్టుకొని సొత్తును స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తు లో ప్రతిభ కనబరిచిన ఎస్సై ఎన్‌సి ప్రసాదు, హెడ్ కానిస్టేబుల్ అన్వర్ బాషా, కానిస్టేబుళ్ళు మౌలా, శివాలను అభినందించారు.


స్వాధీనం చేసుకున్న నగదు, రోల్డుగోల్డు ఆభరణాలు, సెల్‌ఫోన్లు

భార్యను చంపిన కేసులో భర్త అరెస్ట్


వివరాలను వెల్లడిస్తున్న సీఐ భీమానాయక్

జరుగుమల్లి: మండలంలోని కొత్తపాలెం గ్రామంలో ఈ నెల 22న మద్యం సేవించి వచ్చి భార్య కలికివాయి బాలను హత్యచేసిన సంఘటనతో భర్త రవికుమార్ పరారయ్యాడు. సమాచారం మేరకు సోమవారం శింగరాయకొండ సీఐ భీమానాయక్ ఆధ్వర్యంలో జరుగుమల్లి పోలీసులు కామేపల్లి బస్టాండ్ వద్ద అతడిని అరెస్టు చేశారు. నిందితుడు చెప్పిన వివరాల మేరకు బాలను గొంతు పట్టుకుని ఊపిరాడకుండా చేయగా దీంతో ఆమె చనిపోయింది. రవికుమార్‌ను కోర్టుకు హాజరుపరుస్తున్నట్లు సీఐ తెలిపారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఫ్రిజ్ దగ్ధం

మేదరమెట్ల: మేదరమెట్లలోని సాయిబాబ గుడి సమీపంలోని షాకీరా ఇంటిలో సోమవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఫ్రిజ్ కాలిపోయింది. మంటలు రావడంతో ఇంటితో పాటు ఫ్రిజ్‌లోని వస్తువులన్నీ పొగసూరి పోయాయి. ఎస్‌ఐ వై.పాండురంగారావు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

ఆర్‌టీసీ బస్సు ఢీకొని ఆటో డ్రైవర్ మృతి


ఆటోలో తిరుమలరావు మృతదేహం

కారుమంచి(టంగుటూరు): ఆర్‌టీసీ బస్సు ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొట్టింది. ఈప్రమాదంలో ఆటో డ్రైవర్ చల్లాపల్లి తిరుమలరావు(37) అక్కడికక్కడే మృతి చెందాడు. ఆటోలో ఉన్న ముగ్గురు ప్రయాణికులు గాయపడ్డారు. ఈ సంఘటన సోమవారం ఉదయం మండలంలోని కారుమంచి సమీపాన ఇనగలేరు వాగు దగ్గరలోని పాతవాగుపై జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూరారెడ్డిపాలెం నుంచి ప్రయాణికులతో వస్తున్న ఆటోను ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఆటో ముందు భాగం పూర్తిగా దెబ్బతిన్నది. డ్రైవర్ తిరుమలరావు అక్కడికక్కడే మృతి చెందాడు. ఆటోలో ప్రయాణిస్తున్న కారుమంచి మండల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు స్రవంతి, భాగ్యలక్ష్మి, మాలతి గాయపడ్డారు. వీరిని వెంటనే ఒంగోలు రిమ్స్‌కు తరలిం చారు. ఆటో డ్రైవర్ మృతదేహాన్ని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలున్నారు. అతడి భార్య కొన్ని నెలల క్రితమే బిడ్డకు జన్మనిచ్చింది. ఇతనికి వృద్ధ తల్లిదండ్రులున్నారు.

విద్యుత్ ఏడీఈకి మూడేళ్ల జైలు శిక్ష

ఒంగోలు క్రైం : రైతు వద్ద లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడిన విద్యుత్ శాఖ ఎడిఈ ఎస్.శ్రీనివాసులు రెడ్డికి మూడేళ్ళ జైలుశిక్ష, 5వేలు జరిమానా విధిస్తూ నెల్లూరు ఏసీబీ కోర్టు న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ సోమవారం తీర్పు చెప్పారు. యర్రగొండపాలెం ఏడీఈగా పనిచేస్తున్న శ్రీనివాసులరెడ్డి 2014 నవంబరు 24న మందా ఐజక్‌వద్ద ట్రాన్సు ఫార్మర్ ఏర్పాటుకు రూ.8 వేలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధకశాఖ అధికారులకు పట్టుబడ్డాడు. నెల్లూరు కోర్టులో శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చినట్లు ఒంగోలు ఏసీబీ డీఎస్పీ తోటప్రబాకర్ తెలిపారు.

మోటారుసైకిల్ ఢీకొని వృద్ధుడి మృతి - మోటారుసైక్లిస్టుకు తీవ్ర గాయాలు


కోటిరెడ్డి మృతదేహం


రక్తంమడుగులో మోటారుసైక్లిస్టు

చీమకుర్తి: మోటారుసైకిల్ ఢీకొని చెరువుకొమ్ముపాలెంకు చెందిన పూసపాటి కోటిరెడ్డి(69) మృతి చెందాడు. బైక్ నడుపుతున్న దేవరకొండ ఆంజనేయులు తీవ్ర గాయాల పాలవడంతో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. సోమవారం పట్టణంలోని గాంధీనగర్ సమీపంలో కర్నూల్ రోడ్డుపై ఈ సంఘటన జరిగింది. పూసపాటి కోటిరెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షుడు మేడగం రమణారెడ్డికి మామ. రమణారెడ్డి మృతి చెందాక మూడేళ్ళుగా చీమకుర్తిలోని గాంధీనగర్ వద్దఉన్న కుమార్తె ఇంట్లోనే ఉంటున్నాడు. సోమవారం సాయంత్రం ఇంటినుంచి రహదారిపై నడుచుకుంటూ వెళ్తుండగా పట్టణానికి చెందిన దేవకొండ ఆంజనేయులు తన మిత్రుడితో కలిసి ద్విచక్రవాహనంపై ఒంగోలు వైపు వెళ్తూ ఢీకొట్టాడు. ఎస్ఐ జి.వి.చౌదరి సంఘటనాస్థలాన్ని పరిశీలిచి కేసు నమోదు చేశారు.

8 మందిపై కేసు నమోదు

గుడ్లూరు: మండలంలోని పరకండపాడు గ్రామంలో ఇద్దరు మహిళల మధ్య జరిగిన ఘర్షణ చిలికిచిలికి గాలివానగా మారడంతో ఇరువర్గాల మధ్య కొట్లాటకు దారితీయడంతో బాధితుల ఫిర్యాదు మేరకు ఇరువర్గాలకు చెందిన 8 మందిపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ ఎస్‌కె మస్తాన్‌షరీఫ్ సోమవారం తెలిపారు. హోటల్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న రావుల జ్యోతి అదే హోటల్ పక్కనే ఉంటున్న రాచపూడి వరమ్మ మధ్య ఘర్షణ చెలరేగింది. హోటల్‌కు సంబంధించి మురికి నీరు, ఎంగిలాకులు తన ఇంటి వైపుకు వస్తున్నాయని వరమ్మ ఆరోపించింది. వరమ్మ ఇంట్లో నుంచి వచ్చే మురుగునీరు హోటల్ ముందుకు వస్తున్నాయని జ్యోతి ఆరోపించడంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చెలరేగి కొట్లాటకు దారితీసింది. పరస్పరం ఒకరిపై ఒకరు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఇరు వర్గాలపై కేసు నమోదు చేశారు.

30 నుంచి యోగా శిక్షణ

రాచర్ల : మండల కేంద్రం రాచర్లలోని స్పందన ఉన్నత పాఠశాలలో ఈ నెల 30 నుంచి 6 రోజులపాటు ఆనందమయ యోగా శిక్షణ నిర్వహించనున్నట్టు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా ఉపాధ్యాయుడు బీఎస్ నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణలో 18 సంవత్సరాల నిండిన వారు ఎవరైనా పాల్గొనవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బస్సులు తక్కువ.. ప్రయాణికులు ఎక్కువ

ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణాలు

రాకపోకలకు నిత్యం అవస్థలు

భయాందోళనలో విద్యార్థులు, ప్రజలు


బస్సు టాప్ ఎక్కిన ప్రయాణికులు

కంభం : భౌగోళికంగా రెండు పాయలుగా చీలి ఉన్న అర్ధవీడు మండలానికి కావాల్సిన మేర బస్సులు లేకపోవడంతో రెండు లోయల్లోని ప్రయాణికులు, విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఉన్న కొద్దిపాటి బస్సుల్లో టాప్ సర్వీస్‌లో ప్రయాణం చేస్తున్న వారి పరిస్థితి క్షణక్షణ గండంగా ఉంది.

రద్దీ రూట్లలో ఆర్టీసీ బస్సులు తక్కువగా ఉండడంతో ప్రయాణికుల తీవ్ర అవస్థలు పడుతున్నారు. నిల్చునేందుకు కూడా స్థలం లేకపోవడంతో బస్సుఫుట్‌పాత్‌పై కొందరు, టాప్‌పై మరికొందరు, మిగిలినవారు నిచ్చెనలపై వేలాడుతూ ప్రయాణించాల్సి వస్తోంది. అడుగుకో గుంత, మూలమలుపులతో బస్సు ఎక్కడ బోల్తాపడుతుందోనని వారు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్నారు. ముఖ్యంగా అర్ధవీడు మండలంలోని వెలగలపాయ, పాపినేనిపల్లి రూట్ల నుంచి నిత్యం వందలాదిమంది విద్యార్థులు, ఇంటర్, డిగ్రీ, ఆపై స్థాయి చదువులకు కంభంకు రోజూ వస్తుంటారు. ఉదయం, సాయంత్రం వీరు బస్సుల్లో రాకపోకలు జరిపేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. రద్దీ రూట్లలో అదనపు సర్వీసులు వేయాలని విద్యార్థులు ప్రజలు కోరుతున్నారు.

ముగ్గురు కొత్త వీఆర్‌వోలు

రాచర్ల : మండలానికి కొత్తగా ముగ్గురు వీఆర్‌వోలను నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్టు తహసీల్దార్ కె.ఎలిజబెత్‌రాణి తెలిపారు. యడవల్లి పంచాయతీకి గతంలో పని చేసిన కె.శంకర్‌రెడ్డి, గుడిమెట్ట పంచాయతీకి పి.శేఖర్‌రెడ్డి, పాలకవీడు పంచాయతీకి నారాయణను వీఆర్వోలుగా నియమించినట్టు చెప్పారు. నారాయణ ఇప్పటికే విధుల్లో చేరారని, గుడిమెట్ట పంచాయతీ వీఆర్‌వో షేక్ ఖాశింపీరా పెద్దారవీడు మండలానికి బదిలీ అయ్యారని వివరించారు.

దళితులకు న్యాయం చేయాలి

రాచర్ల : మండలంలోని చినగానిపల్లెలో దళితులకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు అగ్రవర్ణాల వారి చేతుల్లో ఉన్నాయని, విచారణ జరిపించి మళ్లీ దళితులకు పట్టాలు ఇవ్వాలని ఏపీ షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ మండల అధ్యక్షుడు మోతుకూరి శ్రీనివాసులు కోరారు. ఈ మేరకు సోమవారం గ్రీవెన్స్‌సెల్‌లో తహసీల్దార్ కె.ఎలిజబెత్‌రాణికి వినతిపత్రం అందజేశారు. 2002 సంవత్సరంలో చినగానిపల్లెలో దాదాపు 40 మంది దళితులకు ఇళ్ల స్థలాలు ఇచ్చారని, అయితే అవి వారికి చేరలేదని, అంతేకాకుండా శ్మశానస్థలం కూడా ఆక్రమణలో ఉందని వివరించారు. తక్షణం స్పందించి దళితులకు న్యాయం చేయడం పాటూ శ్మశాన స్థలం సర్వే చేయించి హద్దులు వేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి యామా సంజీవయ్య, వైసీపీ జిల్లా కార్యదర్శి సగినాల సాయి పాల్గొన్నారు.

లారీ డ్రైవర్ హల్‌చల్

గిద్దలూరు : మద్యం మత్తులో ఓ లారీ డ్రైవర్ హల్‌చల్ చేశాడు. నంద్యాల వైపు నుంచి మార్కాపురం వైపునకు లోడుతో వెళుతున్న లారీ దిగువమెట్ట వద్ద ఆదివారం అర్ధరాత్రి ఆగి ఉన్న మరో లారీని ఢీకొట్టింది. బాగా తాగి ఉన్న డ్రైవర్ ఆపకుండా గిద్దలూరు మీదుగా తాటిచెర్లమోటు వద్దకు వచ్చి చెక్‌పోస్టు గేటును కూడా ఢీకొట్టాడు. అక్కడితో ఆగకుండా అలాగే ముందుకు వెళ్లి ముత్రాసుపల్లి వద్ద రోడ్డు మార్జిన్‌లోకి లారీని దింపడంతో ఇరుక్కుపోయింది. వాహనాన్ని అక్కడే వదిలేసి పారిపోయాడు. ఈ ఘటనలో ఎవరికీ ఏ ప్రమాదం జరగలేదు.

అంధకారంలో రైలు బోగీలు

గిద్దలూరు : కాచీగూడ నుంచి గిద్దలూరు మీదుగా గుంటూరు వెళ్లే ప్యాసింజర్ రైలులో లైట్లు వెలగకపోవడంతో బోగీలన్నీ చిమ్మచీకటిగా మారాయి. దీంతో ప్రయాణికులు ఆందోళన చెందారు. రైలులోని 6 బోగీల్లో లైట్లు వెలుగక అంధకారంలో ఉన్నామని, రైల్వే సిబ్బందికి చెప్పినా పట్టించుకోలేదని ప్రయాణికులు సోమవారం రాత్రి విలేఖర్లకు ఫోన్లలో తెలిపారు.

అన్నదానం

గిద్దలూరు : వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని పశువుల ఆసుపత్రి సమీపంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని ఉయ్యాలవాడ సర్పంచ్ గోపాలకృష్ణ ప్రారంభించారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఇల్లూరి మురళి, నంబూరి శ్రీను, అరుణ్‌యాదవ్, చంద్రశ్రీను తదితరులు పాల్గొన్నారు.

నేడు రుణాలకు ఇంటర్వ్యూలు

కంభం : కార్పొరేషన్ రుణాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి మంగళవారం ఉదయం 11 గంటలకు స్థానిక ఎంపీడీవో కార్యాలయలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు ఎంపీడీవో నిర్మలాజ్యోతి తెలిపారు. దరఖాస్తుదారులు ఆధార్, రేషన్ కార్డులు ఆన్‌లైన్ దరఖాస్తు ఫారం, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలన్నారు. బ్యాంకు అధికారులు సమక్షంలో ఇంటర్వ్యూ జరుగుతాయని చెప్పారు.

తెలుగు తమ్ముళ్ల సంబరాలు

కొమరోలు : నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలుపొందడంతో మండలంలో టీడీపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో టపాసులను పేల్చి, మిఠాయిలు పంచిపెట్టుకున్నారు. ఈ సందర్భంగా మండల జన్మభూమి కమిటీ సభ్యుడు మాజీ జడ్పీటీసీ సభ్యుడు వీవీ రాఘవరెడ్డి మాట్లాడుతూ వచ్చే సాధారణ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీనే విజయకేతనం ఎగురవేస్తుందనడానికి నంద్యాల గెలుపు సూచికని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ షేక్ అబ్దుల్‌ఖాదర్, కొమరోలు సొసైటీ అధ్యక్షుడు పులకుర్తి వెంకటేశ్వర్లు, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ నబీ, చలిచీమల శ్రీనివాసచౌదరి, తుమ్మలపెంట వెంకటరమణ, మోహన్‌రెడ్డి, గుర్రప్ప, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కంభం : మండలంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున బాణసంచా కాల్చి పరస్పర అభినందనలు తెలుపుకున్నారు. టీడీపీ మండల నాయకుడు నారు అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో కందులాపురం సెంటర్లో జరిగిన విజయోత్సవ కార్యక్రమంలో లింగాపురం సర్పంచ్ రామసుబ్బారెడ్డి, రావిపాడు సర్పంచ్ కోటయ్య, గోనా చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.


కొమరోలులో ఆనందం వ్యక్తం చేస్తున్న టీడీపీ నాయకులు


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో వెంకటేశ్వర్లు

ప్రభుత్వ పాఠశాలలను ఆదరిస్తేనే మనుగడ

కొమరోలు : ప్రభుత్వ పాఠశాలలను తల్లిదండ్రులు, విద్యార్థులు ఆదరిస్తేనే వాటి మనుగడ సాధ్యమవుతుందని ఎంఈవో వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని భావాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాఠశాల మూతపడితే తెరిపించడం చాలా కష్టమన్నారు. కార్యక్రమంలో సీఆర్పీ పుల్లయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంప్రదాయ పంటల్లో అధిక పోషకాలు

- **సేఫ్-చేతన డీమ్డ్ కోఆర్డినేటర్ పుల్లన్న**

కంభం : జన్యు మార్పిడి పంటలకన్నా సంప్రదాయ పంటల్లోనే అధిక పోషకాలు ఉంటాయని సేఫ్-చేతన డీమ్డ్ కోఆర్డినేటర్ జి.పుల్లన్న తెలిపా రు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సేఫ్ చేతన నెట్‌వర్క్ ఆధ్వర్యం లో జన్యుమార్పిడి పంటలపై విద్యార్థులకు అవగాహన సదస్సు ఏ ర్పా టుచేశారు. ఈ సందర్భంగా వారికి క్విజ్ పోటీలు నిర్వహించి బహుమ తులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని విక్టోరియా మహారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


క్విజ్ పోటీలో పాల్గొన్న విద్యార్థులు

అసంపూర్తి గృహాలకు నిధులు

కంభం : మండలంలో అసంపూర్తిగా నిలిచిపోయిన 184 గృహాలకు రాష్ట్ర ప్రభుత్వం ఫ్రీ ఎన్‌టీఆర్ స్కీమ్ కింద ఒక్కొక్క గృహానికి రూ. 25 వేల చొప్పున రూ 4.60 లక్షలు మంజూరు చేసినట్టు గృహ నిర్మాణశాఖ ఏఈ సురేష్‌బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 184 గృహాల్లో ఒక కంభం పసట్టణంలోనే 139, రావిపాడురోడ్డులో 50, మదర్ థెరిస్సా కాలనీలో 32, అర్బన్‌కాలనీలో 48, చిన్న కంభం పంచాయతీలో 10, కందులాపురంలో 19, లింగాపురంలో 1, పెద్దనల్లకాల్వలో 2, యర్రబాలెంలో 3, రావిపాడులో 4, తురిమెళ్ళలో 2, అక్కడక్కడా 9 గృహాలు ఉన్నట్టు వివరించారు. లబ్ధిదారులు తమ బ్యాంకు అకౌంట్, ఆధార్ వివరాలను గృహనిర్మాణశాఖ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గృహాలను పూర్తి చేసుకోవాలని సూచించారు.

సాగుకు భూమి కొనుగోలు చేసి ఇవ్వాలి

గిద్దలూరు : పొలం సాగు చేసుకునేందుకు వీలుగా ఎస్సీ మహిళ భూమి కొనుగోలు పథకం కింద భూమిని కొనుగోలు చేసి ఇవ్వాలని కంచుపల్లి ఎస్సీపాలెంకు చెందిన మహిళలు సోమవారం తహసీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. పొలాల్లో కూలీ పనులు చేసుకుంటామని, పిల్లలను కూడా చదివించుకోలేని పరిస్థితిలో ఉన్నామని, భూమి కొనుగోలు చేసి ఇచ్చి, తమ కుటుంబాలను ఆదుకోవాలని మహిళలు వినతిపత్రంలో పేర్కొన్నారు.

వినాయక నిమజ్జనంలో వ్యక్తిపై కత్తితో దాడి

చీరాల టౌన్ : వినాయకనిమజ్జనం సందర్భంగా పాతకక్షల నేపథ్యంలో ఒక వ్యక్తిపై ముగ్గురు దాడి చేసి గాయపరిచిన సంఘటన చీరాల సమీపంలోని వడ్డె సంఘంలో ఆదివారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వడ్డె సంఘానికి చెందిన కట్టా కుమార్‌తో అదే ప్రాంతానికి చెందిన ఇం డ్ల జెస్సీ, దేవరపల్లి ఎఫ్రా, బడుగు కృపారావులకు పాత గొడవలున్నాయి. ఆదివారం రాత్రి నిమజ్జనం సం దర్భంగా పాత వివాదాలను మనసులో పెట్టుకుని నిందితులు ముగ్గురు కత్తి, రాళ్ళు, కర్రతో దాడి చేసి గా యపరిచారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్సై పున్నారావు సోమవారం కేసు నమోదు చేశారు.

సినిమాలు

గిద్దలూరు

కృష్ణ	- నేనే రాజు నేనే మంత్రి
శ్రీనివాస	- వివేకం
వెంకటేశ్వర	- అర్జున్ రెడ్డి
నటరాజ్	- జయ జానకి నాయక

మూడు నెలల తరువాత

గిద్దలూరులో ప్రతిరోజు నీటి సరఫరా

ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి



రైల్వేస్టేషన్ సెంటర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

గిద్దలూరు: గిద్దలూరు పట్టణంలో మూడు నెలల తరువాత ప్రతిరోజు నీటి సరఫరా చేయనున్నట్టు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి తెలిపారు. గుండ్లమోటు ప్రాంతంలో డీప్‌బోర్లు వేసి కేఎస్‌పల్లె వద్ద నిరుపయోగంగా ఉన్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను వినియోగంలోకి తెచ్చి నీటి సరఫరా చేయబోతున్నట్లు చెప్పారు. తాగునీటి సమస్య పరిష్కారం కోసం గత పాలకులు చెప్పిన మాటలు నీటిమూటలు అయ్యాయని, తాను మాత్రం సమస్య పరిష్కరించి చూపిస్తానని స్పష్టం చేశారు. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజారిటీతో గెలువగా స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి తన ఇంటి నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలతో ర్యాలీగా రైల్వేస్టేషన్ సెంటర్ వరకు వచ్చారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున టపాసులు పేల్చి ఆనందం పంచుకున్నారు. రైల్వేస్టేషన్ సెంటర్‌లో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడు హుందాతనాన్ని గాలికి వదిలి చంద్రబాబును తిట్టడమే ధ్యేయంగా పెట్టుకొని ప్రచారం చేసినప్పటికీ ప్రజలు మాత్రం అభివృద్ధికి, ధర్మానికి ఓట్లు వేసి గెలిపించారని అన్నారు. తల్లి, తండ్రి లేని పిల్లలు పోటీలో నిలబడితే గతంలో మూడుసార్లు ఈప్రాంతంలో ఎంపీగా భూమా గెలిచి అభివృద్ధి చేసిన విషయాన్ని గిద్దలూరు ప్రాంత వైసీపీ నాయకులు మరచిపోయి వారికి వ్యతిరేకంగా ప్రచారంలో పాల్గొనడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. కాకినాడలో కూడా ఇలాంటి విజయమే టీడీపీని వరించబోతుందన్నారు. 2019 లో కూడా రాష్ట్రంలో నంద్యాల లాంటి ప్రభంజనమే రానున్నదని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

గిద్దలూరు నియోజకవర్గంలో 3,700 పింఛన్లు కొత్తగా ఇచ్చామని, 6,500 కుటుంబాలకు తాజాగా పక్కా గృహాలు మంజూరు చేయించానని ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. రూ.50 కోట్లతో అంతర్గత సిమెంట్ రోడ్ల పనులు జరుగుతున్నాయని, రూ.40 కోట్లతో చెరువుల్లో పూడికతీత, చెక్‌డ్యాంల నిర్మాణం చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం నిర్మించిన చెక్‌డ్యాంలలో వర్షపునీరు నిలబడి రైతుల కలలు నిజమవుతున్న దృశ్యాలను నిత్యం విమర్శించే ప్రతిపక్ష నాయకులు చూడాలని ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలో మూడు షాదీఖానాల నిర్మాణానికి రూ.1.50 కోట్లు, 6 అంబేద్కర్ భవనాల నిర్మాణానికి రూ.3 కోట్లు, 6 బీసీ భవనాల నిర్మాణానికి రూ.2.40 కోట్లు, 6 కాపు భవనాల నిర్మాణానికి రూ.1.20 కోట్లు ముఖ్యమంత్రి మంజూరు చేశారని, ఇదంతా అభివృద్ధి కాదా అని ఆయన ప్రశ్నించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ బండారు వెంకటసుబ్బమ్మ, వైస్ ఛైర్మన్ పాలుగుళ్ళ శ్రీదేవి, అర్ధవీడు, బేస్తవారపేట ఎంపీపీలు రవి కుమార్, ఓసూరారెడ్డి, గిద్దలూరు, రాచర్ల, కొమరోలు, బేస్తవారపేట మండలాల టీడీపీ అధ్యక్షులు బండి వెంకటస్వామి, జీవనేశ్వర్‌రెడ్డి, ఎదురు శ్రీనివాసరెడ్డి, రామలింగారెడ్డి, పార్టీ నాయకులు రెడ్డి కాశిరెడ్డి, దమ్మాల జనార్దన్, దప్పిలి కాశిరెడ్డి, బిల్లా రమేష్, చలిచీమల శ్రీనివాస చౌదరి, సూరా స్వామిరంగారెడ్డి, బొమ్మినేని వెంకటేశ్వర్లు, రూతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మిర్చి రైతులను ఆదుకోవాలి

ఒంగోలు కలెక్టరేట్: వర్షాభావంతో పశ్చిమ ప్రాంతంలో నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు కోరారు. రైతు సంఘం ఆధ్వర్యంలో పశ్చిమ ప్రాంత మిర్చి రైతులు సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి కలెక్టర్ వినయ్‌చంద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరావు మాట్లాడుతూ జిల్లాలో 2016-17లో వర్షాభావంతో మిర్చి పంట దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. వారికి ప్రభుత్వం పరిహారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎకరానికి రూ.లక్ష వరకు పెట్టుబడి పెట్టారని, న్నారు. ఈ విషయాన్ని వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి తీసుకుపోవడంతో వెంటనే ఉద్యానవన శాఖ కమిషనర్‌కు ఈ సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారని తెలిపారు. అయితే, ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నష్టపోయిన మిర్చి రైతులకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం ఉపాధ్యక్షుడు కందిమళ్ళ రామకోటేశ్వరరావుతో పాటు పశ్చిమ ప్రాంత రైతులు పాల్గొన్నారు.

గిరిజనుల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు

జేడబ్ల్యూసీ నాయకుల హెచ్చరిక



మాట్లాడుతున్న కుడమల రామచంద్రయ్య

ఒంగోలు కలెక్టరేట్: ఆదివాసి(గిరిజన) సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే ఆందోళనలు తప్పవని జేడబ్ల్యూసీ నాయకులు హెచ్చరించారు. గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆదివాసి(గిరిజన) సంఘాల జాయింట్ యాక్షన్ వర్కింగ్ కమిటీ (జేడబ్ల్యూసీ) ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద జరిగిన నిరసన దీక్షలో కమిటీ ఛైర్మన్ కుడమల రామచంద్రయ్య పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగం కల్పించిన కనీస సౌకర్యాలను కూడా తెలుగుదేశం ప్రభుత్వం ఆదివాసులకు(గిరిజనులకు) అందించడంలేదని ఆరోపించారు. గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడాల్సిన రాష్ట్ర ప్రభుత్వమే గిరిజనులకు ఏమాత్రం చేయూతను అందించకుండా పద్ధతి ప్రకారం అణిచివేసేందుకు కుట్ర పన్నిందని ధ్వజమెత్తారు. ఈ విధానాలను మానుకోకపోతే తగిన మూల్యం తప్పదని హెచ్చరించారు.

ఎరుకుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన్. మోహన్ కుమార్ ధర్మా మాట్లాడుతూ ఇతర కులాలను గిరిజన(ఎస్టీ) జాబితాలో చేర్చాలనే ప్రతిపాదనను ప్రభుత్వం ఉపసంహరించుకొని, గిరిజన అభివృద్ధిపై చర్చించే గిరిజన సలహా మండలిని ఏర్పాటుచేయాలని డిమాండ్‌చేశారు. అటవీ హక్కుల చట్టాన్ని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని సక్రమంగా అమలుచేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. గిరిజన ప్రజా పోరాట సమితి అధ్యక్షుడు పేరం సత్యం మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని కులాలకు సహకార సంస్థలకు ఛైర్మన్, డైరెక్టర్‌ను నియమించిన ప్రభుత్వం గిరిజన సహకార సంస్థ ఛైర్మన్, డైరెక్టర్లను నియమించకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం ఇదే విధానాలను అమలుచేస్తే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జేడబ్ల్యూసీ ప్రధాన కార్యదర్శి మూడవత్ విష్ణునాయక్, కో ఆర్డినేటర్ బొజ్జగాని రామస్వామి, గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీరాం శ్రీనివాసరావు, యునైటెడ్ ట్రైబల్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి మేడా కృష్ణ, ఆదివాసీ విద్యార్థి పరిషత్ అధ్యక్షుడు ఇట్ల గురు ప్రసాద్, మాట సత్యం, యానాది సంక్షేమ సంఘం అధ్యక్షుడు మాల్యాద్రి, ప్రధాన కార్యదర్శి బి.రాకేష్, వై. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వినయ్‌చంద్

సత్వరమే సమస్యలను పరిష్కరించాలి

కలెక్టర్ వినయ్‌చంద్ ఆదేశం

ఒంగోలు కలెక్టరేట్: గ్రీవెన్స్‌సెల్‌లో వచ్చిన వివిధ రకాల సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వాడరేవు వినయ్‌చంద్ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని సీపీవో సమావేశపు హాలులో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌సెల్‌లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజానీకం పలురకాల సమస్యలను విన్నవించారు. ఆయా సమస్యలపై స్పందించిన కలెక్టర్ వినయ్‌చంద్ ఆ ఆర్జీలను ఆయా శాఖల అధికారులు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రీవెన్స్‌సెల్‌లో జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి, డీఆర్వో డాక్టర్ ఎన్.ప్రభాకర్ రెడ్డి, ఒంగోలు ఆర్డీవో కె.శ్రీనివాసరావుతో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

- అర్హులైన నిరుపేదలకు అసైన్‌మెంట్ పట్టాలు ఇచ్చి ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కె.అరుణ, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి.శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో దోర్నాల మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన పేదలు కలెక్టర్‌ను కోరారు.
- రోడ్డుకు ఇరువైపుల పెడదిబ్బలు, చెత్త చెదారం ఉండటంతో రాకపోకలకు ఇబ్బందికరంగా ఉందని, వాటిని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని కొత్తపట్నం మండలం ఆల్లూరు గ్రామానికి చెందిన వై.కోటయ్య కోరారు.
- వ్యవసాయ భూమిని ఆన్‌లైన్‌లో చేయించి ఆదుకోవాలని గిద్దలూరు మండలం వెల్లుపల్లి గ్రామానికి చెందిన ఎ.వెంకట లక్ష్మమ్మ కోరారు. 1021/1 సర్వేనెంబరులో ఐదు ఎకరాల తొమ్మిది సెంట్ల భూమి ఉందని, అందులో రెండు ఎకరాలు మాత్రమే ఆన్‌లైన్ చేశారని తెలిపారు.
- ఎన్‌టీఆర్ గృహ నిర్మాణం పథకం కింద గృహం మంజూరు చేసి ఆదుకోవాలని సంతమాగులూరుకు చెందిన పులిపాటి రోహిణి కోరారు.
- ఎస్సీ కాలనీలో రోడ్డు అక్రమించి నిర్మించిన మరుగుదొడ్లను తొలగించాలని దొనకొండ మండలం బచ్చాపురం గ్రామానికి చెందిన దళితులు కోరారు.
- రెవెన్యూ రికార్డులను తారు మారు చేశారని, దీనిపై సమగ్ర విచారణ చేసి అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని దొనకొండ మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన ఎ.కృష్ణారెడ్డి, అదేయ్య, రమణారెడ్డి తదితరులు కోరారు. 317 సర్వే నెంబరులో ఉన్న భూమిని రికార్డుల్లో తారుమారు చేశారని తెలిపారు.

న్యాయసేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయసేవలు పొందాలి

ఒంగోలు నగరం: జిల్లా న్యాయసేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా న్యాయ సేవలు పొందే అవకాశం ఉందని, దీనిపై విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా న్యాయ సేవాధికార కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి టి.రాజావెంకటాద్రి అన్నారు. స్థానిక స్త్రీ శిశు సంక్షేమశాఖ కార్యాలయంలోని సమావేశం హాలులో సోమవారం సాయంత్రం జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. న్యాయసేవాధికార సంస్థ ద్వారా ఎస్సీలు, ఎస్టీలు, మహిళలు, అక్రమ రవాణాకు గురయినవారు ఉచితంగా న్యాయ సేవలు పొందే అవకాశం ఉందన్నారు. మహిళలు సివిల్ కేసులకు సంబంధించి ఉచిత సేవలు పొందే సమయంలో రాజీమార్గమే మేలన్నారు. మహిళలకు న్యాయం అందించే దిశగా న్యాయసేవాధికార సంస్థ కృషి చేస్తుందన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు గ్రామ స్థాయిలో పనిచేసే సమయంలో బాల్య వివాహాలు నిలుపుదల చేయటంలో, అక్రమ రవాణాను అడ్డుకోవటంలో ఎదురయ్యే న్యాయపరమైన సమస్యల పట్ల కూడా తగిన అవగాహన కలిగి ఉండాలని ఆయన కోరారు. న్యాయసేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సేవలు అందుతాయనే విషయం గ్రామీణ ప్రాంతాల్లో అనేక మందికి తెలియవన్నారు. ఈ విషయాలను అంగన్‌వాడీ కార్యకర్తలు తెలియజేయాలన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ పేదలకు, ఎస్సీ, ఎస్టీలకు, మహిళలకు న్యాయం అందే విధంగా కృషి చేస్తుందన్నారు. సదస్సులో జిల్లా స్త్రీ శిశు సంక్షేమశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మీదుర్గ, జిల్లా బాలల సంరక్షణ అధికారి జ్యోతిసుప్రియ, ఐసీడీఎస్ ఒంగోలు అర్బన్, రూరల్ సీడీపీవోలు, తదితరులు పాల్గొన్నారు.

పేస్ విద్యార్థులు ఇండస్ట్రియల్ టూర్

ఒంగోలు విద్య: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో మూడవ సంవత్సరం మెకానికల్ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు ఐదు రోజుల ఇండస్ట్రీయల్ టూర్‌కు బయలుదేరి వెళ్ళారు. తమిళనాడులోని చెన్నై, కోయంబత్తూరు, కన్యాకుమారి, ఊటీ తదితర ప్రదేశాలలోని ప్రముఖ పరిశ్రమలను వారు సందర్శించనున్నారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులు ఇండస్ట్రియల్ టూర్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాసన్ మాట్లాడుతూ పారిశ్రామిక సందర్శనలో సాంకేతిక మెళుకువలను క్షుణ్ణం గా పరిశీలించాలని సూచించారు. మెకానికల్ ఇన్‌చార్జి కె.ఆరుణశాంతి మాట్లాడుతూ ఇండస్ట్రియల్ విజిట్‌ను సద్వినియోగంచేసుకోని సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకోవాలని కోరారు.

ఉంటామయ్యా.. ఉండ్రాలయ్యా..

● **ఘనంగా నిమజ్జనోత్సవాలు**

చీరాల రూరల్ : గణనాథులను ఐదవ రోజైన సోమవారం నిమజ్జమనం చేశారు. ఎంజీసీ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చాడు. కొన్ని విగ్రహాల ముందు భక్తులు వినాయకుడికి అత్యంత ప్రియమైన నాట్యప్రదర్శనలతో అలరించారు. మండలంలోని బుర్లవారిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని పెర్లవారిపాలెం గణనాథుడిని నిమజ్జనానికి సాగనంపారు. దూరప్రాంతాల నుంచి వాడరేవు సముద్రతీరంలో నిమజ్జనానికి అధిక సంఖ్యలో వస్తున్న విగ్రహాలను పోలీసు బందోబస్తు నడుమ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకున్నారు. నిమజ్జన సమయంలో భక్తులు ఉంటామయ్యా.. ఉండ్రాలయ్యా అంటూ నృత్యాలు చేశారు.

అద్దంకిటౌన్ : పట్టణంలోని వినాయక చవితిని పురష్కరించుకుని మండపాల్లో కొలువుదీరిన గణనాథులను పలు కాలనీవారు నిమజ్జనానికి తరలించారు. నెహ్రూ కాన్వెంట్ ఆధ్వర్యంలో నెలకొల్పిన విగ్రహాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని డప్పువాయిద్యాలతో సందడిగా గుండ్లకమ్మకు తరలించి నిమజ్జనం చేశారు.









అద్దంకిలో నిమజ్జనానికి తరలివెళ్తున్న గణనాథుడు

↑ ఎంజీసీ మార్కెట్‌లో అలంకరణలో ప్రతిమలు

నగరోత్సవంలో నాట్యం చేస్తున్న బాలికలు

↓ కామధేను కాంప్లెక్స్‌లో విగ్రహాన్ని నిమజ్జనానికి తీసుకెళుతున్న భక్తులు

← సాగర గర్భానికి సాగిపోతున్న ఉండ్రాలయ్య ↓







మక్కెనవారిపాలెంలో అశ్లీలంగా నృత్యాలు చేస్తున్న మహిళలు

నిమజ్జన వేడుకల్లో అశ్లీల నృత్యాలు

చోద్యం చూస్తున్న పోలీస్ అధికారులు

తిరునాళ్లను తలపించిన డ్యాన్సులు

సంతమాగులూరు : వినాయక నిమజ్జనానికి నిబంధనలు కఠినతరం చేశామని పోలీసు ఉన్నతాధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో చర్యలు కనిపించడం లేదు. నిమజ్జన వేడుకల్లో అశ్లీల నృత్యాలు కనిపిస్తున్నాయి. తిరునాళ్లలో రికార్డు డాన్సులను తలపిస్తున్నాయి. మండలంలోని మక్కెనవారిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన విగ్రహానికి సోమవారం నిమజ్జనం చేపట్టారు. ఊరేగింపు నిర్వహించారు. వేడుకల్లో ఆరుగురు మహిళా డ్యాన్సర్లను తీసుకువచ్చి అశ్లీలంగా నృత్యాలు చేయించారు.

మక్కెనవారిపాలెంలో ఊరేగింపు అనంతరం అద్దంకి-నార్కెట్ పల్లి ప్రధాన రహదారిపై కొమ్మాలపాడు వద్ద రోడ్డుపై కూడా చాలా సేపు నృత్యాలు చేయడంతో దారిన పోయేవారంతా వాటిని చూసేందుకు ఎగబడ్డారు. నిమజ్జన వేడుకల్లో పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించాల్సి ఉన్నా ఆ వైపు కన్నెత్తి చూడలేదు. ఘర్షణలు చోటుచేసుకుంటే పరిస్థితి ఏంటని ప్రజలు భయాందోళనకు గురయ్యారు.

గణేష్ నిమజ్జనాలు ప్రశాంతంగా జరిగేందుకు ఏర్పాట్లు



గుండ్లకమ్మ నది వద్ద నిమజ్జనానికి ఏర్పాట్లు పరిశీలిస్తున్న కమిషనర్ నారాయణరావు, ఎస్సై సుబ్బరాజు

అద్దంకి : వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహాల నిమజ్జనాలు ప్రశాంతంగా జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లను సోమవారం నగరపంచాయతీ కమిషనర్ నారాయణరావు, ఎస్సై సుబ్బరాజులు పరిశీలించారు. అద్దంకి సమీపంలోని గుండ్లకమ్మ నదిలో వరద నీరు ప్రవహిస్తున్న నేపథ్యంలో తిమ్మాయపాలెం సమీపంలో గుండ్లకమ్మ బ్రిడ్డి దిగువ భాగాన నిమజ్జనం చేసేందుకు చర్యలు చేపట్టారు.

నిమజ్జన ప్రాంతానికి వాహనాలు సులువుగా వెళ్లే విధంగా దారి వసతి పరిశీలించారు. అవసరమైన పనులు తక్షణమే చేయాలని సిబ్బందికి సూచించారు. నిమజ్జనం కోసం విగ్రహాలు ఎక్కువగా రాత్రి సమయంలో వచ్చే అవకాశం ఉండటంతో విద్యుత్ సరఫరా ఏర్పాటు చేస్తున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేపట్టాల్సిన పనుల గురించి చర్చించారు. అద్దంకి పట్టణంతో పాటు పలు గ్రామాల నుంచి కూడా పెద్ద ఎత్తున విగ్రహాలు నిమజ్జనానికి వచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్సై సుబ్బరాజు తెలిపారు. అవసరమైన మేర సిబ్బందిని కూడా నియమిస్తున్నట్టు చెప్పారు.

కార్యక్రమంలో ఏఈ శ్రీరామమూర్తి, టీపీఎస్ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. కాగా, గుండ్లకమ్మ నదిలో వరద ప్రవాహం తగ్గటంతో ఇప్పటికే నిమజ్జనం చేసిన పలు విగ్రహాలు బయటకు కనిపిస్తున్నాయి.

ఏల్చూరులో రూ. 1.20 లక్షల

స్త్రీనిధి నిధుల గోల్‌మాల్

అద్దంకి : సంతమాగులూరు మండలం ఏల్చూరులో రూ. 1.20 లక్షల స్త్రీ నిధి రుణాలకు సంబంధించి నిధులు గోల్‌మాల్ అయ్యాయి. గ్రామంలోని పలు స్వయం సహాయక సంఘాల సభ్యులు స్త్రీ నిధి రుణాలను తీసుకున్నారు. వాటికి సంబంధించి ప్రతి నెలా చెల్లింపులు చేస్తున్నారు.

ఈ క్రమంలో గ్రామైక్య సంఘ సభ్యులు నెలవారి చెల్లింపులకు సంబంధించి ఇటీవల రూ. 1.20 లక్షలు వసూలు చేసి బ్యాంక్‌లో చెల్లించేందుకు వెలుగు సిబ్బందికి అందజేశారు. అయితే ఆ నగదును పది రోజులు గడిచినప్పటికీ బ్యాంక్‌లో జమ చేయలేదు. దీంతో ఈ విషయాన్ని గ్రామక్య సంఘ సభ్యులు సంబంధిత ఉద్యోగిని ప్రశ్నించారు. అయినప్పటికీ సమాధానం లేకపోవడంతో కార్యాలయానికి వెళ్లి నిలదీశారు. తనకు ఇచ్చినట్లు ఏం ఆధారాలు ఉన్నాయని తొలుత సదరు ఉద్యోగిని దబాయించింది. మీ ఇష్టమొచ్చిన చోట చెప్పుకోండని సమాధానం ఇవ్వడంతో గ్రామైక్య సంఘ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. చివరకు పోలీసు స్టేషన్‌లో కేసు పెడతామని హెచ్చరించడంతో దారికి వచ్చినట్లు తెలుస్తోంది. అదే సమయంలో సదరు వెలుగు ఉద్యోగి పలు గ్రామాల్లో స్త్రీ నిధి రుణాలకు సంబంధించి పర్సంటేజ్‌లు ఇవ్వాలని వీవోఏలను కూడా డిమాండ్ చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు లోతుగా విచారణ జరిపితే సంతమాగులూరు వెలుగు సిబ్బంది అవినీతి బాగోతం మరింత బైట పడే అవకాశం ఉందని పలువురు స్వయం సహాయక సంఘాల సభ్యులు అభిప్రాయపడుతున్నారు.

అగ్రిగోల్డ్ చైతన్య యాత్రకు తరలిరావాలి

వేటపాలెం : రాష్ట్రంలో చేపట్టిన అగ్రిగోల్డ్ బాధితుల చైతన్య యాత్ర సెప్టెంబర్ 1న చీరాల చేరుకుంటుదని, ఈ కార్యక్రమానికి బాధితులందరూ తరలి రావాలని కష్టమర్, ఏజెంట్ వెల్‌ఫేర్ అసొసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు విజయహనుమారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక శ్రీ వెంకటేశ్వరస్వామి కల్యాణ మండపంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఐజబాపూజీ, సీపీఐ నాయకులు కృష్ణారెడ్డి, ఏజట్స్ షేక్ షాబుద్దీన్, కుటుంబరావు, కె.పొలయ్య పాల్గొన్నారు

రుణాల ఇంటర్వ్యూలకు 978 మంది హాజరు

బల్లికురవ : కార్పొరేషన్ రుణాలకు సోమవారం నిర్వహించిన ఇంటర్వ్యూలకు 978 మంది హాజరయ్యారని ఎంపీడీవో శ్యామ్ ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో కొణిదెన, కొప్పెరపాడు, బ్యాంక్ మేనేజర్లు మల్లిఖార్జున్, రమేష్‌కుమార్, ఎస్సీ, బీసీ కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

తెలుగు తమ్ముళ్ల సంబరాలు

చీరాల రూరల్ : నంద్యాలలో ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి ఘనవిజయం సాధించడంతో చీరాల మండలంలో తెలుగు తమ్ముళ్లు సంబరాలు జరుపుకున్నారు. ఈపూరుపాలెంలో పార్టీ కార్యకర్తలతో కలసి ఎంపీపీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుని తమ ఆనందాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ నంద్యాల గెలుపుతో టీడీపీ పటిష్ఠత ఎంత ఉందో అరమవుతుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో కూడా టీడీపీ విజయం బావుటా ఎగురవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీడీపీ మాజీ గ్రామ అధ్యక్షుడు గంజి పురుషోత్తం, మంచాల శ్రీనివాసరావు, గుర్రం వెంకటేశ్వర్లు, అండగుండ నారాయణ, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ మస్తాన్, సీనియర్ నాయకులు షేక్ కాజారహముల్లా, అందే ఉమారామాంజనేయులు, రమేష్, దామర్ల శ్రీనివాసరావు, పచ్చినాల శ్రీను, కర్నేటి శ్రీనుయాదవ్, వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీనివాసరావు

మూడు నెలల తరువాత

గిద్దలూరులో ప్రతిరోజు నీటి సరఫరా

ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి



రైల్వేస్టేషన్ సెంటర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

గిద్దలూరు: గిద్దలూరు పట్టణంలో మూడు నెలల తరువాత ప్రతిరోజు నీటి సరఫరా చేయనున్నట్టు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి తెలిపారు. గుండ్లమోటు ప్రాంతంలో డీప్‌బోర్లు వేసి కేఎస్‌పల్లె వద్ద నిరుపయోగంగా ఉన్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను వినియోగంలోకి తెచ్చి నీటి సరఫరా చేయబోతున్నట్లు చెప్పారు. తాగునీటి సమస్య పరిష్కారం కోసం గత పాలకులు చెప్పిన మాటలు నీటిమూటలు అయ్యాయని, తాను మాత్రం సమస్య పరిష్కరించి చూపిస్తానని స్పష్టం చేశారు. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజారిటీతో గెలువగా స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి తన ఇంటి నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలతో ర్యాలీగా రైల్వేస్టేషన్ సెంటర్ వరకు వచ్చారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున టపాసులు పేల్చి ఆనందం పంచుకున్నారు. రైల్వేస్టేషన్ సెంటర్‌లో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడు హుందాతనాన్ని గాలికి వదిలి చంద్రబాబును తిట్టడమే ధ్యేయంగా పెట్టుకొని ప్రచారం చేసినప్పటికీ ప్రజలు మాత్రం అభివృద్ధికి, ధర్మానికి ఓట్లు వేసి గెలిపించారని అన్నారు. తల్లి, తండ్రి లేని పిల్లలు పోటీలో నిలబడితే గతంలో మూడుసార్లు ఈప్రాంతంలో ఎంపీగా భూమా గెలిచి అభివృద్ధి చేసిన విషయాన్ని గిద్దలూరు ప్రాంత వైసీపీ నాయకులు మరచిపోయి వారికి వ్యతిరేకంగా ప్రచారంలో పాల్గొనడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. కాకినాడలో కూడా ఇలాంటి విజయమే టీడీపీని వరించబోతుందన్నారు. 2019లో కూడా రాష్ట్రంలో నంద్యాల లాంటి ప్రభంజనమే రానున్నదని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

గిద్దలూరు నియోజకవర్గంలో 3,700 పింఛన్లు కొత్తగా ఇచ్చామని, 6,500 కుటుంబాలకు తాజాగా పక్కా గృహాలు మంజూరు చేయించానని ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. రూ.50 కోట్లతో అంతర్గత సిమెంట్ రోడ్ల పనులు జరుగుతున్నాయని, రూ.40 కోట్లతో చెరువుల్లో పూడికతీత, చెక్‌డ్యాంల నిర్మాణం చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం నిర్మించిన చెక్‌డ్యాంలలో వర్షపునీరు నిలబడి రైతుల కలలు నిజమవుతున్న దృశ్యాలను నిత్యం విమర్శించే ప్రతిపక్ష నాయకులు చూడాలని ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలో మూడు షాదీఖానాల నిర్మాణానికి రూ.1.50 కోట్లు, 6 అంబేద్కర్ భవనాల నిర్మాణానికి రూ.3 కోట్లు, 6 బీసీ భవనాల నిర్మాణానికి రూ.2.40 కోట్లు, 6 కాపు భవనాల నిర్మాణానికి రూ.1.20 కోట్లు ముఖ్యమంత్రి మంజూరు చేశారని, ఇదంతా అభివృద్ధి కాదా అని ఆయన ప్రశ్నించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ బండారు వెంకటసుబ్బమ్మ, వైస్ ఛైర్మన్ పాలుగుళ్ళ శ్రీదేవి, అర్ధవీడు, బేస్తవారపేట ఎంపీపీలు రవికుమార్, ఓసూరారెడ్డి, గిద్దలూరు, రాచర్ల, కొమరోలు, బేస్తవారపేట మండలాల టీడీపీ అధ్యక్షులు బండి వెంకటస్వామి, జీవనేశ్వర్‌రెడ్డి, ఎదురు శ్రీనివాసరెడ్డి, రామలింగారెడ్డి, పార్టీ నాయకులు రెడ్డి కాశిరెడ్డి, దమ్మాల జనార్దన్, దప్పిలి కాశిరెడ్డి, బిల్లా రమేష్, చలిచీమల శ్రీనివాస చౌదరి, సూరా స్వామిరంగారెడ్డి, బొమ్మినేని వెంకటేశ్వర్లు, రూతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మిర్చి రైతులను ఆదుకోవాలి

ఒంగోలు కలెక్టరేట్: వర్షాభావంతో పశ్చిమ ప్రాంతంలో నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు కోరారు. రైతు సంఘం ఆధ్వర్యంలో పశ్చిమ ప్రాంత మిర్చి రైతులు సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి కలెక్టర్ వినయ్‌చంద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరావు మాట్లాడుతూ జిల్లాలో 2016-17లో వర్షాభావంతో మిర్చి పంట దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. వారికి ప్రభుత్వం పరిహారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎకరానికి రూ.లక్ష వరకు పెట్టుబడి పెట్టారని, న్నారు. ఈ విషయాన్ని వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి తీసుకుపోవడంతో వెంటనే ఉద్యానవన శాఖ కమిషనర్‌కు ఈ సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారని తెలిపారు. అయితే, ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నష్టపోయిన మిర్చి రైతులకు పరిహారం ఇచ్చి అదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం ఉపాధ్యక్షుడు కందిమళ్ళ రామకోటేశ్వరరావుతో పాటు పశ్చిమ ప్రాంత రైతులు పాల్గొన్నారు.

గిరిజనుల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు

జేడబ్ల్యూసీ నాయకుల హెచ్చరిక



మాట్లాడుతున్న కుడమల రామచంద్రయ్య

ఒంగోలు కలెక్టరేట్: ఆదివాసి(గిరిజన) సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే ఆందోళనలు తప్పవని జేడబ్ల్యూసీ నాయకులు హెచ్చరించారు. గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆదివాసి(గిరిజన) సంఘాల జాయింట్ యాక్షన్ వర్కింగ్ కమిటీ (జేడబ్ల్యూసీ) ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద జరిగిన నిరసన దీక్షలో కమిటీ ఛైర్మన్ కుడమల రామచంద్రయ్య పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగం కల్పించిన కనీస సౌకర్యాలను కూడా తెలుగుదేశం ప్రభుత్వం ఆదివాసులకు(గిరిజనులకు) అందించడంలేదని ఆరోపించారు. గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడాల్సిన రాష్ట్ర ప్రభుత్వమే గిరిజనులకు ఏమాత్రం చేయూతను అందించకుండా పద్ధతి ప్రకారం అణిచివేసేందుకు కుట్ర పన్నిందని ధ్వజమెత్తారు. ఈ విధానాలను మానుకోకపోతే తగిన మూల్యం తప్పదని హెచ్చరించారు.

ఎరుకుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన్. మోహన్ కుమార్ ధర్మా మాట్లాడుతూ ఇతర కులాలను గిరిజన(ఎస్టీ) జాబితాలో చేర్చాలనే ప్రతిపాదనను ప్రభుత్వం ఉపసంహరించుకొని, గిరిజన అభివృద్ధిపై చర్చించే గిరిజన సలహా మండలిని ఏర్పాటుచేయాలని డిమాండ్‌చేశారు. అటవీ హక్కుల చట్టాన్ని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని సక్రమంగా అమలుచేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. గిరిజన ప్రజా పోరాట సమితి అధ్యక్షుడు పేరం సత్యం మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని కులాలకు సహకార సంస్థలకు ఛైర్మన్, డైరెక్టర్‌ను నియమించిన ప్రభుత్వం గిరిజన సహకార సంస్థ ఛైర్మన్, డైరెక్టర్లను నియమించకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం ఇదే విధానాలను అమలుచేస్తే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జేడబ్ల్యూసీ ప్రధాన కార్యదర్శి మూడవత్ విష్ణునాయక్, కో ఆర్డినేటర్ బోజ్జగాని రామస్వామి, గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీరాం శ్రీనివాసరావు, యునైటెడ్ ట్రైబల్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి మేడా కృష్ణ, ఆదివాసీ విద్యార్థి పరిషత్ అధ్యక్షుడు ఇట్ల గురు ప్రసాద్, మాట సత్యం, యానాది సంక్షేమ సంఘం అధ్యక్షుడు మాల్యాద్రి, ప్రధాన కార్యదర్శి బి.రాకేష్, వై. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వినయ్‌చంద్



సత్వరమే సమస్యలను పరిష్కరించాలి

కలెక్టర్ వినయ్‌చంద్ ఆదేశం

ఒంగోలు కలెక్టరేట్: గ్రీవెన్స్‌సెల్‌లో వచ్చిన వివిధ రకాల సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వాడరేవు వినయ్‌చంద్ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని సీపీవో సమావేశపు హాలులో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌సెల్‌లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజానీకం పలురకాల సమస్యలను విన్నవించారు. ఆయా సమస్యలపై స్పందించిన కలెక్టర్ వినయ్‌చంద్ ఆ ఆర్జీలను ఆయా శాఖల అధికారులు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రీవెన్స్‌సెల్‌లో జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మీ, డీఆర్వో డాక్టర్ ఎన్.ప్రభాకర్ రెడ్డి, ఒంగోలు ఆర్డీవో కె.శ్రీనివాసరావుతో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

● అర్హులైన నిరుపేదలకు అసైన్‌మెంట్ పట్టాలు ఇచ్చి ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కె.అరుణ, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి.శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో దోర్నాల మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన పేదలు కలెక్టర్‌ను కోరారు.

● రోడ్డుకు ఇరువైపుల పెడదిబ్బలు, చెత్త చెదారం ఉండటంతో రాకపోకలకు ఇబ్బందికరంగా ఉందని, వాటిని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని కొత్తపట్నం మండలం ఆల్లూరు గ్రామానికి చెందిన వై.కోటయ్య కోరారు.

● వ్యవసాయ భూమిని ఆన్‌లైన్‌లో చేయించి ఆదుకోవాలని గిద్దలూరు మండలం వెల్లుపల్లి గ్రామానికి చెందిన ఎ.వెంకట లక్ష్మమ్మ కోరారు. 1021/1 సర్వేనెంబరులో ఐదు ఎకరాల తొమ్మిది సెంట్ల భూమి ఉందని, అందులో రెండు ఎకరాలు మాత్రమే ఆన్‌లైన్ చేశారని తెలిపారు.

● ఎన్‌టీఆర్ గృహ నిర్మాణం పథకం కింద గృహం మంజూరు చేసి ఆదుకోవాలని సంతమాగులూరుకు చెందిన పులిపాటి రోహిణి కోరారు.

● ఎస్సీ కాలనీలో రోడ్డు అక్రమించి నిర్మించిన మరుగుదొడ్లను తొలగించాలని దొనకొండ మండలం బచ్చాపురం గ్రామానికి చెందిన దళితులు కోరారు.

● రెవెన్యూ రికార్డులను తారు మారు చేశారని, దీనిపై సమగ్ర విచారణ చేసి అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని దొనకొండ మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన ఎ.కృష్ణారెడ్డి, అదేయ్య, రమణారెడ్డి తదితరులు కోరారు. 317 సర్వే నెంబరులో ఉన్న భూమిని రికార్డుల్లో తారుమారు చేశారని తెలిపారు.

న్యాయసేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయసేవలు పొందాలి

ఒంగోలు నగరం: జిల్లా న్యాయసేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా న్యాయ సేవలు పొందే అవకాశం ఉందని, దీనిపై విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా న్యాయ సేవాధికార కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి టి.రాజావెంకటాద్రి అన్నారు. స్థానిక స్త్రీ శిశు సంక్షేమశాఖ కార్యాలయంలోని సమావేశం హాలులో సోమవారం సాయంత్రం జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. న్యాయసేవాధికార సంస్థ ద్వారా ఎస్సీలు, ఎస్టీలు, మహిళలు, అక్రమ రవాణాకు గురయినవారు ఉచితంగా న్యాయ సేవలు పొందే అవకాశం ఉందన్నారు. మహిళలు సివిల్ కేసులకు సంబంధించి ఉచిత సేవలు పొందే సమయంలో రాజీమార్గమే మేలన్నారు. మహిళలకు న్యాయం అందించే దిశగా న్యాయసేవాధికార సంస్థ కృషి చేస్తుందన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు గ్రామ స్థాయిలో పనిచేసే సమయంలో బాల్య వివాహాలు నిలుపుదల చేయటంలో, అక్రమ రవాణాను అడ్డుకోవటంలో ఎదురయ్యే న్యాయపరమైన సమస్యల పట్ల కూడా తగిన అవగాహన కలిగి ఉండాలని ఆయన కోరారు. న్యాయసేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సేవలు అందుతాయనే విషయం గ్రామీణ ప్రాంతాల్లో అనేక మందికి తెలియవన్నారు. ఈ విషయాలను అంగన్‌వాడీ కార్యకర్తలు తెలియజేయాలన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ పేదలకు, ఎస్సీ, ఎస్టీలకు, మహిళలకు న్యాయం అందే విధంగా కృషి చేస్తుందన్నారు. సదస్సులో జిల్లా స్త్రీ శిశు సంక్షేమశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మీదుర్గ, జిల్లా బాలల సంరక్షణ అధికారి జ్యోతిసుప్రియ, ఐసీడీఎస్ ఒంగోలు అర్బన్, రూరల్ సీడీపీవోలు, తదితరులు పాల్గొన్నారు.

పేస్ విద్యార్థులు ఇండస్ట్రియల్ టూర్

ఒంగోలు విద్య: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో మూడవ సంవత్సరం మెకానికల్ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు ఐదు రోజుల ఇండస్ట్రీయల్ టూర్‌కు బయలుదేరి వెళ్ళారు. తమిళనాడులోని చెన్నై, కోయంబత్తూరు, కన్యాకుమారి, ఊటీ తదితర ప్రదేశాలలోని ప్రముఖ పరిశ్రమలను వారు సందర్శించనున్నారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులు ఇండస్ట్రియల్ టూర్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాసన్ మాట్లాడుతూ పారిశ్రామిక సందర్శనలో సాంకేతిక మెళుకువలను క్షుణ్ణం గా పరిశీలించాలని సూచించారు. మెకానికల్ ఇన్‌చార్జి కె.అరుణశాంతి మాట్లాడుతూ ఇండస్ట్రియల్ విజిట్‌ను సద్వినయోగంచేసుకోని సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకోవాలని కోరారు.

ఐఈ కోఆర్డినేటర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

ఒంగోలు విద్య: స్థానిక సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్టు అధికారి కార్యాలయంలో ఖాళీగా ఉన్న విలీన విద్య సమన్వయ కర్త (ఐఈ కోఆర్డినేటర్) పోస్టుకు అర్హతగల అభ్యర్థులు సెప్టెంబరు 4లోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రాజెక్టు అధికారి ఎంవీ. సుధాకర్ తెలిపారు. ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులై, స్పెషల్ బీఈడీ, బయలాజికల్ సైన్సు బాటనీ సబ్జెక్టులో పీజీ విద్యార్హతలు ఉన్నవారు నిర్ణీత ప్రొఫార్మలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ ఏడాది జులై 31 నాటికి 50 సంవత్సరాలలోపు వయస్సుఉన్నవారు అర్హులు, దరఖాస్తు పారాలు మండల విద్యాధికారి కార్యాలయాలలో పొంవచ్చునని తెలిపారు.

జిల్లా ఖోఖో జట్ల ఎంపిక



జిల్లా పురుషుల ఖోఖో జట్టు

పంగులూరు: వచ్చే నెల 26 నుండి 28వ తేది వరకు కృష్ణా జిల్లా గుడివాడలో జరిగే రాష్ట్రస్థాయి స్త్రీ, పురుష ఖోఖో పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టు ఎంపిక పంగులూరు ఎంఎస్ఆర్ అండ్ పీఎన్ఎం కళాశాలలో సోమవారం జరిగింది. రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి మేకల సీతారామారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి బి. కాశివిశ్వానాధరెడ్డి, కోశాధికారి కె.హనుమంతరావు, ఇడుపులపాడు పాఠశాల పీఈటీ వసంత రఘుబాబు, క్రీడా జట్ల ఎంపికను నిర్వహించారు.

పురుషుల జట్టు

ఇండియన్ రైల్వేలో పనిచేసే పి.శ్రీను, పంగులూరుకు చెందిన పి.శివారెడ్డి, పి.బాల సాంబిరెడ్డి, డి.వంశీ, బి.కొండారెడ్డి, ఏ.శివ నాగిరెడ్డి, వై.గణేష్, అశోక్ కుమార్‌రెడ్డి, దిలీప్‌కుమార్, గురవారెడ్డిపాలెంకు చెందిన కె. అనీల్, శ్రీనాథ్, నాగరాజు, రుద్రవరానికి చెందిన స్వామినాధన్, బ్రహ్మానాయుడు, గుడ్లూరుకు చెందిన నాగరాజు, లక్ష్మీపురానికి చెందిన కె. బ్రహ్మతేజ ఎంపికయ్యారు.

మహిళల జట్టు

ఈ.జ్యోతి, పి.ప్రియాంక, పి.సావిత్రి, కె. శ్రావణి, వై.శ్రీలేఖ, పి.మౌనిక, విజయలక్ష్మి, కావ్య, జయనాడి, బాలమ్మ, మరో నలుగురు ఎంపికయ్యారు. ఎంపికైన ఈ జట్లకు స్థానిక ఎంఎస్ఆర్ అండ్ పీఎన్ఎం కళాశాల ప్రాంగణంలో పురుషుల జట్టుకు ఈ నెల 31 నుండి, స్త్రీల జట్టుకు వచ్చే నెల 10 నుండి శిక్షణా క్యాంపు జరుగుతుందని అసోసియేషన్ కార్యదర్శి సీతారామిరెడ్డి తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాల చిన్నారుల ఆధార్ వివరాలు సేకరణ

ఒంగోలు నగరం: జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలకు వస్తున్న చిన్నారుల ఆధార్ వివరాల సేకరణ కార్యక్రమం సోమవారం నుంచి ప్రారంభమయింది. స్థానిక రాంనగర్‌లోని 10వ లైనులో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో వివరాల సేకరణ కార్యక్రమాన్ని సోమవారం జిల్లా స్త్రీశిశు సంక్షేమశాఖ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మీదుర్గ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రాలకు వచ్చే చిన్నారుల ఆధార్ వివరాలను సేకరిస్తారన్నారు. ఇప్పటివరకు ఐదేళ్ళలోపు పిల్లలకు ఆధార్ కార్డులు లేవని, వారికి కూడా ఇచ్చేందుకు ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టిందని అన్నారు. ప్రతి చిన్నారికి విధిగా ఆధార్ కార్డు ఉండాలంటే వివరాలు అందజేయాలన్నారు. రాబోయే రోజుల్లో విద్యార్థులకు ఆధార్ వివరాలను అనుసంధానం చేస్తామన్నారు. ఆధార్ నమోదు వివరాలను సేకరించే యంత్రాంగం ప్రతి కేంద్రానికి వచ్చి వివరాలను సేకరిస్తుందన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు కేంద్రానికి హాజరవుతున్న ప్రతి చిన్నారి వివరాలను నమోదు చేయించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలలసంరక్షణ అధికారి జ్యోతి సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

11 నుంచి సమ్మేటివ్1 పరీక్షలు

ఒంగోలు విద్య: జిల్లాలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన ఉన్నత పాఠశాలల్లో, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 6నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు సమ్మేటివ్ -1 (త్రైమాసిక) పరీక్షలను సెప్టెంబర్ 11 నుంచి 18 వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి బి.విజయభాస్కర్, జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డుకార్యదర్శి ఆర్.హనుమంతరావు తెలిపారు. 11న ఓరియంటల్ లాగ్వేజస్, ఒకేషనల్ కోర్సులు, 12న తెలుగు/ఉర్దూ/తెలుగు కాంపోజిట్ కోర్సు, 13న హిందీ, 14న ఇంగ్లీషు, 15న మ్యాథమేటిక్స్, 16 ఫిజికల్‌సైన్సు, బయలాజికల్ సైన్సు, 18న సోషల్ స్టడీస్ పరీక్ష జరుగుతుంది. 6,7,8తరగతులకు ప్రతి సబ్జెక్టుకు ఒక పేపరు మాత్రమే ఉంటుంది. 8వ తరగతికి సైన్సులో మాత్రం ఫిజికల్ సైన్సు, బయలాజికల్ సైన్సు రెండు పేపర్లు ఉంటాయి. పరీక్ష 2.45 గంటలు జరగుతాయి. 9,10 తరగతులకు ప్రతి సబ్జెక్టులో రెండు పేపర్లు ఉంటాయి. ఉదయం ఒకటి, మధ్యాహ్నం ఒకటి పరీక్ష నిర్వహిస్తారు.

ప్రాథమిక పాఠశాలల్లో ఒకటి నుంచి 5 వరకు చదువుతున్న విద్యార్థులకు సెప్టెంబరు 14నుంచి 18వరకు జరుగతాయి. వీరికి 14న తెలుగు, 15న ఇంగ్లీషు, 16నగణితం, 18న పరిసరాల విజ్ఞానం పరీక్షలు జరుగుతాయి. వీరికి ఉదయం 10 నుంచి 12.30 గంటలవరకు పరీక్షలు జరుగుతాయి. సెప్టెంబరు 19నుంచి 30 వరకు పాఠశాలలకు దసరా సెలవు, అక్టోబర్ 1ఆదివారం, 2న గాంధీ జయంతి. అక్టోబర్ 3న పాఠశాలు పునఃప్రారంభమౌతాయని వారు తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి ప్రశ్నాపత్రాలను ఏరోజు పరీక్షకు ఆరోజు మండల విద్యావనరుల కేంద్రాలనుంచి పాఠశాలలకు సరఫరా చేస్తారు.

30లోపు కాంట్రిబ్యూటరీ చెల్లించాలి

జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డుకు ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు చెల్లించాల్సిన విరాళాన్ని ఈనెల 30లోపు చెల్లించాలని డీఈవో విజయభాస్కర్, డీసీఈబీ కార్యదర్శి ఆర్.హనుమంతరావు తెలిపారు. నిర్ణిత గడువులోపు విరాళాలు చెల్లించని వారు అపరాధ రుసుంతో చెల్లించాల్సి ఉంటుందని వారు పేర్కొన్నారు.

సీపీఎస్ రద్దు కోరుతూ నేడు ఎస్టీయూ నిరసన దీక్ష

ఒంగోలు విద్య: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విదానాన్ని పునరుద్దరిచాలని కోరుతూ ఎస్‌టియు ఆద్వర్యంలో స్థానిక ప్రకాశంభవనం ఎదుట మంగళవారం నిరసన దీక్ష చేపట్టనున్నట్లు ఎస్‌టియు జిల్లా అద్యక్షులు చల్లా శ్రీనివాసులు తెలిపారు. సిపిఎస్ ఉపాద్యాయులందరూ ఈ దీక్షలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

ఒంగోలు కలెక్టరేట్: విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మీ పిలుపునిచ్చారు. స్థానిక జవహర్ నవోదయ విద్యాలయంలో సోమవారం జరిగిన 28వ రీజినల్ బ్యాడ్మింటన్ మీట్ 2017-18 బహుమతుల ప్రదానోత్సవ సభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఒంగోలు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ బహుమతుల ప్రదానోత్సవ సభలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. దక్షిణ భారత దేశంలోని పలు రాష్ట్రాల నుంచి వచ్చిన షటిల్ బ్యాడ్మింటన్ విజేతలకు జేసీ నాగలక్ష్మీ, రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు జి.రాజేంద్రరావు, ఎం.మాధవరావు, ఏరియా మెంబర్‌షిప్ చైర్మన్ లక్ష్మీనారాయణ రావు, నవోదయ ప్రిన్సిపాల్ జయశ్రీ బహుమతులు అందజేశారు.

కుష్ఠు వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

ఒంగోలు నగరం: కుష్ఠు వ్యాధిపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖాధికారి కె.పద్మావతి కోరారు. సోమవారం స్థానిక పాత రిమ్స్‌లోని కార్యాలయంలో జరిగిన ఏపీఎంఓలు, డీపీఎంఓల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి ఏపీఎంఓ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని సబ్‌సెంటర్లను మూడు రోజులకొకసారి సందర్శించి కుష్ఠు వ్యాధిపై అవగాహన కల్పించాలన్నారు. అంగవైకల్యం కలిగి శస్త్ర చికిత్సలకు అవసరమైన వారిని గుర్తించి చికిత్సలకు సిద్ధం చేయాలన్నారు. మందులు వాడుతూ రియాక్షన్‌కు గురవుతున్న రోగులను గమనిస్తూ కోర్సు కాలపరిమితి పూర్తయ్యే వరకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ విషయాన్ని సంబంధిత పీహెచ్‌సీ వైద్యాధికారి దృష్టికి తీసుకుపోవాలన్నారు. కుష్ఠు అనుమానిత కేసుల వివరాలను వైద్యాధికారికి అందుబాటులో ఉంచాలన్నారు. రిజిష్టర్‌లో ఉన్న రోగుల్లో మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి పేర్లను తొలగించి వివరాలను కార్యాలయానికి అందజేయాలన్నారు. సమావేశంలో డీఎన్ఎంఓ డాక్టర్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

బ్యాక్‌లాగ్ పోస్టుల మెరిట్ జాబితాను విడుదల చేయాలి

ఒంగోలు నగరం: వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి సంబంధించిన మెరిట్ జాబితాను వెంటనే విడుదల చేయాలని కోరుతూ సోమవారం కలెక్టర్ వినయ్ చంద్‌ను అంధులు కలిసి వినతి పత్రం అందజేశారు. బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి ఈ ఏడాది మార్చిలో నోటిఫికేషన్ జారీచేసి ఇంతవరకు మెరిట్ జాబితాను ప్రకటించలేదని వారు తెలిపారు. జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖకు రెగ్యులర్ ఏడీ లేకపోవటంతో ఇబ్బందులు పడుతున్నామని వారు తెలిపారు. వెంటనే రెగ్యులర్ ఏడీని నియమించే విధంగా చర్యలు చేపట్టాలని వారు కోరారు.

దినఫలాలు



అదృష్టసంఖ్యలు : 2, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సమావేశాలు, వేడుకల్లో ఆశాభంగం కలుగుతుంది. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదరయ్యే అవకాశం ఉంది. ఉన్నత విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలించకపోవచ్చు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి వ్యవహరించాలి. ఆర్థిక లావాదేవీల్లో గత అనుభవం ఉపయోగపడుతుంది.



మిథునరాశి: (మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఆవేదన కలిగిస్తుంది. వేడుకలకు ఏర్పాట్లలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. బంధుమిత్రుల కారణంగా మనస్తాపానికి గురవుతారు. అనుబంధాలు విస్తరిస్తాయి.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఇంటర్వ్యూలలో నిరాశ ఎదురవుతుంది. వైద్యం, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. విందుల్లో ఖర్చులు అధికం.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ప్రియతముల కోసం ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. విద్యార్థులకు అవసరమైన నిధులు అందడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగా వారు కీలక నిర్ణయాలు వాయిదా వేయడం మంచిది. కుటుంబ సభ్యుల వైఖరి గురించి ఆలోచిస్తారు.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. స్టేషనరీ, రవాణా, బోధన, రచనా రంగాల వారికి ఆటంకాలు ఎదురవుతాయి. వాగ్వివాదాలకు దూరంగా ఉండాలి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక సంస్థలతో పనులు పూర్తి కావడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ఖర్చులు అంచనాలు మించే అవకాశం ఉంది. బృందకార్యక్రమాలకు అవసరమైన నిధులు సర్దుబాటు కావడంలో ఆలస్యం జరుగుతుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి తగిన సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ప్రయోగాలను వాయిదా వేయండి. పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఊహించని అవాంతరాలు ఎదురవుతాయి. ప్రయాణాలు, చర్చలు ఫలించకపోవచ్చు. దూరంలో ఉన్న వ్యక్తులకు సంబంధించిన సమాచారం కలవరపెడుతుంది.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సమావేశాలు, వేడుకలు, బృందకార్యక్రమాల కోసం ఖర్చులు అధికం. ఆర్థిక విషయాల్లో ఆచితూచి వ్యవహరించాలి. పూర్వ మిత్రులను గుర్తు చేసుకుంటారు. విలువైన వస్తువుల కొనుగోలు సమయంలో జాగ్రత్త అవసరం.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఉన్నత పదవుల విషయంలో నిరాశకు గురవుతాయి. పెద్దలు, పైఅధికారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సమావేశాల్లో ఈ గౌరవ, మర్యాదలకు భంగం కలిగే పరిణామాలు చోటుచేసుకుంటాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మూడేళ్ల అభివృద్ధే.. నంద్యాల తీర్పు

- సీఎం కష్టానికి లభించిన ఫలితం
- జగన్ భాష మార్చుకోకపోతే ఇదే గతి
- 2019 ఎన్నికల్లోనూ టీడీపీదే విజయం
- జిల్లా అధ్యక్షుడు దామచర్ల జనార్దన్



ఒంగోలు కలెక్టరేట్ : రాష్ట్ర విభజన అనంతరం లోటు బడ్జెట్ ఉన్నా ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు గత మూడేళ్ళ కాలంలో చేసిన అబివృద్ధే నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించిందని పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఒంగోలు శాసన సభ్యుడు దామచర్ల జనార్దన్ అన్నారు. పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజార్టీతో గెలవడం అభినందనీయమన్నారు. భూమా నాగిరెడ్డి, భూమా శోభానాగిరెడ్డిలు ఇద్దరు మృతి చెం దారని, తల్లిదండ్రులు లేని పిల్లల మీద పోటీ పెట్టకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రయత్నాలు చేశారని తెలిపారు. అయితే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కనీసం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఒక ప్రతి పక్ష నేతగా జగన్మోహన్ రెడ్డి 13 రోజుల పాటు ఉప ఎన్నికల ప్రచారం చేయడం హాస్యాస్పదమన్నారు. ఉప ఎన్నికల ప్రచారంలో ప్రతిపక్ష నేత మాట్లాడిన భాష సభ్యసమాజం తలదించుకోనే విధంగా ఉందని విమర్శించారు. ముందుగా వైసీపీ ఎమ్మెల్యేలు, నాయ కులు సమాజంలో ఏ విధంగా నడుచుకోవాలో జగన్మోహన్ రెడ్డికి నేర్పిస్తే మంచిదని సలహా ఇచ్చారు. అతిగా మాట్లాడిన మగాడు ఎక్కడ రాణించిన పరిస్థితి లేదన్నారు. ముందుగా జగన్ సంస్కారం నేర్చు కుంటే మంచిదని, ఆ విధంగా సంస్కారం నేర్చుకోక పోతే ప్రతిపక్ష నేతగా కూడా అనర్హుడన్నారు. జగన్ లాంటి వ్యక్తి ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో రౌడీరాజ్యం, అరాచకాలు ఉంటాయనే విషయాన్ని ప్రజలు గ్రహించే గత ఎన్నికల్లో చంద్ర బాబుకు ఓట్లు వేసి గెలిపిం చారని తెలిపారు. ఉప ఎన్నికలు కావ డంతో బీజేపీ, పవన్ కళ్యాణ్‌లు మద్దతు ఇవ్వలేదని, వచ్చే ఎన్నికల్లో పార్టీ అధి ష్టానం ఏ నిర్ణయం తీసుకుంటే ఆ నిర్ణయానికి అనుగుణంగా అందరిని కలుపుకొని ముదుకు సాగుతామని దామచర్ల తెలిపారు. 2019 ఎన్నికల్లో కూడా తెలు గుదేశం పార్టీ ఘన విజయం సాధి స్తుందని ధీమా వ్యక్తం చేశారు. లోటు బడ్జెట్ ఉన్నా రాష్ట్రాన్ని మూడేళ్ళ కాలంలో అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంతో పాటు రాజధాని నిర్మాణాన్ని కూడా పూర్తి చేసే దశకు చేరుకుందన్నారు. చంద్రబాబు పడుతున్న కష్టాన్ని చూసి ప్రజలు కూడా ఆయనకే మద్దతు ఇస్తున్నారని, ఇదే స్ఫూర్తితో జిల్లాలోని ఎమ్మెల్యేలు ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేస్తామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలోని 175 సీట్లలో విజయం సా ధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాకినాడ కార్పొరేషన్‌లో కూడా తెలుగు దేశం పార్టీ ఘనవిజయం సాధి స్తుందన్నారు. విలేఖరుల సమావేశంలో నగర అధ్యక్షుడు కటారి నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, కొల్లిపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జనావాసాల మధ్య మద్యంషాపులను రద్దు చేయాలి

- కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహించిన తిమ్మన్నపాలెం మహిళలు

ఒంగోలు కలెక్టరేట్ : కొరిశపాడు మండలం తిమ్మన్నపాలెం, మద్దిపాడు మండలం బూరేపల్లి గ్రామ కూడలి మధ్యలో ఏర్పాటు చేయనున్న మద్యం షాపులను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేస్తూ మహిళలు ఆందోళన నిర్వహించారు. కొరిశపాడు మండలం తిమ్మనపాలెం గ్రామానికి చెందిన మహిళలు సోమవారం స్థానిక కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. చర్చి, పోలేరమ్మ ఆలయం, నిత్యం మహిళలు సంచ రించే జనావాసాల మధ్యలో కొరిశపాడు మం డలానికి చెందిన రెండు మద్యంషాపులను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని వాటిని వెంటనే నిలుపుదల చేసే చర్యలు తీసుకోవాలని మహిళలు డిమాండ్ చేశారు. ఈ విషయంపై గతంలో కూడా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని, అయితే అక్కడ మద్యం షాపులు ఏర్పాటు చేయకుండా నిలుపుదల చేశారని తెలిపారు. అయితే మరలా ఇప్పుడు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని దీనిని నిలుపుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ వాడరేవు వినయ్‌చంద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మమత, ఆర్.లక్ష్మీ, డి.పద్మ, ఎస్.శ్రావణి, ఎస్.అంజలి కుమారి, బి.శ్రీదేవి, పి.సునీత, ఈ.వీరమ్మ, ఎస్.అరుణ, సిహెచ్.రమేష్, జి.వి.సుబ్బారావు, వై.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు చర్యలు

- ఇన్‌చార్జ్ డీఎంహెచ్ఓ సురేష్‌కుమార్... ఈదర గ్రామంలో వైద్యశిబిరం

ఈదర (ముండ్లమూరు) : మండలంలోని ఈదర గ్రామంలో విష జ్వరాలు సోకి అల్లాడిపోతున్న బాధితులకు మెరుగైన వైద్యసేవలు గ్రామంలో వైద్యశిబిరం ద్వారా అందించడం జరుగుతుందని జిల్లా ఇన్‌చార్జ్ డీఎంహె చ్ఓ సురేష్‌కుమార్ అన్నారు. సోమవారం ఆయన గ్రామాన్ని సందర్శించారు. ఈదర గ్రామంలో జ్వరపీడీతులను డాక్టర్ సురేష్‌కుమార్, దర్శి నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ బి.రవిలు పరామర్శించారు. అనంతరం వైద్యశిబిరాన్ని సందర్శించారు. వైద్యాధికారి కమలకు పలు సూచనలు చేశారు. తమ సిబ్బంది ఇంటింటికి వెళ్ళి సర్వే చేపట్టడం జరిగిందన్నారు. మంగళవారం కల్లా సర్వే పూర్తి అవుతుందని తెలిపారు. గ్రామంలో వైద్యశిబిరం కొనసాగుతుందని డీఎంహెచ్ఓ సురేష్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి నాగేంద్రయ్య, కందుకూరు, ఒంగోలు డిప్యూటీ డీఎంహెచ్ఓలు కృష్ణమూర్తినాయక్, మాధవీలత, వైద్యాధికారి జి కమల, సూపర్‌వైజర్ అబ్దుల్‌సత్తార్, హెల్త్ హెడ్‌కేటర్ షేక్ హుస్సేన్‌బీ, సిబ్బంది ఉన్నారు. ఈదర గ్రామంలో ముండ్లమూరు వైద్యాధికారి జి.కమల వైద్యశిబిరాన్ని నిర్వహించారు. 220 మందిని పరీక్షించి 22 మందికి జ్వరాలు ఉన్నట్లు గుర్తించారు. వారికి మందులను అందజేశారు.

The new Chairman of Railway Board?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. **Who is the winner of World Food Prize for 2017?**
1) David Grossman
2) Alvin Carl Plantinga
3) Yves Meyer 4) Akinwumi Adesina
5) None of these

2. **Find the correct statement?**
1) Ram Nath Kovind is the 14th President of India, assumed office on 25 July 2017.
2) Venkaiah Naidu is the 13th Vice-President of India, assumed office on 11 August 2017.
3) Justice Dipak Mishra is the 45th Chief Justice of India, assumed office on 28 July 2017.
4) Achal Kumar Jyoti is the 21st Chief Election Commissioner of India, assumed office on 6 July 2017. 5) All of the above

3. **Shanghai Cooperation Organisation (SCO) summit 2017 was held in Astana, Kazakhstan. Who is the President of Kazakhstan?**
1) Nursultan Nazarbayev
2) Almazbek Atambayev
3) Emomali Rahmon
4) Shavkat Mirziyoyev 5) None of these

4. **International Day Against Drug Abuse and Illicit Trafficking is observed on…**
1) June 26 2) July 26 3) August 26
4) September 26 5) October 26

5. **Which state government has launched an exclusive 24×7 helpline '181' for women?**
1) Andhra Pradesh 2) Karnataka
3) Kerala 4) Tamil Nadu 5) Telangana

6. **Which state chief minister has been chosen for the National Agriculture Leadership Award-2017 by the Indian Council of Food and Agriculture (ICFA) under the chairmanship of well known agriculture scientist Prof.M.S. Swaminathan?**
1) Uttar Pradesh 2) Madhya Pradesh
3) Telangana 4) Maharashtra
5) Andhra Pradesh

7. **The ONGC board recently approved the acquisition (51.11% equity stake) of which of the following public sector companies?**
1) IOC 2) BPCL 3) HPCL 4) OIL 5) None

8. **Who is the author of the book "I am HIV positive, so what"?**
1) Ch.Pradip Kumar Singh
2) Jayanta Kalita 3) Arundhati Roy
4) Chetan Bhagat 5) Salman Rushdie

9. **At present the number of Regional Rural Banks (RRBs) in India?**
1) 36 2) 46 3) 56 4) 66 5) None of these

10. **The winners of Rajiv Gandhi Khel Ratna Award for 2017?**
1) Viswanathan Anand and Karnam Malleswari
2) Sachin Tendulkar and Mahendra Singh Dhoni
3) P.V.Sindhu and Dipa Karmakar
4) Jitu Rai and Sakshi Malik
5) Devendra Jhajharia and Sardara Singh

11. **The first regional office of New Development Bank (NDB) was opened in..**
1) Sao Paulo 2) Moscow 3) Mumbai
4) Shanghai 5) Johannesburg

12. **Who is the Pakistan's new High Commissioner to India?**
1) Shahid Khaqan Abbasi
2) Sohail Mahmood
3) Khawaja Muhammad Asif
4) Mamnoon Hussain
5) Khurram Dastgir Khan

13. **The Government of India's Disin vestment Target for 2017-18?**
1) Rs 42,500 crore 2) Rs 52,500 crore
3) Rs 62,500 crore 4) Rs 72,500 crore
5) None of these

14. **The Andhra Pradesh Grameena Vikas Bank(APGVB) is a regional rural bank sponsored by….**
1) State Bank of India 2) Andhra Bank
3) Syndicate Bank 4) Indian Bank
5) None of these

15. **Which of the following countries is NOT a member of G7 group?**
1) Germany 2) Britain 3) France
4) Italy 5) Sweden

16. **Who is the winner of Men's Singles in 2017 Rogers Cup?**
1) Alexander Zverev 2) Roger Federer
3) Pierre-Hugues Herbert
4) Nicolas Mahut 5) None of these

FOR ALL COMPETITIVE EXAMS

17. **Match the following?**

Summit	Hosting Place
A. G7 Summit 2017	(i) Taormina, Italy
B. G20 Summit 2017	(ii) Hamburg, Germany
C. SCO Summit 2017	(iii) Astana, Kazakhstan
D. APEC Summit 2017	(iv) Da Nang, Vietnam
E. BRICS Summit 2017	(v) Xiamen, China

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(v)	(i)	(iii)	(ii)	(iv)
3)	(iv)	(ii)	(i)	(v)	(iii)
4)	(iii)	(iv)	(ii)	(i)	(v)
5)	(i)	(ii)	(iii)	(iv)	(v)

18. **Which city will host the Summer Olympics in 2028?**
1) Rio de Janeiro 2) Tokyo 3) Paris
4) Los Angeles 5) None of these

19. **Who is Hun Sen?**
1) The Prime Minister of Singapore
2) The Prime Minister of Australia
3) The Prime Minister of Bhutan
4) The Prime Minister of Cambodia
5) The Prime Minister of China

20. **The new Chairman of Railway Board?**
1) Suresh Prabhu 2) Ashwani Lohani
3) K.K.Venugopa 4) Achal Kumar Jyoti
5) Rajiv Kumar

21. **Which of the following is the Super Regulatory Body and the idea to create was first mooted by the Raghuram Rajan Committee on Financial Sector Reforms in 2008?**
1) Reserve Bank of India (RBI)
2) Securities and Exchange Board of India (SEBI)
3) Insurance Regulatory and Development Authority of India (IRDAI)
4) Pension Fund Regulatory and Development Authority (PFRDA)
5) Financial Stability and Development Council (FSDC)

22. **Who occupies top place in the Forbes' list of highest paid female athletes of 2017, with $27 million in earnings between June 2016 and June 2017?**
1) Serena Williams 2) Maria Sharapova
3) Venus Williams 4) Martina Hingis
5) Garbine Muguruza

23. **World's largest Gold consuming country?**
1) China 2) India 3) USA 4) Turkey
5) None of the above

24. **Who resigns as MD & CEO of Infosys?**
1) Vishal Sikka 2) U.B.Pravin Rao
3) Natarajan Chandrasekaran
4) Rajesh Gopinathan 5) None of these

25. **Which of the following statements is correct regarding 2017 Global Retirement Index?**
1) This Index is published by French asset management company Natixis Global.
2) Norway topped the list followed by Switzerland and Iceland.
3) India was ranked last at 43rd position.
4) The index ranks 43 countries on the basis of four factors viz. the material means to live comfortably in retirement (Material Well-being); access to quality health services (Health); access to quality financial services to help preserve savings value and maximize income (Finances) and a clean and safe environment (Quality of Life).
5) All of the above

26. **Who is the President of Argentina?**
1) Mauricio Macri 2) Michel Temer
3) Raul Castro 4) Michelle Bachelet
5) Enrique Pena Nieto

27. **Which of the following statements is correct about Vice-President of India?**
1) The Vice-President of India (article 63) is the second-highest constitutional office in India after the President of India.
2) The Vice-President of India is also ex officio Chairperson of the Rajya Sabha.
3) The Vice-President is elected indirectly by members of an electoral college consisting of the members of both Houses of Parliament.
4) The Vice-President holds office for five years. 5) All of the above.

28. **As per Census 2011 Final data, India's Literacy Rate?**
1) 72.98% 2) 80.9% 3) 64.6% 4) 94%
5) 61.8%

29. **The day which is celebrated as the Good Governance Day in India is...**
1) 28 February 2) 21 April 3) 29 June
4) 31 October 5) 25 December

30. **Who is the new non-executive Chairman of Infosys?**
1) N.R.Narayana Murthy
2) Nandan Nilekani 3) S. Gopalakrishnan
4) S. D. Shibulal 5) Vishal Sikka

31. **Which of the following novel won the 2017 Man Booker International Prize?**
1) A Horse Walks into a Bar
2) The Vegetarian
3) A Brief History of Seven Killings
4) The Sellout 5) None of the above

32. **The Union government has recently hiked OBC creamy layer ceiling limit to how much for central government jobs?**
1) Rs 6 lakh 2) Rs 8 lakh 3) Rs 10 lakh
4) Rs 12 lakh 5) None of the above

33. **Who is the author of book "I Do What I Do: On Reform, Rhetoric & Resolve"?**
1) Urjit Patel 2) Raghuram Rajan
3) D.Subbarao 4) Y.V.Reddy
5) Bimal Jalan

34. **As per 2017 UNWTO report on least-visited countries, which is the least visited country in 2016?**
1) Tuvalu 2) Kiribati
3) Sao Tome and Principe
4) Montserrat 5) Comoros

35. **As per 2017 UNWTO report on most-visited countries, which is the most visited country in 2016?**
1) France 2) USA 3) Spain
4) China 5) Italy

36. **Who is the new Chairman and Managing Director of Air India?**
1) Rajiv Kumar 2) Rajiv Bansal
3) Shashi Shanker 4) Ashwani Lohani
5) None of the above

37. **The 8th World Renewable Energy Technology Congress summit was held in..**
1) New Delhi 2) Mumbai 3) Kolkata
4) Chennai 5) Bengaluru

38. **Rural Infrastructure Development Fund (RIDF) was set up by the Government in 1995-96 for financing ongoing rural Infrastructure projects. RIDF is maintained by..**
1) RBI 2) SBI 3) NABARD
4) NHB 5) None of these

39. **The current member countries of Asia Pacific Economic Cooperation (APEC)?**
1) 17 2) 19 3) 21 4) 23 5) None of these

40. **Which of the following countries has topped the sustainable development goals (SDGs) index 2017?**
1) Sweden 2) Denmark 3) Finland
4) Norway 5) None of the above

Answers

1) 4	7) 3	13) 4	19) 4	27) 5	35) 1
2) 5	8) 2	14) 1	20) 2	28) 1	36) 2
3) 1	9) 3	15) 5	21) 5	29) 5	37) 1
4) 1	10) 5	16) 1	22) 1	30) 2	38) 3
5) 5	11) 5	17) 5	23) 1	31) 1	39) 3
6) 3	12) 2	18) 4	24) 1	32) 2	40) 1
			25) 5	33) 2	
			26) 1	34) 1	

స్కాలర్‌షిప్స్

పోస్ట్ మెట్రిక్ స్కీమ్

మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు పిహెచ్‌డి వరకు అన్ని రకాల ఉన్నత విద్య అభ్యసించడానికి వీలు కల్పిస్తూ వారి ప్రతిభ ఆధారంగా ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన **పోస్ట్ - మెట్రిక్ స్కాలర్‌షిప్ స్కీమ్**కు ప్రకటన వెలువడింది. ఈ స్కీమ్‌లో బాలికలకు 30 శాతం రిజర్వేషన్ వర్తిస్తుంది.

అర్హత: గుర్తింపు పొందిన పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఇప్పటివరకు అన్ని తరగతుల్లో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ.2 లక్షల లోపు ఉండాలి.

రివార్డు: విద్యార్థులు అభ్యసించే కోర్సును అనుసరించి అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, మెయింటెనెన్స్ ఫీజు చెల్లిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.b4s.in/edge/PMS21

మెరిట్ కం మీన్స్

మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, భారత ప్రభుత్వం ఉమ్మడిగా నిర్వహిస్తున్న **మెరిట్ కం మీన్స్ స్కాలర్‌షిప్**నకు ప్రకటన వెలువడింది. అసమాన ప్రతిభ గల మైనారిటీ వర్గాల విద్యార్థులకు ఆర్థికంగా తోడ్పాటు నందించేందుకుగాను ఈ స్కాలర్‌షిప్‌ను ఉద్దేశించారు.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాలల్లో టెక్నికల్ & ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటర్/ పన్నెండో తరగతి స్థాయిలో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ.2.5 లక్షలకు మించరాదు

రివార్డు: హాస్టల్ విద్యార్థులకు మెయింటెనెన్స్ అలవెన్స్ కింద ఏడాదికి రూ.10,000, డే స్కాలర్స్‌కు రూ.5000 ఇస్తారు. కోర్సు ఫీజు కింద రూ.20,000/ కళాశాల ఫీజు రెంటిలో ఏది తక్కువగా ఉంటే ఆ మొత్తాన్ని చెల్లిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.b4s.in/edge/MCM9

ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?

అయస్కాంతత్వం

1. కిందివాటిలో ఫెర్రో అయస్కాంత పదార్థాలు కానివి ఏవి ?
ఎ) లోహాలు బి) ఘన
సి) వాయు డి) మిశ్రమ లోహాలు

2. అయస్కాంతం చుట్టూ అయస్కాంతత్వం-----
ఎ) ఏక మితీయం బి) త్రిమితీయం
సి) ద్విమితీయం డి) పైవేవీకావు

3. ఒక సమదైశిక యానకంలో B, m_0, H, M ల మధ్య ఉన్న సంబంధం?
ఎ) $H = m_0[B + M]$ బి) $M = m_0[B + H]$
సి) $B = m_0[H + M]$ డి) $B - M = m_0 H$

4. అయస్కాంత అభివాహాన్ని ఏ ప్రమాణంలో కొలుస్తారు?
ఎ) ఆంపియర్/ మీటర్ బి) ఆంపియర్ - మీటర్
సి) వెబర్ డి) న్యూటన్ - ఆంపియర్ /మీటర్

5. సర్వ సమానాలైన మూడు దండయస్కాంతాలను ఒక త్రిభుజంగా అమర్చారు. ఒక్కోదానికి M అయస్కాంత భ్రామకం ఉంది. ఒక అయస్కాంత ఉత్తర ధృవాన్ని తరవాతి దాని దక్షిణ ధృవంతో కలిసేటట్లుగా అమరిస్తే ఫలిత అయస్కాంత భ్రామకం?
ఎ) 0 బి) $\sqrt{3}$ M సి) 3 M డి) $\sqrt{2}$ M

6. 400 యూనిట్ల అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని రెండు ముక్కలుగా విభజించారు. అయితే ఇపుడు ఒక్కో ముక్క అయస్కాంత భ్రామకం ఎంత?
ఎ) 100 బి) 200 సి) 300 డి) 400

7. ఒక దండయస్కాంతంలో తటస్థ బిందువులు, దాని మధ్య లంబరేఖ మీద లభించాలంటే దాని ఉత్తర ధృవాన్ని ఉంచాల్సిన భూమి ధృవం?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర

8. రెండు అయస్కాంత బలరేఖలు--------
ఎ) ఒక చోట కలుసుకోవాలి
బి) ఒకదానినొకటి ఖండించుకోవు
సి) ఎప్పుడూ సమాంతరంగా ఉండాలి
డి) లంబంగా ఉండాలి

9. అయస్కాంత ససెప్టిబిలిటి ఉష్ణోగ్రత మీదగానీ, అనువర్తిత అయస్కాంత క్షేత్రం మీదగానీ ఆధారపడని పదార్థం?
ఎ) పారా అయస్కాంత బి) ఫెర్రో అయస్కాంత
సి) డయా అయస్కాంత డి) అనయస్కాంత

10. M అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని అర్ధ వృత్తాకారంగా వంచినపుడు దాని అయస్కాంత భ్రామకం------
ఎ) M/p బి) M/ 2p సి) 4M/p డి) 2M/p

11. అయస్కాంతత్వానికి అసలైన పరీక్ష?
ఎ) వికర్షణ బి) ప్రేరణ
సి) ఆకర్షణ డి) ఏకస్పర్శ

12. ఒక సాధారణ ఇనుప ముక్కలో-----
ఎ) అయస్కాంత ద్వి ధృవాలు ఒక నియమిత దిశలో అమరి ఉంటాయి
బి) అయస్కాంత ద్వి ధృవాలు క్రమరహితంగా అమరి ఉంటాయి
సి) అయస్కాంత ద్వి ధృవాలు ఉండవు
డి) పైవేవీకావు

13. అయస్కాంతీకరణ తీవ్రతకు అయస్కాంతీకరణ క్షేత్ర తీవ్రతకు గల నిష్పత్తి?
ఎ) ప్రవేశ్యశీలత బి) అయస్కాంత తీవ్రత
సి) ససెప్టిబిలిటి డి) అయస్కాంత ప్రేరణ

14. దండయస్కాంతం మధ్య లంబరేఖ మీద అయస్కాంత ప్రేరణ-----
ఎ) $B = (m_0 /4p)(2M/ d^3)$
బి) $B = (m_0 /2p)(M/ d^3)$
సి) $B = (m_0 /2p)(2M/ d^3)$
డి) $B = (m_0 /4p)(M/ d^3)$

15. లోడ్ స్టోన్స్ అంటే?
ఎ) ఇనుప ఖనిజాలు బి) వజ్రాలు
సి) ఆకర్షణ గల పదార్థాలు డి) బొగ్గు

16. విద్యుదయస్కాంతం తయారు చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) మెత్తని ఇనుము బి) గట్టి ఇనుము
సి) నికెల్ డి) పాస్ఫర్ బ్రాంజ్

17. కింది వాటిలో భిన్నంగా ఉన్న పదార్థం?
ఎ) నికెల్ బి) కోబాల్ట్
సి) క్రోమియం డి) ఉక్కు

18. ఆకర్షించే స్వభావం గల ఇనుప ఖనిజం?
ఎ) మాగ్నటైట్ బి) మాగ్నసైట్
సి) హెమటైట్ డి) డోలమైట్

19. శూన్యంలో అయస్కాంత ప్రవేశ్య శీలత(m_0) = ----- హెన్రీ/ మీటర్
ఎ) $4p \times 10^{-7}$ బి) $4p \times 10^{7}$
సి) $2p \times 10^{-7}$ డి) 10^{-7}

20. ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?
ఎ) ప్రవేశ్య శీలత బి) అయస్కాంత సంతృప్తత
సి) రిటెంటివిటి డి) అయస్కాంతత్వం

21. I, V, H ల మధ్య సంబంధం?
ఎ) $H = I + V$ బి) $H^2 = I^2 + V^2$
సి) $I^2 = H^2 + V^2$ డి) $V^2 = I^2 + H^2$

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

22. ఏదైనా ఒక వైశాల్యంలో ఉన్న అయస్కాంత బలరేఖల సంఖ్య------
ఎ) అయస్కాంత ప్రేరణ
బి) అయస్కాంత అభివాహం
సి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
డి) అయస్కాంత అభివాహ సాంద్రత

23. ఒక అయస్కాంత ధృవం, మరో అయస్కాంత ధృవాన్ని ఆకర్షించే లేదా వికర్షించే స్వభావాన్ని ఏమంటారు?
ఎ) ధృవసత్వం బి) అయస్కాంతత్వం
సి) అయస్కాంతీకరణం డి) ప్రవేశ్యశీలత

24. ఒక ధృవం నుంచి ఒక మీటర్ దూరంలో ఉన్న మరో సర్వ సమాన ధృవం 10^{-7} న్యూటన్ల బలంతో వికర్షిస్తే ఆ ధృవం ధృవసత్వం?
ఎ) 10^{-7} ఆంపియర్ - మీటర్
బి) 10^{7} ఆంపియర్ - మీటర్
సి) 1 ఆంపియర్ - మీటర్
డి) $1/ 10^4$ ఆంపియర్ - మీటర్

25. శూన్యంలో విలోమ వర్గ నియమం------
ఎ) $F = (m/4p) (m_1 m_2/r^2)$
బి) $F = (m_0/4p) (m_1 m_2/r^2)$
సి) $(4p/m) (m_1 m_2/r^2)$
డి) $F = m_1 m_2/r^2$

26. ఒక ప్రదేశంలోని భూ అయస్కాంత క్షేత్రాన్ని నిర్ణయించే రాశులు
ఎ) భూ అయస్కాంత అయస్కాంత రాశులు
బి) భూ అయస్కాంత మూల రాశులు
సి) భూ అయస్కాంత దిశా రాశులు
డి) భూ అయస్కాంత ఉప రాశులు

27. భూమి లోపల ఊహించిన దండయస్కాంత ఉత్తర ధృవం ఏ భౌగోళిక దిశ వైపు ఉంటుంది?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర

28. అయస్కాంతంలో అయస్కాంతత్వం ఎక్కువగా ఉండే ప్రదేశం?
ఎ) ధృవాల వద్ద బి) మధ్యలో
సి) కేంద్రం వద్ద డి) పైవన్నీ

29. అయస్కాంత భ్రామకం ఎస్ఐ ప్రమాణం
ఎ) ఆంపియర్ - మీటర్ బి) ఆంపియర్ / మీటర్
సి) ఆంపియర్ / మీటర్ ^{2}
డి) ఆంపియర్ - మీటర్ ^{2}

30. ఆంధ్రప్రదేశ్‌లో B_0 విలువ?
ఎ) 0.25×10^{-4} టెస్లా బి) 0.39×10^{-4} టెస్లా
సి) 0.29×10^{-4} టెస్లా డి) 0.35×10^{-4} టెస్లా

31. కింది వానిలో యానకం ఆధారపడనిది?
ఎ) అయస్కాంత ప్రేరణ
బి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
సి) విలోమ వర్గ నియమం డి) పైవేవీకావు

32. ధృవసత్వం m, పొడవు 2l గల దండయస్కాంత భ్రామకం M ?
ఎ) m/2l బి) m x 2l
సి) 2l/m డి) 2m/l

33. భౌగోళిక ఉత్తర ధృవాన్ని చూస్తున్న ఒక దండయస్కాంత దక్షిణ ధృవం వల్ల ఏర్పడే తటస్థ బిందువుల సంఖ్య?
ఎ) 1 బి) 3 సి) 2 డి) 4

34. తటస్థ బిందువులు దండయస్కాంత మధ్య బిందువు 'o' నుంచి అక్షీయ రేఖపై 'd' దూరంలో ఉన్నపుడు అయస్కాంత భ్రామకం-----
ఎ) $M = 390\ d^3$ ఆంపియర్ - మీటర్^{2}
బి) $M = 250\ d^3$ ఆంపియర్ - మీటర్^{2}
సి) $M = 210\ d^3$ ఆంపియర్ - మీటర్^{2}
డి) $M = 195\ d^3$ ఆంపియర్ - మీటర్^{2}

35. స్వేచ్ఛగా వేలాడదీసిన దండయస్కాంతం సూచించే దిక్కులు?
ఎ) తూర్పు- పడమర బి) ఉత్తరం - దక్షిణం
సి) ఉత్తరం - తూర్పు డి) దక్షిణం - పడమర

36. 1 టెస్లా = -------గాస్
ఎ) 10^7 బి) 10^{-7} సి) 10^4 డి) 10^{-4}

37. అయస్కాంత వికర్షణకు లోనయ్యే పదార్థాలు?
ఎ) కాపర్ బి) బిస్మత్ సి) ఇనుము డి) ఎ, బి

38. అయస్కాంత ధృవాల ధృవసత్వాలు ఎలా ఉంటాయి?
ఎ) అసమానంగా
బి) కొన్ని సమానంగా, మరికొన్ని అసమానంగా
సి) సమానంగా డి) ఏదీకాదు

39. సాపేక్ష ప్రవేశ్య శీలత ప్రమాణాలు?
ఎ) హెన్రీ/ మీటర్ బి) హెన్రీ మీటర్
సి) ఉండవు డి) ఏదీకాదు

40. ఇనుప కడ్డీని అయస్కాంతంగా మారిస్తే దాని పొడవు?
ఎ) కొద్దిగా పెరుగుతుంది బి) పెరిగి తగ్గుతుంది
సి) కొద్దిగా తగ్గుతుంది డి) మారదు

41. భూమి భౌగోళిక అక్షానికి, అయస్కాంత అక్షానికి మధ్య గల కోణం?
ఎ) అవపాతం బి) దిక్పాతం
సి) అనుపాతం డి) క్షేత్ర తీవ్రత

42. భూ అయస్కాంత క్షేత్రం భూమి ఉపరితలం నుంచి ఎంత ఎత్తు వరకు విస్తరించి ఉంటుంది?
ఎ) 2,58,000 కి.మీ. బి) 2,85,000 కి.మీ.
సి) 5,28,000 కి.మీ. డి) 8,20,000 కి.మీ.

43. ఒకే అవపాతం గల ప్రాంతాలను కలుపుతూ గీసిన రేఖలను ఏమంటారు?
ఎ) ఐసోబార్లు బి) ఐసోక్లినిక్
సి) ఐసోగోనిక్ డి) ఐసోటోన్

44. పరమ శూన్య ఉష్ణోగ్రతను కొలిచేందుకు ఉపయోగించే అయస్కాంత ఉష్ణోగ్రత మాపకంలో దేనిని వాడతారు?
ఎ) నియాన్ బి) పాదరసం
సి) ద్రవస్థితిలోని హీలియం డి) ఆల్కహాల్

45. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జియో మేగ్నటిజం సంస్థ గల ప్రదేశం?
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) ఢిల్లీ డి) చెన్నై

46. ఫెర్రైట్స్ అంటే?
ఎ) పారా అయస్కాంత పదార్థాలు
బి) ఫెర్రో అయస్కాంత పదార్థాలు
సి) డయా అయస్కాంత పదార్థాలు డి) ఎ, సి

సమాధానాలు

1) సి	9) సి	17) సి	25) బి	34) డి	43) బి
2) బి	10) డి	18) ఎ	26) బి	35) బి	44) సి
3) సి	11) ఎ	19) ఎ	27) బి	36) సి	45) బి
4) సి	12) బి	20) బి	28) ఎ	37) డి	46) బి
5) ఎ	13) సి	21) సి	29) సి	38) సి	
6) బి	14) డి	22) బి	30) బి	39) ఎ	
7) ఎ	15) సి	23) ఎ	31) బి	40) ఎ	
8) బి	16) ఎ	24) సి	32) బి	41) బి	
			33) సి	42) సి	

ఉద్యోగాలు

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ - **అసిస్టెంట్స్, అసిస్టెంట్ మేనేజర్స్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 264

అసిస్టెంట్ మేనేజర్

ఖాళీలు: 100 **ట్రైనింగ్ వ్యవధి:** ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
వేతనం: నెలకు రూ.49,805

అసిస్టెంట్

ఖాళీలు: 164(తెలంగాణకు 5, ఆంధ్రప్రదేశ్‌కు 11 పోస్టులను కేటాయించారు)
ట్రైనింగ్ వ్యవధి: ఆరు నెలలు
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ స్కిల్ ఉండాలి.
వయసు: జూలై 1 నాటికి 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతనం: నెలకు రూ. 21,236
ఎంపిక: ఆన్‌లైన్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
ఆన్‌లైన్ ఎగ్జామ్‌కు కాల్ లెటర్ డౌన్‌లోడింగ్: సెప్టెంబరు 26 నుంచి
ఆన్‌లైన్ ఎగ్జామ్: అసిస్టెంట్ మేనేజర్‌కు అక్టోబరు 10న, అసిస్టెంట్‌కు అక్టోబరు 12న
తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
వెబ్‌సైట్: www.lichousing.com

ఇండియన్ కోస్ట్ గార్డ్

ఇండియన్ కోస్ట్ గార్డ్ - **నావిక్ (జనరల్ డ్యూటీ) 10 + 2** ఎంట్రీ పోస్టులకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ (మేథ్స్, ఫిజిక్స్) లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులైన పురుషులు దరఖాస్తుకు అర్హులు.
వయసు: 18 నుంచి 22 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల అభ్యర్థులకు సికింద్రాబాద్, విశాఖపట్నం కేంద్రాలను కేటాయించారు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
వెబ్‌సైట్: www.joinindiancoastguard.gov.in

సిఎస్ఐఆర్ - సిఇఇఆర్ఐ

సిఎస్ఐఆర్ - సెంట్రల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిఇఇఆర్ఐ) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 20

సైంటిస్ట్ **ఖాళీలు:** 16
వయసు: దరఖాస్తు నాటికి 32 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.77178

సీనియర్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 37 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.89832

ప్రిన్సిపల్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 45 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.135090

అర్హత: సంబంధిత విభాగంలో ఎంఇ/ ఎంటెక్/ పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అనుభవం, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్‌లో ఇచ్చిన దరఖాస్తు ఫారం నమూనాను డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
చిరునామా: Controller of Administration, CSIR - Central Electronics Engineering Research Institute, Pilani - 333031
వెబ్‌సైట్: www.ceeri.res.in

గ్రామాలలో పశువైద్య శిబిరాలు

త్రిపురాంతకం: అన్ని గ్రామాలలో పశు వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు దూపాడు పశు వైద్యాధికారిణి జి.కల్పనాకుమారి తెలిపారు. గాలికుంటు వ్యాధి రాకుండా పశువులకు టీకాలు వేసి మందులను సరఫరా చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం మండలంలోని కేశినేనిపల్లి, గొల్లపల్లి గ్రామాలలో శిబిరాలు నిర్వహించి గేదెలకు టీకాలు వేశారు. సెప్టెంబరు 25 వరకు గ్రామాల్లో శిబిరాలు నిర్వహిస్తామని అన్నారు.

ఘనంగా నిమజ్జనం

త్రిపురాంతకం: త్రిపురాంతకంలోని పోలీసు క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడిని సోమవారం మేళతాలాలతో ఊరేగింపు నిర్వహించారు. పోలీసు క్వార్టర్స్ నుంచి పాతపోలీసు స్టేషన్ వరకు వినుకొండరోడ్డులోని ఎస్‌బీఐ వరకు ఊరేగించి అనంతరం నిమజ్జనానికి తరలి వెళ్లారు.

తీగలేరు పూర్తికి కృషి చేస్తా

ఎమ్మెల్యే డేవిడ్‌రాజు

ఎర్రగొండపాలెం : వెలిగొండప్రాజెక్టు పరిధిలో పుల్లలచెరువు మండలంలో తీగలేరు కాల్వకు పరిపాలనాఆమోదం లభించిందని, లైన్ ఎస్టిమేషన్‌కు మంత్రి కార్యాలయం నుంచి అనుమతి రాగానే 3 నెలల్లో పనులు పూర్తి చేస్తామని ప్రాజెక్టు ఈఈ చిన్నబాబు తెలిపారు. సోమవారం తీగలేరు మ్యాప్‌ను ఎమ్మెల్యే డేవిడ్‌రాజు, ఈఈ పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డేవిడ్‌రాజు మాట్లాడుతూ పుల్లలచెరువు మండలంలో టి-5 తీగలేరు కాల్వ ద్వారా 11000 ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. ఎంతో శ్రమించి పలు ధపాలు ముఖ్యమంత్రి చంద్రబాబుని తీగలేరు కాల్వకు అనుమతి చేయించామన్నారు. మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావును కలసి లైన్ ఎస్టిమేషన్‌కు నిధులు మంజూరుచేయించి పరిపాలనా ఆమోదం తీసుకువస్తానని ఎమ్మెల్యే తెలిపారు. సమావేశంలో డీఈ మురళీ మోహన్, ఏఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.



మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డేవిడ్‌రాజు, ఈఈ చిన్నబాబు

రాష్ట్ర స్థాయి యోగాకు దేవరాజుగట్టు విద్యార్థులు

పెద్దారవీడు: రాష్ట్ర స్థాయి యోగా చాంపియన్ షిప్ పోటీలకు దేవరాజుగట్టు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు వై. సత్యనారాయణరెడ్డి తెలిపారు. పాఠశాలలో సోమవారం జరిగిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఎం.నాగలక్ష్మి అం డర్-14 విభాగంలో, 9వ తరగతి చదువుతు న్న డి. లక్ష్మి నరసింహ అండర్-16 విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఒంగోలులోని పింగలి కోదండ రామయ్య సంస్కృతాంధ్ర విద్యాల యం, ఓరియంటల్ జనరల్ ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంపికలు జరిగాయని, తిరుపతిలో జరగనున్న రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు అర్హత పొందారని తెలిపారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన పీఈటీ యోవేలును అభినందించారు.

నంద్యాల గెలుపుపై టీడీపీలో సంబరాలు

ఎర్రగొండపాలెం : నంద్యాలలో టీడీపీ అభ్యర్థి భారీ మెజారిటీతో గెలిచిన నేపథ్యంలో టీడీపీ నాయకులు సంబరాలు నిర్వహించారు. ఎన్టీఆర్ సెంటర్ బాణసంచా పేల్చి, మిఠాయిలు తినిపించుకున్నారు. పార్టీ మండల అధ్యక్షుడు జిలానీ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేశారు. కార్యక్రమంలో నాయకులు చేకూరి ఆంజనేయులు, పుల్లలచెరువు మండల అధ్యక్షుడు బాదరయ్య, మాజీ అధ్యక్షుడు లింగయ్య, మాజీ సర్పంచ్ కంచర్ల సత్యనారాయణగౌడ్, పట్టణ టీడీపీ మాజీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, సమన్వయ కమిటీ సభ్యులు సుబ్బారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే ఎమ్మెల్యే డేవిడ్‌రాజు ఇంటి వద్ద నాయకులు, కార్యకర్తలు సంబరాలు నిర్వహించి, ఎమ్మెల్యేకు స్వీట్లు తినిపించారు. డాక్టర్ మన్నె రవీంద్ర వైద్య శాల వద్ద కూడా టీడీపీ నాయకులు సంబరాలు నిర్వహించారు.

త్రిపురాంతకం: నంద్యాల ఉప ఎన్నికలలో టీడీపీ భారీ విజయం సాధించడంపట్ల మేడపి గ్రామంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. బాణా సంచా కాలుస్తూ గ్రామంలో మోటారు సైకిళ్ళతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో త్రిపురాంతకం సొసైటీ అధ్యక్షుడు గుప్తా వెంకట నారాయణ, మేడపి చెరువు సాగునీటి సంఘం అధ్యక్షులు కె.ఆంజనేయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పుల్లలచెరువు: నంద్యాల ఉప ఎన్నికలలో టీడీపీ గెలుపుతో స్థానిక నాయకులు బాణ సంచాపేల్చి, మిఠాయిలు తినిపించుకున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పి. బాదరయ్య, నాయకులు లక్ష్మీనారాయణ, భాస్కర్, రాధాకృష్ణ, కుమార్, హృదయనాయుడు, ఎర్రయ్య, లాలయ్య, పాల్గొన్నారు.



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేస్తున్న నాయకులు

ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు 297 మంది హాజరు

త్రిపురాంతకం: ప్రభుత్వం నుంచి 2017-18 సంవత్సరానికి అందించనున్న ఎస్సీ కార్పొరేషన్ రుణాల మంజూరుకు ఎంపికలు ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం జరిగాయి. ఎంపీడీవో కె.మాణిక్యరావు, ఎం పిక కమిటీ సభ్యులు పాల్గొని లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 297మంది హాజరైనట్లు ఎంపీడీవో తెలిపారు. 174 యూనిట్లు లక్ష్యంకాగా 1018 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తుచేసి, 297 మంది ఎంపికకు హాజరయ్యారు.

వరకట్నం కేసులో ఇద్దరికి ఏడేళ్ల జైలు

మార్కాపురంవన్‌టౌన్: వరకట్న వేధింపుల కేసులో భార్య మృతికి కారణమైన భర్త, అత్తలకు ఏడేళ్ళ జైలు శిక్ష విధిస్తూ మార్కాపురం ఆరవ అదనపు జిల్లా జడ్జి జి. రామకృష్ణ సోమవారం తీర్పు చెప్పారు.

ప్రాసిక్యూషన్ తెలిపిన వివరాల మేర కు బేస్తవారపేట మండలం వంగపాడుకు చెందిన మిలటరి ఉద్యోగి నక్కా శ్రీనివాసులు అతని తల్లి అచ్చమ్మకు ఈ మేరకు జైలు శిక్ష పడింది. బేస్తవారపేట మండలం పాపాయపల్లికు చెందిన సరోజకు వంగపాడుకు చెందిన నక్కా శ్రీనివాసులతో 2005లో వివాహం జరిగింది. వీరికి రెండేళ్ళ పాప ఉంది. వివా హం జరిగినప్పటి నుంచి శ్రీనివాసులు, అతని తల్లి అచ్చమ్మ, అన్న సంజీవయ్య సరోజను ఆస్తి తీసుకురావాలని వేధింపులకు గురిచేసేవారు. ఆ బాధ తట్టుకోలేక 2009 జులై 16వ తేదీ సరోజ ఒంటిపై కిరోసిన్ పోసుకొని కాల్చుకుంది. కొన ఊపిరితో ఉన్న సరోజను కంభం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం చేర్పించారు. అప్పట్లో ఆమె నుంచి తహసీల్దార్ మరణవాంగ్మూలాన్ని సేకరించారు. ఈ మేరకు బేస్తవారపేట పోలీసులు కోర్టులో కేసు దాఖలు చేయగా, విచారించిన న్యాయమూర్తి ఇద్దరు నిందితులకు జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధించారు. ప్రాసిక్యూషన్ తరుపున ఏపీపీ గాయం లక్ష్మికుమార్ రెడ్డి వాదించారు.

సివిల్‌సప్లై గోడౌన్‌లో సోదాలు

ఎర్రగొండపాలెం : ఎర్రగొండ పాలెంలో సివిల్‌సప్లై గోడౌన్‌లో సోమవారం జిల్లా విజిలెన్స్, ఎన్‌ఫోర్సుమెంట్ సీఐ బీటీ నాయక్ ఆకస్మికంగా సోదాలు నిర్వహించారు. బియ్యం కాటాలను పరిశీలించారు. 5461 బస్తాల నిల్వకు గాను 5458 బస్తాలు ఉండడంపై అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఆయనతో పాటు హెచ్‌సీ రామానాయుడు, కానిస్టేబుళ్లు, డీటీ సుబ్బరామకుమార్ ఉన్నారు.

మొక్కల పంపిణీ

త్రిపురాంతకం: అన్ని గ్రామ పంచాయతీల్లో రోడ్లకు ఇరువైపులా మొక్కలు పెంచేందుకు శ్రీకారం చుట్టారు. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో వచ్చిన రోజియా మొక్కలను వెలుగు ఏపీఎం ఇందిర సోమవారం ఆయా గ్రామాలకు సరఫరా చేశారు. ఇప్పటి వరకు 6,600 మొక్కలు సరఫరా చేసినట్లు చెప్పారు. గ్రామాల్లో పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కల పెంపకం చేపట్టామని ఆమె తెలిపారు.

ముగిసిన ఎంపికలు

పెద్దారవీడు: ఎంపీడీవో కార్యాలయంలో 3 రోజులుగా జరిగిన ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ రుణాల మంజూరుకు లబ్ధిదారుల ఎంపికలు సోమవారంతో ముగిశాయి. ఈ ఇంటర్వ్యూలో 19 పంచాయతీలలో వివిధ గ్రామాల నుంచి లబ్ధిదారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

మీకోసంకు మూడు అర్జీలు

పెద్దారవీడు: తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన మీకోసంలో మూడు అర్జీలు అందినట్లు తహసీల్దార్ ఎన్.వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో డీటీ కిరణ్, ఆర్ఐ బ్రమరాంబ, సర్వేయర్ గురవయ్య, వీఆర్వో శ్రీనివాసరెడ్డి, వీఆర్ఏలు పాల్గొన్నారు.

అడవి పంది దాడిలో వ్యక్తికి గాయాలు

పెద్దారవీడు: అడవి పంది దాడిలో వ్యక్తికి గాయాలైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఈ ఘటనలో బద్వీడు చెర్లోపల్లి గ్రామానికి చెందిన దిబ్బమడుగు ఎల్లయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. కొండకు గొర్రెలను మేపుకోవటానికి వెళ్లగా అడవి పంది దాడి చేయటంతో ఎల్లయ్యకు కాలు విరగటంతో తీవ్రంగా గాయపడ్డాడు. అలాగే అడవిపంది దాడిలో గొర్రె కూడా మృతి చెందింది.

చెరువు ఆక్రమణపై ఫిర్యాదు

పుల్లలచెరువు: ఎస్సీపాలెంకు అనుకొని ఉన్న రామానాయుడు చెరువును కొంత మంది అక్రమార్కులు ఆక్రమించుకున్నారని సోమవారం డీటీ కళావతికి గ్రామస్తులు ఫిర్యాదు చేశారు.

ఆంధ్రజ్యోతి

13

మార్కాపురం

ప్రకాశం • మంగళవారం 29 ఆగస్టు 2017

మార్కాపురం | తర్లుపాడు | పొదిలి | కొనకనమిట్ల

ఏబీఎం ఆస్తులను కాపాడాలి

మార్కాపురం టౌన్: పట్టణంలో ఉన్న ఏబీఎం ఆస్తులను ఇతరులు అమ్ముకుంటున్నారని వీటిని కాపాడాలని కోరుతూ మార్కాపురం బాప్టిస్ట్ ఫీల్డ్ అసోసియేషన్ అధ్యక్షుడు జె.దేవానందం ఆర్డీవో పి.కిశోర్‌కు వినతిపత్రం అందించారు. చాలా కాలంగా ఏబీఎం ఆస్తులు అన్యాక్రాంతమై, దాదాపు 39 ఎకరాలుగా ఉన్న స్థలాలు కనిపించకుండా పోతుందని, వీటిని కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు. సోమవారం మీకోసం విభాగానికి 16 అర్జీలు అందినట్లు ఆర్డీవో కిశోర్ తెలిపారు.

సాయి మందిరాన్ని సందర్శించిన గురూజీ

పొదిలి : కాకినాడ సాయి సేవాశ్రమం వ్యవస్థాపకులు అమ్ముల సాంబశివరావు గురూజీ సోమవారం స్థానిక రథం రోడ్డులో ఉన్న సాయిమందిరాన్ని సందర్శించారు. సాయి నాథుని విగ్రహాన్ని తాకి నమస్కరించారు. తొలిసారిగా మందిరానికి వచ్చిన గురూజీకి దేవాలయ పాలక వర్గ సభ్యులు, పట్టణ పెద్దలు, భక్తులు ఘనస్వాగతం పలికారు. భక్తులకు గురూజీ ఆశీర్వచనాలు అందజేశారు. కార్యక్రమంలో సాయి మందిరం అధ్యక్షుడు సత్యనారాయణ, కమిటీ సభ్యులు ఎర్రమోతు శ్రీనివాసులు, సామంతపూడి నాగేశ్వరరావు, శేషగిరిరావు, కల్లం సుబ్బారెడ్డి, బొగ్గవరపు సుబ్బారావు, రాజా, పైడిమల్లి తిరుపాలు, రావూరి సత్యాలు, సాంబశివరావు, చిరంజీవి, మేడా గోపి ఉన్నారు.

రుణాలకు ఎంపికలు

తర్లుపాడు: వివిధ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపికలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలకు 429 మంది హాజరైనట్లు ఎంపీడీవో శ్రీకృష్ణ తెలిపారు. ఇంటర్వ్యూలు నిర్వహించిన వారిలో మండల ప్రత్యేక అధికారి కె. సుదర్శనరా, ఈవోఆర్డీ వీరభద్రాచారి, వివిధ బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

మార్కాపురంటౌన్ : రజకులను ఎస్సీ జాబితాలో చేర్చుతామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు హామీని నిలబెట్టుకని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ఏపీ రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.తిరుపతయ్య, జిల్లా కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

అంగన్‌వాడీలో సీమంతాలు

తర్లుపాడు: తర్లుపాడులోని నాయుడుపల్లి కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం సూపర్ వైజర్ సుభాషిణి ఆధ్వర్యంలో సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ మాట్లాడుతూ గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవటం వలన ఆరోగ్య వంతమైన బిడ్డకు జన్మనివ్వవచ్చున్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త వై. వెంకటశివ, ఆయా సావిత్రిలు పాల్గొన్నారు.

• సినిమాలు

మార్కాపురం

జగదీశ్వరీ	- జయజానకి నాయక
విజయా	- ఫిదా
శ్రీనివాస	- నేనేరాజు నేనే మంత్రి
రాధాకృష్ణ	- ఆనందోబ్రహ్మ
సాయిబాలాజి	- వివేకం
విశ్వేశ్వర	- అర్జున్‌రెడ్డి

పొదిలి

వెంకటేశ్వర	- అర్జున్‌రెడ్డి
హరికృష్ణ	- నేనే రాజు నేనే మంత్రి
రాఘవేంద్ర	- జయ జానకి నాయక

సమస్యల వలయంలో విరాట్‌నగర్

- వసతులు కరువు
- రోడ్లు అధ్వానం
- తాగునీటికి కటకట



కనీస వసతులు లేని వీధి

పొదిలి : పొదిలి పంచాయతీ పరిధిలోని విరాట్‌నగర్ కాలనీ మౌలికవసతులు లేకపోవడంతో అక్కడ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. 250 కుటుంబాలు వారు మూడు దశబ్దాలకుపైగా ఉన్నారు. కనీసం మురికినీటి కాలువలు, అంతర్గత రహదారులు అధ్వానంగా ఉన్నాయి. కాలనీలో నీటి సౌకర్యం లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. బుగ్గజలం నీటి ఏర్పాటుకు 8 సంవత్సరాల క్రితం 12 ట్యాప్‌లు ఏర్పాటు చేసినప్పటికీ నేటికీ చుక్కనీరు కాలనీకి వచ్చిన పాపాన పోలేదని ప్రజలు అంటున్నారు. రూ.2లక్షలతో డీప్ బోరు వేసినప్పటికీకీ వర్షాభావంతో నీటి సౌకర్యం లేక ఏర్పాటు చేసిన నీటి ట్యాంకర్లు అలంకారప్రాయంగా మారాయి. సాగర్‌నీటి పైపులైన్ ఉన్నప్పటికీ దిగువ ప్రాంతాల వారు విద్యుత్ మోటార్లు వాడుకోవడం మూలంగా ఎగువ ప్రాంతంలో ఉన్న తమకు సాగర్ నీరు కూడా అందడం లేదని వారు వాపోతున్నారు. ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్న వాడుకనీరు సైతం 20రోజులుగా నిలిపివేశారని దీంతో ట్యాంకరు రూ.500 చొప్పున కొనుగోలు చేసి వాడుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని కాలనీ వాసులు చెప్పారు. 12 రోజుల క్రితం నీటి సమస్య తీర్చాలని ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం వద్ద మహిళలు నిరసన తెలియజేసిన ప్రయోజనం లేదని వారు వాపోతున్నారు. సమస్యలపై అధికారులకు, ప్రజాప్రతినిధులకు ప్రయోజనం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



నిరుపయోగంగా ఉన్న నీటి ట్యాంక్

వాడుక నీరు కొనాల్సిందే



కాలనీల్లో వాడుక నీరు సైతం కొనుగోలు చేస్తున్నాం. ఈ ప్రాంతంలో ఎక్కువమంది మధ్య తరగతి కుటుంబీకులు కావడంతో నీరు కొనుగోలు చేసి వాడుకోవడం కష్టంగా ఉంది. తాగేందుకు సాగర్‌నీరు రాకపోవడంతో మినరల్‌వాటర్ కొనుక్కొని తాగుతున్నాం.

- గుంటూరి వీరబ్రహ్మం

కాలనీ గురించి పట్టించుకొన్న నాథుడే లేడు



కాలనీఏర్పడి 33 సంవత్సరాలు అయింది. కనీస సౌకర్యాలు కూడా లేవు. ఉన్న సైడు కాలువలో మురికినీరు బయటకు చేరే మార్గం లేక నిల్వ ఉండడంతో దోమల దెబ్బకు అల్లాడిపోతున్నాం. పట్టణ శివారు కావడంతో వీధులకు ఇరువైపులా పిచ్చిచెట్లు మొలిచి విషస్పరాలు సంచరిస్తున్నాయి. అధికారులకు, ప్రజాప్రతినిధులకు చెప్పినా ప్రయోజనం లేదు.

- ఇదుమూడి కోటయ్య

పంట పరిహారం కోసం 4వేల అర్జీలు

విచారించి నివేదిక పంపుతాం : ఆర్డీవో

మార్కాపురం టౌన్: 2016లో మిర్చి పంటలను సాగు చేసి నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలంటూ ఆర్డీవో కార్యాలయానిఇకి రైతులు బారులుతీరుతున్నారు. ప్రభుత్వం పంట నష్టపోయిన రైతుల వివరాలను ఉద్యానశాఖ, వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా గతంలోనే సేకరించింది. కొన్ని పంటలకు ఇన్‌పుట్ సబ్సిడీని అందించిన ప్రభుత్వం మిర్చి రైతులకు మాత్రం అందజేయలేదు. ఈ విషయంపై రైతు సంఘం నాయకులు ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్ళటంతో నష్టపోయిన రైతుల వివరాలను సేకరించి వారికి పరిహారం అందేందుకు చర్యలు తీసుకోవాలంటూ ఉద్యానవన శాఖ కమిషనర్‌కు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో పాటు మార్కాపురం ఆర్ డి ఓ కార్యాలయం వద్ద గత వారం రైతు సంఘం ఆధ్వర్యంలో డివిజన్‌లోని అన్ని మండలాల రైతులు ధర్నా చేశారు. వారం రోజుల్లో దాదాపు 4 వేల అర్జీలు అందగా, వాటిని మండలాలవారీగా ఆయా తహసీల్దార్ కార్యాలయాలకు పంపిస్తున్నట్లు ఆర్డీవో కిశోర్ తెలిపారు. విచారించి నివేదికను జిల్లా అధికారులకు పంపిస్తామని ఆర్డీవో తెలిపారు.



మిర్చి రైతులు ఇచ్చిన అర్జీలు

బాలల సంఘం బలోపేతం చేసుకోవాలి

మార్కాపురంవన్‌టౌన్: బాలల సంఘాలు బలోపేతం చేసుకోవాలని మహిళా సమత సొసైటీ కార్యకర్త వెంకట లక్ష్మి అన్నారు. మండలంలోని రాయవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం ఏపీ ఎంఎస్ఎస్ ఆధ్వర్యంలో బాల సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పద్మావతి, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఏపీ మహిళా సమత సొసైటీ ఆధ్వర్యంలో జేఆర్‌పీటీ లక్ష్మీ సమావేశం నిర్వహించారు. హెచ్‌ఎం శర్వాణి పాల్గొన్నారు.

నంద్యాల గెలుపుపై టీడీపీలో సంబరాలు



సంబరాలు నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

మార్కాపురం: నంద్యాల ఉప ఎన్నికలలో ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని మున్సిపల్ చైర్‌పర్సన్ వక్కలగడ్డ రాధిక అన్నారు. స్థానిక రీడింగ్ రూం సెంటరులో సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జక్కా ప్రకాష్, షెక్షావలి, ఆదాం సాహెబ్, మయూరి ఖాశిం, ఆకుల చెన్నయ్య, చక్కా మాలకొండ నరసింహారావు, నరసింహం, మర్రి కొండలు, చెన్నారెడ్డి, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పొదిలి : చిన బస్టాండ్‌లో మండల పార్టీ అధ్యక్షులు పెదబాబు ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

తర్లుపాడు: నంద్యాల ఉప ఎన్నికలలో టీడీపీ విజయంపట్ల ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ పులివేముల ఏసుదాసు, నాయకులు బాణసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పుచ్చనూతల గోపీనాథ్ చౌదరి పాల్గొన్నారు.

'వక్కలగడ్డ'కు సన్మానం

మార్కాపురం: తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షుడు వక్కలగడ్డ మల్లికార్జున పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ షేక్ ఫజులుల్లా ఆధ్వర్యంలో సిబ్బంది ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొని వక్కలగడ్డ సేవలను కొనియాడారు. సమావేశంలో మైనార్టీ నాయకులు షేక్ బాదుల్లా, మున్సిపల్ డీఈ ఎర్నాయుడు, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.




మాట్లాడుతున్న వక్కలగడ్డ

ఎంపీజే జిల్లా ఉపాధ్యక్షునిగా రసూల్

మార్కాపురంవన్‌టౌన్: ఎంపీజే జిల్లా ఉపాధ్యక్షునిగా మార్కాపురం పట్టణానికి చెందిన షేక్ రసూల్‌ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు ఎస్ఏ రజాక్ సోమవారం నియామక ఉత్తర్వులు ఇచ్చారు. ఆయన నియామకంపట్ల అభినందనలు తెలిపారు.

దారి కనుక్కోండి



జంబ్లింగ్ వర్డ్స్

1. LBIL ▶ ....
2. DEIS ▶ ....
3. WLLA ▶ ....
4. DERI ▶ ....

జంతర్ మంతర్

1. బంనుఅధం ▶ ....
2. తరంనిరం ▶ ....
3. లపాపొడి ▶ ....
4. చపందార ▶ ....

మీకు తెలుసా?



ఇంగ్లాండ్‌కు 600 ఏళ్లపాటు 'ఫ్రెంచ్' అధికార భాషగా కొనసాగింది.

టంగ్ ట్విస్టర్స్

1. A big black bug bit a big black bear and made the big black bear bleed blood.
2. Larry Hurley, a burly squirrel hurler, hurled a furry squirrel through a curly grill.
3. The king would sing, about a ring that would go ding.
4. National Sheepshire Sheep Association

ఔనా!



కవలలకు కూడా వేలిముద్రలు ఒకేలా ఉండవు.

సూక్తి

ఏ పనిలోనైనా అత్యుత్తమ ప్రదర్శన చూపించు. అప్పుడు ఒక విజయం మరో విజయానికి పునాదిగా నిలుస్తుంది.

ఆకాశమే హద్దుగా..





నిండైన ఆత్మవిశ్వాసంతో.. ఏదైనా చేయగలను.. ఎప్పటికైనా సాధించగలను అని అడుగు ముందుకు వేస్తే... విధి వెక్కిరించినా.. సంకల్పంతో అనుకున్నది సాధిస్తే.. ఈ ప్రపంచమే నీకు సలామ్ చేస్తుంది. సమాజం కీర్తిస్తుంది. ప్రతి ఒక్కరూ నిన్ను చూసి స్ఫూర్తి పొందుతారు. పుట్టుకతోనే రెండు చేతులు లేకపోయినా ఏనాడూ అధైర్యపడలేదా చిన్నారి. వెనక్కి తిరిగి చూసుకోలేదు. ఐదేళ్లకే సైకిల్ నేర్చుకుని ఔరా అనిపించుకుంది రూత్ ఎవ్లిన్ ప్రాంకే.

ఆమె పేరు రూత్ ఎవ్లిన్ ప్రాంకే. పుట్టుకతోనే చేతులు లేవు. కానీ ఆ చిన్నారిలో పట్టుదల మాత్రం కొండంత ఉంది. ఏదైనా చేయగలను అనే ఆత్మవిశ్వాసం ఆమె సొంతం. అందరిలానే తాను అన్ని పనులు చేసుకోగలదు. బ్రష్ చేసుకుంటుంది, బొమ్మలకు రంగులేస్తుంది, హోంవర్క్ అయితే సరేసరి! అన్నం కూడా తింటుంది. ఇటీవలే తాను సైకిల్ రైడ్ చేయడం కూడా నేర్చుకుంది. వైద్యులు ప్రత్యేకంగా రూపొందించిన 'బ్రేసెస్' ఆధారంగా రూత్ సైకిల్ హ్యాండిల్ చేస్తుంది. అమెరికాలోని మిన్నసోటాలో రూత్ కుటుంబం ఉంటుంది.

రూత్ సంకల్పానికి ఆమే కారణం

జెస్సికా కాక్స్‌కు కూడా పుట్టుకతోనే రెండు చేతులు లేవు. జీవితంలో ఎన్నో అవరోధాలు దాటి తనకంటూ ఓ స్థానం సంపాదించుకున్న ధీర వనిత ఆమె. ప్రపంచంలోనే తొలి 'ఆర్మ్‌లెస్ ఎయిరోప్లేన్ పైలట్'గా చరిత్ర సృష్టించింది. గ్రాడ్యుయేట్ డిగ్రీతో పాటు, తైక్వాండోలో బ్లాక్ బెల్ట్ సాధించింది. మోటివేషన్ స్పీకర్‌గా ఎంతోమందిలో స్ఫూర్తినింపుతోంది. 'దివ్యాంగుల'కు మెంటర్‌గా వ్యవహరిస్తోంది. పియానో అద్భుతంగా ప్లే చేస్తుంది. జెస్సికా జీవితకథ 'రైట్ ఫుటెడ్' పేరుతో డాక్యుమెంటరీగా వచ్చింది. రూత్ తల్లి కర్లీన్ 'జెస్సికా' గురించి చెప్పడంతో రూత్ ఆలోచనల్లో ఎంతో మార్పు వచ్చింది. ఆ చిన్నారి ఆ రోజు నుంచి జెస్సికాను కలవాలని ఉవ్విళ్లూరింది.

కల ఫలించింది.



కర్లీన్ తన కూతురు కోరిక తీర్చడానికి జెస్సికా గురించి గూగుల్‌లో ఎంతో శోధించింది. జెస్సికా ఫేస్‌బుక్ అకౌంట్ తెలుసుకుని తనతో మాట కలిపింది. తన కూతురు పరిస్థితి గురించి జెస్సికాకు వివరించింది. ఆ చిన్నారి కోరికనూ తెలియజేసింది. రూత్‌ను కలవడానికి జెస్సికా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అంతే కూతురిని తీసుకుని కర్లీన్ అరిజోనాకు బయలుదేరింది. రూత్ కల ఫలించే సమయం రానే వచ్చింది. రూత్‌కు వంద అడుగుల దూరంలో జెస్సికా నిలుచుంది. ఒకరినొకరు చూసుకున్న ఆ ఇద్దరూ కొన్ని సెకన్ల పాటు నిశ్శబ్దంగా ఉండిపోయారు. రూత్, జెస్సికా దగ్గరికి ఆప్యాయంగా పరుగెత్తింది. చేతులు లేకపోతేనేం.. ప్రేమతో ఇద్దరూ ఆలింగనం చేసుకున్నారు. ఈ ఫొటో నెట్‌లో ప్రస్తుతం వైరల్‌గా మారింది.

'రూత్‌ను చూడగానే నా చిన్నతనం గుర్తుకు వచ్చింది. నన్ను నేను మరోసారి తనలో చూసుకున్నాను. ఎంతో దూరం ప్రయాణించి నన్ను కలవడానికి వచ్చారు. ఆ ప్రేమను మాటల్లో చెప్పలేను. రూత్‌ను నాతో ఎంతో ఆప్యాయంగా మాట్లాడింది. "నువ్వు నడిపే ఎయిర్‌ప్లేన్ ఏదీ" అని అడిగింది. వెంటనే తనను అక్కడికి తీసుకువెళ్లాను. అది చూసి రూత్ ఎంతో ఆనందించింది.'

- జెస్సికా కాక్స్



నవ్వుల్ నవ్వుల్

శ్రీధర్ : అలా వర్షంలో తడిసి వచ్చేకంటే ఓ గొడుగు కొనుక్కొని రావచ్చు కదా!

మిస్టర్ మేధావి : కొన్నాను. కొత్తది కదా.. తీస్తే తడిసిపోతుందని... వాడలేదు.

శ్రీధర్ : !!!!!!!!

చెప్పగలరా?

చీరలో ఉన్నా కానీ
మూరలో లేను
కరువులో ఉన్నా కానీ
ఎరువులో లేను
తాటిలో ఉన్నా కానీ
తారులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : చీకటి

జంతర్‌మంతర్:
1. అనుబంధం 2. నిరంతరం
3. పాలపొడి 4. పంచదార

జంబ్లింగ్ వర్డ్స్:
1. BILL 2. SIDE
3. WALL 4. RIDE

చుక్కలు కలపండి



టీడీపీలో జోష్

ఒంగోలు, ఆంధ్రజ్యోతి : నంద్యాల ఉప ఎన్నికల్లో భారీ విజయం టీడీపీలో జోష్ నింపింది. జిల్లావ్యాప్తంగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం ఆనందోత్సాహాల్లో మునిగిపోయారు. సంబరాలు చేసుకున్నారు. ఎక్కడికక్కడ పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి, స్వీట్లు పంచుకొని నృత్యాలు చేస్తూ ఆనందాన్ని పంచుకున్నారు. పలు ప్రాంతాల్లో టీడీపీకి చెందిన ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యకర్తలను మరింత ఉత్సాహ పరిచారు.

నంద్యాల శాసనసభ ఉప ఎన్నికలు గతంలో ఎన్నడూ లేనంత ఉత్కంఠ భరితంగా జరిగిన విషయం విదితమే. రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీలు ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ప్రతి విషయంలోనూ ఢీ అంటే ఢీ అనడంతో రాష్ట్రం మొత్తం ఇక్కడ గెలుపుపై ఆసక్తి నెలకొంది. నంద్యాల నియోజకవర్గం మన జిల్లాకు సరిహద్దు ప్రాంతం కావడంతో ఇక్కడ ఆ పరిస్థితి మరింత ఎక్కువగా కన్పించింది. జిల్లాకు చెందిన మంత్రి శిద్దా రాఘవరావుతో పాటు ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, ఆమంచి కృష్ణమోహన్, ముత్తుమల అశోక్‌రెడ్డి, పాలపర్తి డేవిడ్‌రాజు తదితరులు రోజుల తరబడి అక్కడ ప్రచారంలో పాల్గొన్నారు. వారితో పాటు పలువురు ఇతర నేతలు కూడా వెళ్లారు. దీంతో నంద్యాల ఫలితంపై జిల్లాలో విస్తృత చర్చ సాగింది. పోలింగ్ అనంతరం గెలుపోటములపై జిల్లాలో పెద్ద ఎత్తున పందాలు కూడా జరిగాయి. ఈ నేపథ్యంలో సోమవారం జరిగిన ఓట్ల లెక్కింపు ప్రారంభం నుంచి టీడీపీ ఆధిక్యం ప్రదర్శిస్తూ వచ్చింది. దీంతో ఉదయం పది గంటలకే గెలుపు ఖాయమన్న అభిప్రాయానికి జిల్లాలోని టీడీపీ శ్రేణులు వచ్చారు. దీంతో 11 గంటల నుంచే ఆయా ప్రాంతాల్లో సంబరాలు ప్రారంభమయ్యాయి. సాయంత్రం వరకు ఇవి కొనసాగాయి. పలు ప్రాంతాలలో బాణసంచా పేల్చుతూ, స్వీట్లు పంచుతూ టీడీపీ నేతలు, కార్యకర్తలు ఆనందోత్సాహాలను వ్యక్తం చేశారు.

ఒంగోలులోని టీడీపీ జిల్లా కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు ఘనంగా జరిగాయి. పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పాల్గొని కేక్ కట్ చేయగా పలువురు నగర, జిల్లా నేతలు హడావుడి చేశారు. చీరాల నియోజకవర్గంలో స్థానిక టీడీపీ నేతలు కొందరు పట్టణంలో బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకోగా, పలువురు ముఖ్య నేతలు పందిళ్లపల్లిలోని ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ నివాసానికి వెళ్లి పూలమాలలు వేసి, స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. శింగరాయకొండలో జరిగిన కార్యక్రమంలో కొండపి ఎమ్మెల్యే డాక్టర్ స్వామి పాల్గొన్నారు. గిద్దలూరులో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ, సభ జరిగింది. నంద్యాల సెగ్మెంట్ సమీపంలో ఉండటంతో ఆ ప్రభావం గిద్దలూరులోనూ అధికంగా కనిపించింది. ఎర్రగొండపాలెంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డేవిడ్‌రాజు, మార్కాపురంలో నిర్వహించిన సంబరాల్లో మున్సిపల్ చైర్మన్ వక్కలగడ్డ రాధిక, ఇతర ముఖ్యనేతలు పాల్గొన్నారు. పామూరులో కనిగిరి ఏఎంసీ చైర్మన్ దారపునేని చంద్రశేఖర్ నేతృత్వంలో భారీగా సంబరాలు జరిగాయి. అలాగే దర్శి, కొండపి, కందుకూరు, పర్చూరు, మార్టూరు, కనిగిరి, దోర్నాల పలు ఇతర పట్టణాలు, మండల కేంద్రాల్లోనూ టీడీపీ నేతలు పెద్ద ఎత్తున సంబరాలు చేశారు.

నంద్యాల గెలుపుతో జిల్లావ్యాప్తంగా సంబరాలు

పలు చోట్ల ఎమ్మెల్యేలు, ముఖ్యనేతల హాజరు



ఒంగోలులో తెలుగు మహిళల ఆనందోత్సాహం

ఇదే స్ఫూర్తితో 2019లో విజయం : మంత్రి శిద్దా



నంద్యాల ఉప ఎన్నికల్లో గెలుపు స్ఫూర్తితో 2019 లో జరగనున్న ఎన్నికల్లో టీడీపీ మన విజయం సాధిస్తుందని రాష్ట్ర పర్యావరణ శాఖల మంత్రి శిద్దా రాఘవరావు ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ఫలితం అనంతరం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ నంద్యాలలో భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపుపై హర్షం వ్యక్తం చేశారు. నంద్యాల ప్రజలు అభివృద్ధి, నీతి, నిజాయితీ, చంద్రబాబు నాయుడు పాలనపై పూర్తి విశ్వాసాన్ని, నమ్మకాన్ని ఓట్ల రూపంలో వ్యక్తం చేశారన్నారు. ప్రతిపక్ష నేత జగన్‌కు అక్కడి ప్రజలు విశ్వసించలేదన్నారు.

నంద్యాల ఎన్నికలో ఆమంచి కీలక పాత్ర

అభినందించిన సీఎం

కష్టపడ్డ చీరాల నాయకులకు ఎమ్మెల్యే గోవా టూర్ ఆఫర్

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, ఒంగోలు

ప్రతిష్ఠాత్మకంగా జరిగిన నంద్యాల ఉప ఎన్నికలో వైసీపీకి బలమైన గోసపాడు మండలంలో టీడీపీకి మెజారిటీ రావడంతో చీరాల శాసనసభ్యుడు ఆమంచి కృష్ణమోహన్ కీలక పాత్ర పోషించారు. సోమవారం ఫలితాల వెల్లడి అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నుంచి ఆమంచికి అభినందనలు రావడమే కాక, యావత్ రాష్ట్ర పార్టీ నేతల్లో ఆయనకు మంచి గుర్తింపు లభించింది. నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో గోసపాడు మండలంలో వైసీపీకి తిరుగులేని ఆధిక్యం లభిస్తుందని అంతా భావించారు. ఆ మండలంలో మెజారిటీని మరింత పెంచుకోవడం ద్వారా గెలుపు అవకాశాలను మెరుగుపర్చుకోవాలని వైసీపీ భావించగా, అక్కడ ప్రత్యర్థి పక్షం ఆధిక్యానికి గండి కొట్టాలని టీడీపీ నిర్ణయించింది. దీంతో ఎన్నికల నిర్వహణలో సమర్థులైన వారికి ఆ మండల బాధ్యతలు అప్పగించాలని భావించిన ముఖ్యమంత్రి ప్రత్యేకంగా కొందరిని అక్కడ నియమించారు. ఆ మండలంపై పూర్తి పట్టు ఉండి, వైసీపీకి కీలక నేతగా మారిన వి.వి. నాగిరెడ్డి స్వగ్రామం తోపాటు, ఆయన ప్రాబల్యం అధికంగా ఉన్న గ్రామాల బాధ్యతను ఆమంచికి, మండలంలో మిగిలిన గ్రామాల బాధ్యతను గుంటూరు జిల్లాకు చెందిన శాసనసభ్యుడు ఆలపాటి రాజేంద్రకు అప్పగించారు. వీరిద్దరినీ సమన్వయం చేసుకునే బాధ్యతను సహకార శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డికి ఇచ్చారు. పార్టీ నిర్ణయం ప్రకటించిందే తడవుగా ఆమంచి రంగంలోకి దిగిపోయాయి. చీరాలకు చెందిన తన ముఖ్య అనుచరులు 40 మందిని నెలరోజులు ఆ గ్రామాల్లో ఉంచారు. ఆయన కూడా అక్కడే తిష్టవేసి తన శక్తియుక్తులను వినియోగించారు. మిగిలిన గ్రామాల్లో ఆలపాటి కూడా అదే ప్రయత్నం చేశారు. ప్రచార కార్యక్రమం మధ్యలో టీడీపీ రాష్ట్ర నాయకులు, ప్రత్యేకించి ముఖ్యమంత్రికి అనునిత్యం ఎన్నికల సమాచారాన్ని అందించి, పర్యవేక్షించే వారు ఆమంచికి ఫోన్ చేసి 'మీ పనితీరు అద్భుతంగా ఉంది. కానీ డబ్బులు ఖర్చు చేయడం లేదు. ఆ విషయంలో వెనకడుగు వేయకుండా ముందుకు వెళ్లండి' అని సూచించారు. ఒక శాసనసభ్యుడు ఇప్పటికి రూ. 1.25 కోట్లు ఖర్చు చేస్తే మీరు కేవలం రూ. 25లక్షలు వెచ్చించారని, డబ్బుల విషయంలో వెనక్కి తగ్గవద్దని చెప్పారు. అయినప్పటికీ తన దైన పంథాలో ముందుకు సాగిన ఆమంచి గోసపాడు మండలంలో వైసీపీ ఆశలను నీరుగారుస్తూ టీడీపీకి ఆధిక్యం రావడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన ముందుగా అధిష్ఠానానికి తెలిపినట్లు వైసీపీకి చెందిన కీలక నేత స్వగ్రామమైన దేవగుంట్లలో వైసీపీకి ఆధిక్యం లభించినప్పటికీ, ఆయన ప్రాబల్యం ఉండే ఆ చుట్టూ పక్కల గ్రామాల స్మంటినిలో టీడీపీకి మెజారిటీ లభించింది. మరోవైపు ఇటు ఆలపాటి రాజా చూస్తున్న గ్రామాల్లోనూ అధికార పార్టీకి ఆధిక్యం దక్కింది. ఫలితాల అనంతరం సోమవారం మధ్యాహ్నం టీడీపీ రాష్ట్ర కార్యాలయం నుంచి ఎమ్మెల్సీ టి.డి. జనార్దన్ ఆమంచికి ఫోన్ చేసి నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నికల్లో పని చేసిన మిగిలిన నాయకుల పాత్ర ఒక ఎత్తయితే, గోసపాడు మండలంలో పని చేసిన నాయకుల పాత్ర మరో ఎత్తు అని వ్యాఖ్యానించారు. అందులో ప్రణాళికాబద్ధంగా మీరు చేసిన ప్రయత్నం ఫలించిందని, అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు మీకు ప్రత్యేకంగా అభినందనలు తెలపమన్నారని చెప్పారు. త్వరలో మీతో ముఖ్యమంత్రి సమావేశమవుతారని, ముందుగా ఆయన సూచన మేరకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఫలితాల అనంతరం పందిళ్లపల్లిలోని ఆమంచి కృష్ణమోహన్ స్వగృహానికి నియోజకవర్గానికి చెందిన టీడీపీ నాయకులు భారీగా తరలి వచ్చి ఆయన్ను అభినందించారు. ఆమంచి కూడా తనకు అప్పగించిన బాధ్యతల నిర్వహణలో తన అనుచరులు చేసిన కృషి ప్రధానమైనదని వారిని కొనియాడారు. చీరాల నియోజకవర్గం నుంచి నంద్యాల వచ్చి పనిచేసిన వారందరికీ సోమవారం సాయంత్రం విందు ఏర్పాటు చేశారు. నెలరోజులు అక్కడ ఉండి పని చేసిన 40 మందిని గోవా తీసుకువెళ్లేందుకు నిర్ణయించుకున్నట్లు తెలిసింది.



శిక్షణను ప్రారంభించి మాట్లాడుతున్న ఎస్ఎస్ఎన్ కళాశాల చైర్మన్ రామకృష్ణారెడ్డి

ఎస్ఎస్ఎన్ ఇంజనీరింగ్ కళాశాలలో టీసీఎస్ శిక్షణ

సంతనూతలపాడు : బహుళ జాతి సంస్థ అయిన టీసీఎస్ కంపెనీ స్థానిక ఎస్ఎస్ఎన్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం నుంచి శిక్షణ తరగతులను ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల చైర్మన్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇది విద్యార్థులకు మంచి అవకాశమని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టీసీఎస్ బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ స్మిత రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు డాట్‌నెట్, హార్డ్‌వేర్ అండ్ నెట్‌వర్క్స్, మొబైల్ యాప్స్ తోపాటు భావవ్యక్తీకరణపై శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి.వి.కె. మూర్తి, టీసీఎస్ ప్రతినిధి ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మీ వెంటే మేము!

(మొదటి పేజీ తరువాయి)

పదవి దక్కడంలో కీలకపాత్ర పోషించిన ఇద్దరు, ముగ్గురు శాసనసభ్యులు, ఇతర నాయకులు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు టీడీపీ జిల్లా అధ్యక్షుడు దామచర్ల జనార్దన్‌ను కూడా సమస్య సామరస్యంగా పరిష్కారం కావాలన్న ఆలోచనలో ఉన్నారు. డీసీసీబీ పాలక మండలిలో మొత్తం 21 మంది డైరెక్టర్లు ఉండగా అందులో 11 మంది రాజీనామా చేసినందున మొత్తం పాలకవర్గం రద్దయ్యే అవకాశం లేకపోలేదన్న ప్రచారం కూడా మొదలైంది.

కమిషనర్ వేధింపులే కారణమన్న డైరెక్టర్లు

రాజీనామా చేసిన పది మంది డైరెక్టర్లు కూడా పాలకవర్గంపై సహకార శాఖ కమిషనర్ (ఆర్‌సీఎస్) వేధింపులు ఎక్కువయ్యాయని ఆరోపించారు. కుల సంఘాల నాయకులు, మార్కాపురం డివిజన్ సహకారాధికారి పి. రాజశేఖర్, డీసీవో కార్యాలయంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా పని చేస్తున్న రవిరాజశేఖర్ సహకారంతో డీసీసీబీపై ఆర్‌సీఎస్ మురళి పదేపదే విచారణ చేయిస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని తాము మంత్రికి పంపిన లేఖల్లో పిర్యాదు చేశారు. ఆయన వేధింపులకు నిరసనగానే తామూ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు. పది మంది డైరెక్టర్లు విడివిడిగా వారి లేఖలను మంత్రికి పంపారు.

ఎమ్మెల్యేలతో చర్చించిన తర్వాత రాజీనామా నిర్ణయం

మోహన్ నిర్ణయానికి మద్దతుగా ఆదివారం మధ్యాహ్నం నుంచే డైరెక్టర్లు కూడా రాజీనామా చేయాలన్న ప్రతిపాదన కొందరు చేశారు. అయితే నియోజకవర్గాల్లోని పార్టీ శాసనసభ్యులు, ఇతర నాయకుల సూచనలు కూడా తీసుకుని ఒక నిర్ణయానికి రావాలని వారు భావించారు. ఆ మేరకు దాదాపు అన్ని నియోజకవర్గాల్లో డైరెక్టర్లు తమకు మద్దతు నిచ్చే శాసనసభ్యులు, నాయకులతో చర్చలు జరిపారు. కొందరు ఎమ్మెల్యేలు, నాయకులు మోహన్ రాజీనామానే ఆమోదించవద్దని మేం కోరుతున్నామని, మీరు రాజీనామా చేయాల్సిన అవసరం లేదని వారికి చెప్పినట్లు తెలిసింది. కారణాలు ఏమైనప్పటికీ కొందరు డైరెక్టర్లు రాజీనామా చేసేందుకు వెనకడుగు వేయగా, పది మంది అందుకు సిద్ధమై లేఖలపై సంతకాలు చేసి మంత్రికి పంపారు. తద్వారా మోహన్‌తో కలిసి 11 మంది సభ్యులు రాజీనామా చేసినందున పాలకమండలి రద్దవుతుందన్న వాదనను కొందరు తీసుకువచ్చారు.

చైర్మన్ మోహన్‌తోపాటు, పది మంది డైరెక్టర్ల రాజీనామా లేఖలు మంత్రులకు మాత్రమే వెళ్లినందున రాజకీయపరంగా వారు కొన్ని ఆలోచనలు చేసి అవసరమైన సూచనలు తీసుకునే అవకాశం కన్పిస్తున్నది. అందువలన ఇప్పటికిప్పుడు మంత్రి ఆదినారాయణరెడ్డి అటు మోహన్, ఇటు డైరెక్టర్ల రాజీనామా లేఖలను అధికారులకు పంపి ఆమోదించకపోవచ్చని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో చైర్మన్ మోహన్ మంగళవారం వెలుగులోకి వచ్చి మొత్తం వివరాలను మీడియాకు వెల్లడించడంతోపాటు, తనకు అండగా ఉంటున్న శాసనసభ్యులు, నాయకులను కలవనున్నట్లు తెలిసింది. తదనుగుణంగా తన రాజీనామా నిర్ణయం వెనుక ఉన్న పూర్వాపరాలను వివరించవచ్చని భావిస్తున్నారు. అయితే ఎవరినీ సంప్రదించకుండా రాజీనామా నిర్ణయం తీసుకోవడంతోపాటు, అజ్ఞాతంలోకి వెళ్లడంపై ఆ నాయకులు అసహనంతో ఉన్నట్లు సమాచారం.

విధి నిర్వహణలో భాగంగానే నివేదికలు

మార్కాపురం డివిజన్ సహకార అధికారి రాజశేఖర్

ఒంగోలు, ఆంధ్రజ్యోతి : సహకార సంఘాల్లో నిబంధనలకు విరుద్ధంగా జరిగిన వ్యవహారాలపైనే తాను సర్ చార్జీలు విధించినా, ఉన్నతాధికారులకు నివేదికలు పంపినా విధి నిర్వహణలో భాగమేనని సహకార శాఖ మార్కాపురం విభాగీయాధికారి పి. రాజశేఖర్ తెలిపారు. డీసీసీబీ చైర్మన్ మోహన్ మంత్రులకు పంపిన రాజీనామా లేఖలతో తనపై చేసిన ఆరోపణలను ఆయన సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఖండించారు. అవన్నీ అవాస్తవమన్నారు. మార్కాపురం డివిజన్‌లో సీఈవోలుగా పనిచేసిన కొందరు నిబంధనలకు విరుద్ధంగా నగదు డ్రా చేయడం, నాబార్డు మార్గదర్శకాలకు విరుద్ధం గా సంఘాలలో నిధులు ఖర్చు చేసినట్లు ఆడిటర్లు ఇచ్చిన నివేదికలకు అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. వీరభద్రాపురం పీఏసీఎస్ అధ్యక్షుడు నాబార్డు సీజీఎంకు ఫిర్యాదు చేస్తూ తనకు దాని కాపీ పంపారన్నారు. దానిపై తాను ఉన్నతాధికారులకు నివేదిక పంపానని చెప్పారు. ఇదంతా విధి నిర్వహణలో భాగమేనని, గుర్తు తెలియని వ్యక్తుల పేర్లతో తానెప్పుడు ఫిర్యాదులు చేయలేదన్నారు.

రిమ్స్‌లో అక్రమాలపై విచారణ

పోస్టుల భర్తీ, ప్రయివేట్ వైద్యశాలలకు రోగుల తరలింపుపై విచారించిన వైద్య విద్య డైరెక్టర్

ఒంగోలు నగరం: రిమ్స్‌లో జరుగుతున్న అక్రమాలపై సోమవారం వైద్యవిద్య డైరెక్టర్ సుబ్బారావు విచారణ జరిపారు. రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వల్లీశ్వరిపై వచ్చిన ఆరోపణలతో పాటు రిమ్స్‌కు వచ్చిన రోగులను ప్రయివేట్ వైద్యశాలలకు తరలిస్తున్నారనే ఆరోపణలపై ఆయన విచారణ జరిపారు. రిమ్స్ డైరెక్టర్‌పై రిమ్స్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ శీతారామయ్య రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖామంత్రి కామినేని శ్రీనివాస్, వైద్య విద్య అధికారులకు గతంలో ఫిర్యాదు చేశారు. ఆసుపత్రిలో జరుగుతున్న కార్యక్రమాలను గురించి తనకు రిమ్స్ డైరెక్టర్ ఏమాత్రం సమాచారం కూడా ఇవ్వటం లేదని ఆయన ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో రిమ్స్ డైరెక్టర్‌పై విచారణ నిర్వహించారు. వైద్య కళాశాలలో ఉన్న లైబ్రరీ, ఇతర చోట్ల ఖాళీలు లేకపోయినా ఉన్నట్లుగా చూపి పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చి డబ్బులు వసూలు చేసినట్లుగా వచ్చిన ఆరోపణపై వైద్య విద్య డైరెక్టర్ సుబ్బారావు విచారణ జరిపారు. ఈ ఆరోపణపై విచారణలో సందర్భంగా తాను రిమ్స్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఇంతవరకు ఒక్క పోస్టు కూడా భర్తీ చేయలేదని రిమ్స్ డైరెక్టర్ తెలియజేసినట్లు విశ్వసనీయ సమాచారం. అయితే, పోస్టులు అవసరమవుతాయని మాత్రమే ప్రభుత్వానికి తెలియజేశానని ఆమె పేర్కొన్నట్లు సమాచారం.

రిమ్స్‌కు వస్తున్న రోగులను ఆసుపత్రిలో పనిచేసే వైద్యులు, ఇతర సిబ్బంది ప్రయివేట్ ఆసుపత్రులకు తరలిస్తున్నారనే ఆరోపణలపై కూడా ఆయన విచారణ జరిపారు. ప్రధానంగా క్యాజువాలిటీ, ఆర్థోపెడిక్ విభాగాల్లో పనిచేస్తున్న వైద్యులు రోగులను ప్రయివేట్ వైద్యశాలలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలపై విచారణ జరిపారు. విచారణ సందర్భంగా ఆయన ఆర్థోపెడిక్ వార్డును పరిశీలించారు. అక్కడ రోగులు లేకపోవటం పట్ల డైరెక్టర్ అసహనం వ్యక్తం చేశారు.



విద్యార్థినులతో మాట్లాడుతున్న వైద్యవిద్య డైరెక్టర్ సుబ్బారావు

విచారణకు వచ్చిన డైరెక్టర్ సుబ్బారావు విద్యార్థులకు కళాశాలలో ఉన్న వసతులను కూడా అడిగి తెలుసుకున్నారు. బోధన ఎలా జరుగుతుందంటూ తరగతి గదులకువెళ్ళి పరిశీలించారు. కళాశాలలో ఉన్న సిబ్బంది కొరతను కూడా ఆయన ఈ సందర్భంగా తెలుసుకున్నారు.

నలుగురు వైద్యులకు మెమోలు

రిమ్స్‌కు వస్తున్న రోగులను ఉద్దేశపూర్వకంగానే బయట ఆసుపత్రులకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలపై రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వల్లీశ్వరి రెండు రోజుల క్రితం నలుగురు వైద్యులకు మెమోలు జారీ చేశారు. సోమవారం వైద్య విద్య డైరెక్టర్ సుబ్బారావు విచారణకు రిమ్స్‌కు రానున్న నేపథ్యంలో రిమ్స్ డైరెక్టర్ ముందుగానే ఆరోపణలు ఎదుర్కొంటున్న వైద్యులకు ముందస్తుగా మెమోలు జారీ చేశారు. ఆర్థోపెడిక్ విభాగంలో పనిచేస్తున్న డాక్టర్ ప్రదీప్, డాక్టర్ భాస్కర్, క్యాజువాలిటీలో పనిచేస్తున్న డాక్టర్ హనుమానాయక్, డాక్టర్ మాధవికి రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వల్లీశ్వరి మెమోలు జారీ చేశారు.

డైరెక్టర్‌ను కలిసిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్

విచారణకు ఒంగోలు వచ్చిన వైద్య విద్య డైరెక్టర్ సుబ్బారావును రిమ్స్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ శీతారామయ్య కలిశారు. రిమ్స్‌లో జరుగుతున్న అక్రమాలను, అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను వైద్య విద్య డైరెక్టర్ సుబ్బారావు దృష్టికి తీసుకుపోయారు. రిమ్స్‌ను అన్నివిధాలా అభివృద్ధి పరిచేందుకు తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

పాఠశాలల్లో

గాడిన పడనున్న బయోమెట్రిక్



ఒంగోలు విద్య: జిల్లాలోని ప్రభుత్వరంగ పాఠశాలల్లో బయోమెట్రిక్ హాజరు విధానం గాడిన పడనుంది. పాఠశాలల్లో బోగస్ హాజరును నిరోధించేందుకు ఉపాధ్యాయులు సకాలంలో విధులకు హాజరయ్యేలా చూసేందుకు ప్రభుత్వం బయోమెట్రిక్ హాజరు విధానాన్ని ప్రవేశపెట్టింది. అయితే, వివిధ కారణాలతో ప్రస్తుతం బయోమెట్రిక్ హాజరు విధానం ప్రతి పాఠశాలలో ఆమలు జరగడంలేదు. జిల్లాలోని 384 హైస్కూళ్ళలో ప్రతి వంద మందికి ఒకటిచొప్పున 728 బయోమెట్రిక్ పరికరాలను, ప్రతి పాఠశాలకు ఒకటి చొప్పున ట్యాబ్‌లను పంపిణీ చేశారు. అదే విధంగా 345 యూపీ స్కూళ్ళకు బయోమెట్రిక్ పరికరాలు, ట్యాబ్‌లను పంపిణీ చేశారు. అయితే, కొన్ని సిమ్‌లు పనిచేయక, కొన్నింటిలోని యాప్‌లో కూడా సమాచారం సరిగా లేకపోవడంతో ఈ పరికరాలు సంతృప్తికరస్థాయిలో పనిచేయడంలేదు.

ఇటీవల రాష్ట్ర స్థాయిలో బయోమెట్రిక్ హాజరుపై సమీక్ష నిర్వహించిన కమిషనర్ దసరా సెలవులు అనంతరం బయోమెట్రిక్ విధానాన్ని పక్కాగా అమలుచేయాలని ఇదేశించారు. దీనికోసంగాను బయోమెట్రిక్ పరికరాల్లో సెంటర్ ఫర్ గుడ్ గవర్నర్స్ రూపొందించిన మంత్ర యాప్‌ను అన్ని బయోమెట్రిక్ పరికాలు, ట్యాబ్‌లలో ఇన్‌స్టాల్ చేయాలని ఆదేశించారు. సెప్టెంబరులో మొదటి పదిరోజులు కొత్త యాప్ పనితీరును పరిశీలిస్తారు. అప్పటికీ బయోమెట్రిక్ పరికరాలు, ట్యాబ్‌లు పనిచేయకపోతే వాటిని మార్చి కొత్తవాటిని పాఠశాలలకు అందజేస్తారు.

నేటి నుంచి డివిజన్ వారి సమావేశాలు

పాఠశాలలకు సరఫరా చేసిన బయోమెట్రిక్ పరికరాలు ట్యాబ్‌లను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెచ్చేందుకు, కొత్త యాప్ మంత్రను పరికరాల్లోకి అప్‌లోడ్ చేసేందుకు ప్రధానోపాధ్యాయులతో మంగళవారం నుంచి డివిజన్ వారీ సమావేశాలు ఏర్పాటుచేస్తున్నట్టు డీఈవో బి. విజయబాస్కర్ తెలిపారు. ఈ సమావేశంలో బయోమెట్రిక్ పరికరాలు, ట్యాబ్‌లు పంపిణీ చేసిన కంపెనీ ప్రతినిధులు హాజరై అవసరమైన సూచనలు సలహాలు ఇస్తారు. 29న ఒంగోలు డివిజన్ సమావేశం స్థానిక సెయింట్ థెరిస్సా హైస్కూలులో, 30న పర్చూరు డివిజన్ సమావేశం పర్చూరు మండల విద్యావనరుల కేంద్రంలో, 31న కందుకూరు డివిజన్ సమావేశం కందుకూరు జడ్పీ బాలుర హైస్కూలులో, అక్టోబర్ 1న మార్కాపురం డివిజన్ సమావేశం మార్కాపురం జడ్పీ బాలుర ఉన్నతపాఠశాలలో జరుగుతుంది. సంబంధిత ప్రధానోపాధ్యాయులందరూ వారికి కేటాయించిన తేదీల్లో ఉదయం 10గంటలకు సమావేశాలకు హాజరు కావాలని డీఈవో కోరారు.

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి



రాష్ట్రంలో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి – జేసీ నాగలక్ష్మీ ఆదేశం

ఒంగోలు కలెక్టరేట్: జిల్లాలో అలర్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, 1100 కాల్ సెంటర్, గ్రీవెన్స్‌సెల్ అర్జీలను పరిష్కరించి రాష్ట్రంలో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మీ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని సీపీవో సమావేశపు హాలులో సోమవారం మధ్యాహ్నం పెండింగ్ అర్జీలపై పలు శాఖల అధికారులతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అలర్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్(ఏఎంఎస్) కింద జిల్లాకు సంబంధించిన ప్రతికూల వార్తలను ముఖ్యమంత్రి కార్యాలయం పరిశీలించి పరిష్కారానికి సంబంధిత శాఖలకు పంపడం జరుగుతుందన్నారు. జిల్లా అధికారులు వాటిని విచారించి పరిష్కార నివేదికలు అప్‌లోడ్ చేయాలని జేసీ అదేశించారు. జిల్లాకు 349 ఏఎంఎస్ ఫిర్యాదులు రాగా అందులో 117 ఫిర్యాదులను పరిష్కరించారని, మరో 232 పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. 1100 పరిష్కార వేదిక-కాల్‌సెంటర్, సోషల్ మీడియా, ఏపీ సీఎం కనెక్ట్ (క్రైలజా యాప్) కింద 2423 ఫిర్యాదులు అందగా అందులో 1853 పరిష్కరించారని, మరో 570 ఆర్జీలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. రెవెన్యూ, ఏపీఎస్పీడీసీఎల్, గృహ నిర్మాణం, డీఈవో, ఎక్సైజ్ శాఖల్లో ఎక్కువ అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని సత్వరమే పరిష్కరించేలా ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మీ కోసం అర్జీల పరిష్కారంలో 99.04 శాతంతో జిల్లా రాష్ట్రంలో నాల్గవ స్థానంలో ఉందన్నారు. గడువుదాటిన అర్జీలు 730 ఉన్నాయని, గడువు లోపలివి 942 ఉన్నాయన్నారు. వాటిని కూడా పరిష్కరించాలన్నారు.

మానవ హక్కుల సంఘం, లోకాయుక్తా, హైకోర్టు కేసులకు సంబంధించిన అంశాలపై ఆయా శాఖల అధికారులు జాప్యం చేయకుండా ఈనెల 30లోపు ఆ ఫైళ్ళను సర్క్యులేట్ చేయాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని జేసీ హెచ్చరించారు. సమావేశంలో డీఆర్వో డాక్టర్ ఎన్.ప్రభాకర్ రెడ్డి, డీఆర్‌డీఏ పీడీ ఎంఎస్ మురళీ, హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు, ఏపీఎంఐపీ పీడీ రవీంద్ర, జడ్పీ సీవో సాయికుమారి, ఎస్ఎస్ఏ పీవో సుధాకర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ సంజీవరెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ చంద్రశేఖరయ్య, సాంఘిక సంక్షేమశాఖ డీడీ లక్ష్మీసుధ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్పుల దరఖాస్తుల గడువు పొడిగింపు

ఒంగోలు నగరం: మైనార్టీ విద్యార్థులు ప్రీ మెట్రిక్, పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్పులు పొందేందుకు దరఖాస్తుల గడువును పొడిగించినట్లు జిల్లా మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు సయ్యద్ హిదయతుల్లా ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రీ మెట్రిక్, పోస్టుమెట్రిక్, మెరిట్ కం మీన్స్ స్కాలర్‌షిప్పుల కోసం దరఖాస్తు చేసుకునేందుకు సెప్టెంబర్ 30వ తేదీ వరకు ప్రభుత్వం గడువు పొడిగించిందని ఆయన పేర్కొన్నారు. దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా స్కాలర్‌షిప్పు.జీవోవి.ఆన్ అనే వెబ్‌సైట్ ద్వారా నమోదుచేసి కాపీని డౌన్‌లోడ్ చేసుకుని సంబంధిత పాఠశాల హెడ్‌మాస్టర్‌కు లేదా ప్రిన్సిపాల్‌కు అందజేయాలని ఆయన కోరారు.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు ట్యూషన్ ఫీజు రశీదు, ఆడ్మిషన్ ఫీజ్ రశీదు, విద్యార్థి ఫొటో, రేషన్ కార్డు, పింకుకార్డు వారైతే ఆదాయ ధ్రువీకరణ పత్రం జత చేయాలని ఆయన కోరారు. కమ్యూనిటీ, స్కూలు వెరిఫికేషన్ ఫారం, ఆధార్ కార్డు, గత తరగతిలో వచ్చిన మార్కులు, బ్యాంకు ఖాతా వివరాలను కూడా నమోదుచేయాలన్నారు. ఇతర వివరాలకు 08592-230169 నంబర్‌కు ఫోన్‌చేసి తెలుసుకోవాలని ఆయన కోరారు.

అన్నదాతకు అండగా సాంకేతికత

- అన్నదాతకు అండగా సాంకేతికత
- అవగాహనతో సాగు సమస్యల పరిష్కారం
- అందుబాటులో యాప్‌లు

మార్కాపురం: సాంకేతిక పరిజ్ఞానంతో అన్నదాతకు పంట సాగులో వచ్చే ప్రతి సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. రైతన్నకు వెన్నుదన్నుగా ఉండేందుకు వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం కొత్త యాప్‌లను ఆవిష్కరించింది. వీటి ద్వారా తమ సమస్యలను నిపుణులు శాస్త్రవేత్తలకు తెలియజేస్తే తక్షణమే పరిష్కారం పొందే అవకాశం ఉంది. రైతుల కోసం ప్రత్యేకంగా అందుబాటులోకి వచ్చిన యాప్‌ల ద్వారా వ్యవసాయ పరిశోధన, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న యాప్‌ల ద్వారా రైతన్నల సమస్యలను సులభంగా పరిష్కరించుకోగలరని నిపుణులు సూచిస్తున్నారు. పశ్చిమ ప్రాంతంలో 70 వేల ఎకరాలకు పైగా మిర్చి, పత్తి సాగు చేస్తుంటారు. వర్షాధార పంటలపై ఆధారపడుతూ కొన్ని మండలాల్లో మినుము, పెసర, జొన్న, సజ్జ, ఇతర పంటల ను సాగు చేస్తున్నారు. పశ్చిమ ప్రాంతంలో ప్రస్తుత సీజన్‌లో పత్తి, మిర్చిని రైతులు అధికంగా సాగు చేస్తారు. వాతావరణ ప్రభావం పంటలను ప్రభావితం చేస్తుంది. తెగుళ్ల సోకి పంట దిగుబడి లేక పెద్ద మొత్తంలో రైతన్నలు నష్టాల పాలవుతున్నారు. యాప్‌ల ద్వారా రైతులు వాతావరణ సమాచారాన్ని, తెగుళ్ల లక్షణాలు, నివారణ చర్యలు తెలుసుకునే అవకాశం ఉంది. ప్రతి ఏడాది కొత్త తెగుళ్లతో రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది. సాధారణంగా వ్యవసాయంలో తెగుళ్ల సమస్య ఎక్కువగా ఉన్నప్పటికీ అప్పటి పరిస్థితులకనుగుణంగా అవగాహన లేక పొంతన లేని మందులు పిచికారి చేయటంతో పంటలో తెగుళ్ల తగ్గక పోగా దిగుబడి తగ్గి పెట్టుబడులు పెరగటంతో తీవ్రస్థాయిలో నష్టం వాటిల్లుతుంది.



సాగవుతున్న జొన్న పంట

తెగుళ్లు, చీడపీడల నివారణకు ప్లాంటిక్స్ (యాప్)

చీడపీడల నివారణ సమస్యలను అధికమించేందుకు ప్లాంటిక్స్ అనే యాప్‌ను ఇక్రిశాట్ ద్వారా రూపొందించారు. గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. యాప్ ప్రారంభించగానే తెరపై ఆప్షన్‌లను ఎంపిక చేసుకోవాలి. పంట వివరాలు, సాగు చేస్తున్న పంటను ఎంపిక చేయగానే సెల్‌ఫోన్ కెమెరా ఆన్ అవుతుంది. దాంతో మన పంట పొలంలో ఆశించిన తెగులు కనిపించేలా ఫొటో తీయగానే దానంతట అదే అప్‌లోడ్ అవుతుంది. సర్వర్‌కు అప్‌లోడ్ కావటంతో దానిని నిపుణులు విశ్లేషించి సూచనలు అందిస్తారు. వెంటనే దీని వల్ల రైతు పొలం వద్ద ఉండే తెగుళ్లను, నివారణ చర్యలు తెలుసుకోవచ్చు.

ప్రకృతి సేద్యానికి...

రసాయనాలు లేని వ్యవసాయ ఉత్పత్తుల ను ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. ఈ పద్ధతి లో సాగు చేసే వారికి ప్రభుత్వం ప్రత్యేకంగా జడ్‌బీఎన్‌ఎఫ్ అనే యాప్‌ను రూపొందించింది. దీనిని గూగుల్ ప్లే స్టోర్ నుంచి పొందవచ్చు. యాప్ ప్రారంభించగానే తెరపై రైతు నేస్తాలు, నాలుగు చక్రాలు, అస్త్రాలు, అంతర్ పంటలు అనే ఆప్షన్లు కనిపిస్తాయి. కావాల్సిన అంశంపై తాకగానే వివరాలు తెలుగులో రైతులకు అర్థ మయ్యే బాషలో కనిపిస్తాయి. బీజామృతం, జీవామృతం వంటి కషాయాలను తయారు చేయటం ఎలాగో నాలుగు చక్రాలు అనే ఆప్షన్ లో అర్థమవుతాయి. అస్త్రాలు క్లిక్ చేయగానే పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నపుడు ఎటువంటి అస్త్రాలు ఉపయోగించాలి, వాటిని ఎంత మోతాదులో వాడుకోవాలో తెలుసుకోవచ్చు. అంతర పంట ఆప్షన్ ద్వారా అంతర పంట ప్రయోజనాలు, మెలకువలు, పంట సాంద్రత, కలుపు నివారణ చర్యలు తెలుసుకోవచ్చు.

వ్యవసాయ పంచాంగానికి



ఎం- సేద్యం

వ్యవసాయ రంగంలో రైతులు సాగు చేసే అన్ని పంటల వివరాలు ఈ యాప్‌లో ఉండటం దీని ప్రత్యేకత. ఎం- సేద్యం యాప్ ద్వారా రైతు సాగు చేసే పంటల వివరాలు విత్తన శుద్ధి నుంచి పంట కోత వరకు ఏ సమయంలో ఏం చేయాలి, ఏ తెగుళ్లను ఎలా అరికట్టాలి ప్రాంతాల వారీగా సాగు వివరాలు, ఏ రకం భూముల్లో ఏ పంటలు సాగు చేయాలో తెలుసుకోవచ్చు. ఆయా ప్రాంతాల వారీగా సాగు చేసే పంటలకు ఆశించే తెగుళ్లు, వాటి లక్షణాలు, నివారణ చర్యలు కూడా సులువుగా తెలుసుకోవచ్చు. వ్యవసాయ శాఖ అమలు పరుస్తున్న పథకాలు, రాయితీలు, కొత్తగా చేపట్టే పథకాల సమాచారం ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటుంది.

మద్దతు ధరకు నా పంట

మద్దతు ధరల వివరాలు, ఏయే పంటకు ఏ పురుగు మందులు పిచికారి చేయాలి, ధరల మార్పు, ఎరువుల డీలర్ల సమాచారం, మట్టి పరీక్ష ప్రయోగ శాలలు, పంటల బీమా, వ్యవసాయ పరికరాలు, శీతల గిడ్డంగుల వివరాలు అందుబాటులో ఉంటాయి. వాతావరణ సమాచారం తెలుసుకోవటంతో పాటు రానున్న ఐదురోజుల్లో పరిస్థితులు ఎలా ఉంటాయో ముందుగానే తెలుస్తుంది. యాప్‌ను ప్రారంభించగానే ఫోన్ తెరపై వివరాలతో ఆప్షన్లు కనిపిస్తాయి. ఫోన్ నెంబరు, ఈ మెయిల్ ఐడీని జత పరచటం ద్వారా యాప్ లోని అప్‌డేట్ అయ్యే సమాచారం వివరాలు త్వరగా తెలుసుకునే వీలుంటుంది.

సాంకేతికతతో మరిన్ని సమస్యలకు పరిష్కారం

ఏడీఏ సుదర్శనరాజు

సాంకేతికత పరిజ్ఞానంతో క్షేత్రస్థాయిలో సమాచారాన్ని నిపుణులకు అందించటంతో పాటు శాఖా పరంగా విశ్లేషించేందుకు యాప్‌లు ఉపయోగపడుతున్నాయి. యాప్‌ల ద్వారా అర్హులైన రైతులకు రాయితీ విత్తనాలు, ఎరువుల పంపిణీలో దుర్వినియోగం తగ్గించేందుకు వీలవుతుంది. సాంకేతికతను మారుతున్న కాలానుగుణంగా అందిపుచ్చుకుంటే సాగులో ఇబ్బందులను అధికమించవచ్చు.

తరలిపోతున్న అటవీ సంపద

- అక్రమార్కులకు అడ్డేది
- జామాయిల్, కలప అక్రమ రవాణా

కనిగిరి : అటవీ సంపదను అడ్డంగా కొల్లగొడుతున్నారు. అడవులు అంతరించిపోతున్నాయని కోట్లాది రూపాయల వ్యయంతో రిజర్వు ఫారెస్ట్ అడవులలో మొక్కలను పెంచుతున్నారు. అవి అక్రమార్కుల పాలవుతున్నాయి. అటవీ ప్రాంతంలో అధికారుల నిఘా కొరవడటం, కొందరు అక్రమార్కులకు ఊతం ఇస్తుండటంతో చేతికి వచ్చిన జామాయిల్ కర్ర నరుక్కుపోతున్నారు. అంతరించిపోతున్న అడవుల్లో మొక్కల పెంపకానికి ప్రభుత్వం ఏటా కోట్లాది రూపాయలు కేటాయిస్తుంది. అడవుల్లో జామాయిల్, నేరేడు, వేప, సింధూర, దిరిసనం తదితర మొక్కలు నాటి చెట్లు అయ్యేంత వరకు పెంచుతుంటారు. ఈ మొక్కల పెంపకం గత దశాబ్ధకాలంగా జరుగుతుంది. కనిగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల రిజర్వు ఫారెస్ట్ భూముల్లో 5 వేల ఎకరా ల దాకా మొక్కల పెంపకం జరిగింది. వీటిలో రెగ్యులర్ అటవీ శాఖతో పాటు సామాజిక అడవీశాఖ కొంత ఏరియాలోనూ చెట్లు పెంచారు. జామాయిల్ చెట్లు ప్రతి ఆరేళ్లకు వేలం ద్వారా విక్రయించి వచ్చిన సొమ్మును ప్రభుత్వానికి జమచేయాల్సి వస్తుంది. దీని జామాయిల్ మడులకు పిలకలు వస్తుంటాయి.

అక్రమార్కుల పాలవుతున్న జామాయిల్ తోటలు

రిజర్వు ఫారెస్ట్ భూముల్లో ఉన్న జామాయిల్ తోటలు అక్రమార్కుల పరమవుతున్నాయి. కనిగిరి, హనుమంతునిపాడు, పీసీపల్లి, పామూరు, వెలిగండ్ల మండలాల్లోని హాజిపురం, గుడిపాటిపల్లి, నర్రమారెళ్ళ, గుంటుపల్లి, బోడవాడ, కోడిగుంపల, పెద ఇర్లపాడు, పీసీపల్లి తదితర గ్రామాల పరిధిలోని రిజర్వు ఫారెస్ట్‌లో జామాయిల్ తోటలు సాగుచేశారు. వీటిని అటవీ బీట్ సిబ్బంది పరిరక్షించాల్సి ఉంది. అయితే ఆ పరిస్థితి లేదు. బాగా సైజుకు వచ్చిన జామాయిల్ చెట్లను ఇష్టారీతిన కొట్టి తరలిస్తున్నారు. జామాయిల్ తోటలు పెంపకం మొదలు కర్ర కొట్టి వేలం విక్రయించే వరకు పారదర్శకంగా వేలం ద్వారా జరగాలి.





నరికిన జామాయిల్ చెట్టు

అయితే ఆ పరిస్థితి కనిపించడం లేదు. ఎవరికి అవసరమైన వారు అక్కడ జామాయిల్ కలపను నరికించి సొమ్ము చేసుకుంటున్నారు. అటవీ అధికారులు జామాయిల్ తోపులను పరిరక్షించాల్సి ఉంది.

మెరుగుపడని వైద్యం

- సరిపడా లేని వైద్యులు
- ఓపీలు పెరుగుతున్నా రోగులకు ఇక్కట్లు
- చీరాల ఏరియా వైద్యశాలలో దుస్థితి

చీరాల : ఏరియా వైద్యశాల వైద్యుల కొరతతో వైద్యసేవలు మెరుగుపడటం లేదు. వైద్యశాల కార్పొరేట్ వైద్యశాలలకు ధీటుగా ఉంది. చీరాలలో ఏ ప్రైవేటు వైద్యశాలలో లేనన్ని వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయి. డయాలసిస్ యూనిట్, సీటీ స్కాన్ లాంటి అత్యాధునిక వైద్యసేవలు రోగులకు ఉచితంగా అందుతున్నాయి. వైద్యశాలలో ఉన్న వనరులు, వసతులకు సంబంధించి ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ తరచూ పర్యవేక్షిస్తున్నారు. వైద్యశాల అడ్వయిజరీ కమిటీ ఛైర్మన్ మువ్వల వెంకట రమణారావు కమిటీ సమావేశాల్లో సేవలకు సంబంధించి ప్రత్యేకంగా రోగులకు జవాబుదారీగా ఉండాలని సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో గతంలో ఏరియా వైద్యశాల అంటే ఉన్న అపప్రద కొంతమేర తొలగింది. దీంతో ఆసుపత్రికి వైద్యసేవల కోసం వచ్చే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. అన్ని వసతులు, వనరులు ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో వైద్యులు లేకపోవటంతో రోగులు కొంతమేర ఇబ్బంది పడుతున్నారు. రోగులతో పాటు వారి సహాయకులకు కూడా ఇబ్బంది తప్పటం లేదు. గతంలో ఏరియా వైద్యశాల ఓపీ రోజుకు 400 మించకుండా ఉండేది. అయితే ప్రస్తుతం ఓపీ సంఖ్య సుమారు 600కు చేరింది. అయితే రోగులకు వైద్యసేవలు అందించేందుకు వైద్యుల పోస్టులు కొన్ని ఖాళీగా ఉండటంతో ఆ భారం కూడా ఉన్న వైద్యులపై పడుతోంది. వైద్యశాలకు అనుబంధంగా నాబార్డు నిధులు రూ.8 కోట్లతో నూతన భవన నిర్మాణం, అదనపు వనరులు, వసతులు కల్పించబడ్డాయి. దాన్ని కూడా త్వరలో ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో వైద్యుల పోస్టులను కూడా పూర్తిస్థాయిలో భర్తీ చేస్తే చీరాల, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు వైద్య సేవల కోసం కార్పొరేట్ ఆసుపత్రులకు పరుగులు తీసే పని ఉండదు. అదనపు నిర్మాణాల ప్రారంభం నాటికి వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్న వాటిని భర్తీ చేయాలని కోరుతున్నారు.



ఏరియా వైద్యశాలలో కిక్కిరిసిన రోగులు

తెలియకుండానే పెట్రో మంట

- 40 రోజుల్లో ఒక్కసారీ తగ్గని వైనం
- రూ.4.40 పెరుగుదల

గిద్దలూరు టౌన్ : పెట్రోలు, డీజిల్ ధరలు పెరిగిపోతున్నాయి. అయినా కనీసం తెలియడం లేదు. గతంలో అయితే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడానికి ప్రతి 15 రోజులకొకసారి సమీక్షించే వారు. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరను అనుసరించి ధరల్లో మార్పులు చోటు చేసుకునేవి. ప్రస్తుతం రోజువారీ అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలను అనుసరించి ధరలను పెంచుతున్నారు. దాంతో ప్రజలకు తెలియకుండా ధరల భారం మోపుతున్నారు. పైసా, 2, 3 పైసల చొప్పున పెంచుతూ నెలరోజుల వ్యవధిలో రూ.4.40 ల చొప్పున పెట్రోలు ధర పెంచారు. గతంలో ప్రతి 15 రోజులకొకసారి చమురు సంస్థలు పెట్రోల్ ధరలను సమీక్షించి కొత్త ధరలను ఖరారు చేసేవి. రెండునెలల క్రితం నుంచి రోజువారీ సమీక్షలు చేయాలని నిర్ణయించారు. తొలుత ఇది వినియోగదారులకు అనుకూలంగా అనిపించినా ఒకరోజు ధరలు తగ్గడం చూసి వినియోగదారులు ఊరట చెందినా తరువాత నెలవారీ పరిశీలిస్తే వినియోగదారులపై పెనుభారం పడడంతో ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. గత 40 రోజులుగా ధరల పెరుగుదల తప్ప తరుగుదల లేదు. చమురు కంపెనీలు మాత్రం అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు పెరగడం వల్లనే పెట్రోల్ ధరలు పెరుగుతాయని చెబుతున్నారు. గిద్దలూరు ప్రాంతంలో రోజువారి సవరణల ప్రకారం ధరలు ఒక్కో రోజు ఒక్కో రకంగా ఉంటున్నాయి. జూన్ 16వ తేదీన చివరిసారిగా 15 రోజుల సమీక్ష చేసి ధరలు పెంచారు. తరువాత నుంచి రోజువారి సమీక్ష నిర్వహించి ధరలు పెంచుతున్నారు.



ఇటీవల రోజువారీ సవరణలు పరిశీలిస్తే ధరలు పెరుగుదల తప్ప తగ్గిన రోజులు చాలా తక్కువగా ఉన్నాయి. జూలై 14న మాత్రమే 2 పైసలు తగ్గింది. తరువాత 40 రోజుల పాటు ఒక్క పైసా కూడా తగ్గుదల లేదు. డీజిల్ ధరల్లో మాత్రం హెచ్చుతగ్గులు ఉన్నాయి. కొత్త విధానం వలన రోజువారీ సమీక్షలు నిర్వహించి పెట్రోల్ ధరలు పెంచడం వినియోగదారులపై భారం మోపినట్లు అవుతుంది.


శింగరకొండలో కోతుల బెడద

శింగరకొండలో కోతుల బెడద బాగా పెరిగింది. గతంలో కోతులు ఉన్నా భక్తులు పెట్టే ప్రసాదాలు, పండ్లు మాత్రమే తింటూ ఇబ్బంది పెట్టేవి కావు. ప్రస్తుతం కరువు పరిస్థితుల నేపథ్యంలో పొలాలలో పంటలు లేకపోవటంతో తిండి దొరకని పరిస్థితి నెలకొంది. దాంతో పలు గ్రామాలలో ఉన్న కోతులను తీసుకువచ్చి రాత్రి సమయంలో శింగరకొండ సమీపంలో వదిలి వెళ్తున్నారు. గతంలో వందల సంఖ్యలో ఉన్న కోతులు ఇప్పుడు వేలకు చేరాయి.

- బెంబేలెత్తుతున్న భక్తులు
- గాయపడుతున్న మహిళలు
- కొండముచ్చులను పెంచుతున్న పూజారులు, గోపాలపురం వాసులు

అద్దంకి: శింగరకొండ ఘాట్ రోడ్ల వెంబడి చెట్లపై వేలాడుతూ ద్విచక్ర వాహనాలపై వెళ్లే భక్తులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఇక ప్రసన్నాంజనేయ స్వామి, లక్ష్మీనరశింహ స్వామి దేవాలయాల వద్ద భక్తుల చేతులలో ఉండే సామగ్రిని లాక్కొని వెళుతున్నాయి. అరటి పండ్లు ఉంటే భక్తులపై దాడి చేస్తున్నాయి. ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రతిరోజు ఉదయం ప్రదక్షణలు చేసే భక్తులు పెద్ద సంఖ్యలో ఉంటారు. ఆ సమయంలో కోతులు గుంపులు గుంపులుగా వచ్చి దాడి చేస్తున్నాయి. ప్రతిరోజు ఒకరిద్దరిపై దాడి చేసి గాయపరుస్తుండటంతో వైద్యశాలలకు వెళ్లి చికిత్సలు పొందుతున్నారు. ఇక మహిళా భక్తులపై కోతుల దాడి మరింత ఎక్కువగా ఉంటుండటంతో భయపడి పోతున్నారు. చేతులలో ఉన్న కవర్లతో పాటు పర్సులను కూడా లాక్కొని వెళ్లి ఎక్కడెక్కడో పడ వేస్తున్నాయి. దీంతో వాటిని వెతుక్కోవటం ఓ పెద్ద పనిగా మారుతుంది. క్యూలైన్‌లో వెళ్లే భక్తులను కూడా భయాందోళనకు గురి చేస్తున్నాయి. కొన్నిసార్లు దేవాలయ సిబ్బందిపై కూడా దాడి చేస్తున్నాయి.

శింగరకొండ సమీపంలో ఉన్న గోపాలపురం, శింగరకొండపాలెం, చక్రాయపాలెం



చెట్లకు వేలాడుతున్న కోతులు

గ్రామాల లో కూడా కోతుల బెడద ఎక్కువగా ఉంటుంది. సాధారణంగా ఆయా పొలాలలో పంటలు ఉంటే కడుపు నిండా తిని నిద్రపోవటానికి మాత్రమే శింగరకొండకు వస్తాయి. ఏవో వృద్ధ కోతులు మాత్రమే అక్కడ ఉండి భక్తులు ఇచ్చే పండ్లు తింటుంటాయి. కానీ, రెండేళ్ల కరువు పరిస్థితులతో పంటలు కూడా సరిగ్గా లేక పోవటంతో కోతులకు కూడా సరైన ఆహారం దొరకని పిరిస్థితి నెలకొంది. దీంతో శింగరకొండకు వచ్చే భక్తుల వద్ద పండ్ల కోసం దాడి చేస్తున్నాయి. శనివారం కొత్తరెడ్డిపాలెంకు చెందిన మహిళ లక్ష్మీ



పూజారి ఇంటి ముందు పెంచుతున్న కొండముచ్చు

ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రదక్షణలు చేస్తుండగా కోతులు దాడి చేసి పూజా సామగ్రి లాక్కొని వెళ్లటంతో పాటు కొరకటంతో కాలికి గాయమైంది. కోతుల బెడద తట్టుకోలేక గోపాలపురంలో రెండు కొండముచ్చులను పెంచుతున్నారు.

శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో పూజారిగా పనిచేస్తున్న చదలవాడ శ్రీనివాసకుమార్ ఇంట్లో వస్తువులను కోతులు చిందరవందర చేస్తుండటంతో రెండునెలల క్రితం కోవూరు వద్ద రూ.8 వేలతో కొండముచ్చును కొనుగోలు చేసి తీసుకు వచ్చి పెంచుతున్నారు. ఇదే విధంగా శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి, లక్ష్మీనరశింహస్వామి దేవాలయాల వద్ద కూడా నాలుగైదు కొండముచ్చులను పెంచితే మినహా కోతుల బెడద తగ్గదని భక్తులు అభిప్రాయపడుతున్నారు.

కొండముచ్చును పెంచుకుంటున్నాం

చదలవాడ శ్రీనివాసకుమార్, పూజారి

శింగరకొండలో కోతుల బెడద ఎక్కువగా ఉంది. దేవాలయం వద్ద భక్తులపై దాడి కూడా చేస్తున్నాయి. ఇంట్లో వస్తువులను కూడా చిందరవందర చేస్తున్నాయి. కోతుల బెడద తట్టుకోలేక కొవ్వూరు నుంచి రూ.8 వేలకు రెండు నెలల క్రితం కొండ ముచ్చును తీసుకువచ్చి పెంచుతున్నాం. కొండ ముచ్చు ఉండటంతో కోతులు రావటం లేదు. కోతులను తరలించేందుకు చర్యలు చేపట్టాలి.



దేవాలయంలో ప్రదక్షణలు చేయాలంటే భయం

లక్ష్మి, భక్తురాలు, కొత్తరెడ్డిపాలెం, అద్దంకి

శింగరకొండ దేవాలయంలో ప్రదక్షణలు చేయాలంటే కోతులతో భయమేస్తుంది. పైన పడి గాయపరుస్తున్నాయి. పూజా సామగ్రి లాక్కొని వెళ్లటంతో పాటు పైన పడి దాడి చేయటంతో కాలికి గాయాలయ్యాయి. క్యూ లైన్‌లలో వెళ్లే భక్తులపైన కూడా దాడి చేస్తుండటంతో భయపడుతున్నారు. ఇటీవల కాలంలో కోతుల సంఖ్య బాగా పెరిగింది. భక్తులకు కోతుల బెడద లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలి.



ఒంగోలు తహసీల్దార్ కార్యాలయానికి విద్యుత్ కట్

ఒంగోలు రూరల్ : ఒంగోలు మండల తహసీల్దార్ కార్యాలయానికి సోమవారం ఉదయం విద్యుత్‌శాఖ అధికారులు విద్యుత్ నిలిపేశారు. విద్యుత్ బిల్లులు సుమారు 9.50 లక్షలు రూపాయలు చెల్లించాల్సి ఉంది. సోమవారం విద్యుత్ నిలిపేయడంతో తహసీల్దార్ కార్యాలయంలో పనిచేసే ఆన్‌లైన్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

టీడీపీ సంబరాలు

- టీడీపీ కార్యాలయం వద్ద బాణసంచా
- వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు కలెక్టరేట్ : నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానంద రెడ్డి ఘన విజయం సాధించడంతో ఒంగోలులో సంబరాలు అంబరాన్నంటాయి. సోమవారం మధ్యాహ్నం ఆ పార్టీ స్థానిక కార్యాలయం వద్ద టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ముందుగా భారీ బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. మహిళా కార్యకర్తలు ఆనందంతో నృత్యాలు చేశారు. టీడీపీ నగర కమిటీ అధ్యక్షుడు కఠారి నాగేశ్వరరావు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో టీడీపీ నాయకులు దాయినేని ధర్మ, ఎస్కే సైదా, పెళ్లూరు చిన్న వెంకటేశ్వర్లు, టి. అరుణ, ఆర్ల వెంకటరత్నం, నాళం నరసమ్మ, ఎల్.టి. భవాని, కుసుమకుమారి, ఆరిగ శైలజ, కమ్మ వెంకటేశ్వర్లు, కపిల్‌బాషా, బి. మురళీ, ఎన్. కుమార్, కొల్లిపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ భవన్ వద్ద ఆనందంగా విక్టరీ గుర్తు చూపిస్తున్న దామచర్ల, టీడీపీ నేతలు

గద్దలగుంటలో ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించిన దామచర్ల



ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న దామచర్ల, శిద్దా వెంకటేశ్వరరావు

ఒంగోలు కలెక్టరేట్ : రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గద్దలగుంటలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ సుజల మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ప్రారంభించారు. గద్దలగుంటలో సోమవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో ఆయన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించగా, ఎస్సీ పెళ్లి విడిది గృహాన్ని ప్రముఖ పారిశ్రామికవేత్త శిద్దా వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా శిద్దా వెంకటేశ్వరరావును ఘనంగా సత్కరించారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు గొర్రెపాటి రాజేంద్రరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, చార్టర్డ్ అధ్యక్షుడు బత్తినేని తిరుపతిస్వామి, టీడీపీ నాయకులు కోటా రాంబాబు, ఏరియా మెంబర్‌షిప్ చైర్మన్ బండారు లక్ష్మీనారాయణరావు, రోటరీ క్లబ్ కార్యదర్శి మేనికొండ మాధవరావు పాల్గొన్నారు.

కోర్టు కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- సమగ్ర నివేదికలు రూపొందించాలి
- సెక్షన్ సూపరింటెండెంట్లను ఆదేశించిన డీఆర్వో

ఒంగోలు కలెక్టరేట్ : కోర్టు కేసులు, లోకాయుక్తా, మానవహక్కుల సంస్థ(హెచ్‌ఆర్‌సీ) కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ ఎన్. ప్రభాకర్‌రెడ్డి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని జేసీ ఛాంబర్‌లో కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లతో సోమవారం రాత్రి జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కోర్టు కేసుల విషయంలో ఆయా సెక్షన్ల సూపరింటెండెంట్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఆయా కేసులపై సమగ్ర నివేదిక రూపొందించి కోర్టుకు సంబంధిత అధికారులు హాజరయ్యేలా సెక్షన్ సూపరింటెండెంట్లు పర్యవేక్షించాలని సూచించారు. అందుకు సంబంధించి వివరాలు కూడా అందుబాటులో ఉంచుకొని సంబంధిత శాఖల అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం ఇచ్చే విధంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. మరో వైపు మీకోసం కార్యక్రమంలో వచ్చే అర్జీలపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, వాటిపై కూడా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చెప్పారు. సమావేశంలో కలెక్టరేట్ ఏవో రాజ్యలక్ష్మి, సెక్షన్ సూపరింటెండెంట్లు బాలసుబ్రహ్మణ్యం, రాంప్రసాద్, ప్రసాద్, నాగలక్ష్మి, సీతారత్నం, గ్రీవెన్స్‌సెల్ సూపరింటెండెంట్ మధు తదితరులు పాల్గొన్నారు.

రైతుల అర్జీలను వెంటనే పరిష్కరించాలి

ఒంగోలు రూరల్ : రైతుల భూములు సర్వే నెంబరు ఆన్‌లైన్ చేయడం పట్టాదారు పాసుపుస్తకాలు దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని తహసీల్దార్ కె. వి.శశికుమార్ ఆదేశించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన వీఆర్వోల సమావేశంలో ఆయన మాట్లాడారు. గృహనిర్మాణాలు చేసుకొనే పేదల స్థలాలకు వెంటనే పొజిషన్ పత్రాలు ఇవ్వాలన్నారు. కుల, కుటుంబ ధ్రువీకరణ పత్రాలు ఏరోజుకారోజు పూర్తి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో డీటీ శివకుమార్, ఆర్ఐ అశోక్, వీఆర్వోలు పాల్గొన్నారు. ప్రతి శనివారం వీఆర్వోలు ఆయా గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి వచ్చే అర్జీలను సేకరించి పరిష్కరించాలని ఆదేశించారు.



వీఆర్వోలతో మాట్లాడుతున్న తహసీల్దార్ శశికుమార్

31న ప్రభుత్వ ఐటీఐలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

ఒంగోలు విద్య : స్థానిక ప్రభుత్వ బాలుర ఐటీఐలో ఈనెల 31వ తేదీన ఐటీఐ ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, మోటారు మెకానిక్, డీజిల్ మెకానిక్ పాసైన అభ్యర్థులకు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ఎం.వి. నాగేశ్వరరావు తెలిపారు. ఐటీఐలో వివిధ ట్రేడ్లలో పాసై 18 నుంచి 22 ఏళ్ల వయస్సున్న ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, మోటార్, డీజిల్ మెకానిక్‌లో పాసైన అభ్యర్థులకు తోషిబా ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్స్ సిస్టమ్స్ ప్రైవేటు లిమిటెడ్, రుద్రవరం, పటాన్ చెరువు మండలం, మెదక్ జిల్లా వారు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. కేవలం ఐటీఐ ఫిట్టర్లకు అద్దంకి మండలం కుంకుపాడులోని కల్లం స్పిన్నింగ్ మిల్లు వారు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని నాగేశ్వరరావు తెలిపారు. అర్హులైన, ఆసక్తిగల అభ్యర్థులు తమ విద్యార్హతలు పదో తరగతి, ఐటీఐ సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డు జిరాక్స్, 6 పాస్‌పోర్టు సైజు ఫొటోలు, బ్యాంకు అకౌంట్ పాస్‌బుక్ జిరాక్స్‌కాపీలతో 31న ఉదయం 11.30 గంటలకు ప్రభుత్వ బాలుర ఐటీఐలో హాజరు కావాలని నాగేశ్వరరావు కోరారు.

ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి

ఒంగోలు నగరం : ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జాలా అంజయ్య పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సుందరయ్య భవన్‌లో విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభ జరిగింది. సభలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఉద్యమ అమర వీరులు రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామి చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. డీవైఎఫ్ఐ నాయకులు వి.బాలకోటయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, జిల్లా నాయకులు పి.వి. శేషయ్య, కంకణాల ఆంజనేయులు, జి.రమేష్, బి.రఘురామ్, సుధాకర్, వినోద్, నర్సయ్య, సునీల్, అమీర్, రామారావు పాల్గొన్నారు.

సినిమా గైడ్

థియేటర్	సినిమా
సత్యం	అర్జున్‌రెడ్డి
రత్నమహల్	ఆనందోబ్రహ్మ
గోపి	జయజానకి నాయక
సాయిసరోజ్	లై
తులసీరాం	ఫిదా
జయరాం	నక్షత్రం

గోరంట్ల సినిమాస్ స్క్రీన్లలో----
గౌతమ్‌నంద, ఆనబెలి, నేనే రాజు నేనేమంత్రి, ఆనందోబ్రహ్మ, అర్జున్‌రెడ్డి

నగరంలో ఈ వారం

నేటి నుంచి ఎంపీఈవోలకు శిక్షణ

ఒంగోలు వ్యవసాయం : ఒంగోలు రెవెన్యూ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న వ్యవసాయశాఖ ఎంపీఈవోలకు ఈ నెల 29వ తేదీ నుంచి మూడు రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు ఒంగోలు సబ్‌డివిజన్ సహాయ సంచాలకులు వి.సుబాషిణి తెలిపారు. తొలి రెండు రోజుల పాటు స్థానిక డీఆర్‌డీఏ వెలుగు కార్యాలయ ఆవరణలో శిక్షణ ఇస్తారని, 31వ తేదీ లాం ఫాం రీసెర్చి సెంటర్, అమరావతిలోని బయోలాజికల్ ల్యాబ్‌లో శిక్షణ ఇస్తారని వివరించారు.

30న సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ రాక

ఒంగోలు కలెక్టరేట్ : సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ ఎం. శ్రీధర్ ఆచార్యులు ఈనెల 30న ఒంగోలు రానున్నారు. 30వ తేదీ ఉదయం 8.30గంటలకు విజయవాడలో బయలుదేరి 10.30గంటలకు ఒంగోలు చేరుకుంటారు. స్థానిక రంగాభవన్‌లో జరిగే సమాచార హక్కు చట్టం సమావేశంలో ఆయన పాల్గొంటారు. సాయంత్రం నాలుగు గంటలకు తిరిగి విజయవాడ బయలు దేరి వెళ్తారు.

31న పర్యావరణ హిత సైకత గణపతి జలనిమజ్జన

ఒంగోలు కలెక్టరేట్ : స్థానిక అంజయ్యరోడ్డులోని ఉగ్గలగుంటలో నిర్మించిన పర్యావరణ హితపై సైకతశయన గణపతి నిమజ్జన కార్యక్రమం ఈనెల 31వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు నిర్వహిస్తున్నట్లు వలంటీర్ ఎన్విరాన్‌మెంట ఆర్గనైజేషన్ చైర్మన్ జి. వీరభద్రాచారి తెలిపారు. స్థానిక ఉగ్గలగుంటలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పర్యావరణ హితంగా ప్రజలలో అవగాహన కల్పించడం కోసం ఏర్పాటు చేసిన ఈ సైకత గణపతిని యథాస్థానంలో జల నిమజ్జనం ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, ఎమ్మెల్సీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, జిల్లా కలెక్టర్ వాడరేవు వినయ్‌చంద్, జిల్లా జడ్జి, జేసీ తదితరులు పాల్గొంటారని తెలిపారు. నాయకులు మద్దులూరి శ్రీనివాసులు, పిల్లుట్ల సుధాకర్, కె. ఈశ్వరయ్య, సిహెచ్. సుబ్బారావు పాల్గొన్నారు.

డేరాబాబా అరెస్టు ఒక గుణపాఠం

ఒంగోలు కలెక్టరేట్ : హర్యానాలో డేరాబాబాగా పేరొందిన గుర్మీత్‌సింగ్‌కు సీబీఐ కోర్టు పదేళ్ల జైలు శిక్ష విధించడం మిగిలిన బాబాలకు గుణపాఠం కావాలని ఏపీ హేతువాద సంఘం అధ్యక్షుడు నార్నే వెంకటసుబ్బయ్య, ఎస్.వి. రంగారెడ్డి, తిరుపతి, చంద్రశేఖర్‌లు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

పేద బ్రహ్మణులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

అద్దంకిటౌన్ : పట్టణంలో ఉన్న పేద బ్రాహ్మణులకు స్థలాలు ఇచ్చి, ఇళ్ల నిర్మాణాలకు ప్రోత్సాహకాలు మంజూరు చేయాలని ఏపీ బ్రాహ్మణ సేవా సంఘ సమైఖ్య సభ్యులు కోరారు. ఈ మేరకు సోమవారం నగర పంచాయతీ కమిషనర్ డీవీఎస్ నారాయణరావును కలిసి, వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘ సమైఖ్య రాష్ట్ర కార్యదర్శి టంగుటూరి ప్రకాశం, బ్రాహ్మణ చైతన్య వేదిక అధ్యక్షుడు పుట్టంరాజు చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

గుండ్లకమ్మ బ్రిడ్జిపై ట్రాఫిక్ ఇక్కట్లు

తరచూ నిలిచిపోతున్న వాహనాలు

మరమ్మతు పనులే కారణం

అద్దంకి : అద్దంకి సమీపంలోని గుండ్లకమ్మ బ్రిడ్జి మరమ్మతులు మందకొడిగా సాగుతుండటంతో వాహనాల రాకపోకల కు ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికే రెయిలింగ్ పనులు పూర్తి కాగా, బ్రిడ్జి శ్లాబ్ మరమ్మతులు చేస్తున్నారు. పనులు వేగవంతంగా చేయకుండా ఆలస్యంగా జరుగుతున్నాయి. దీనికి తో డు బ్రిడ్జిపై సింగిల్ వే లో ట్రాఫిక్ వెళ్లే విధంగా మార్గం ఉంచి మిగిలిన భాగంలో పనులు నిర్వహిస్తున్నారు. అయితే సింగిల్ వేలో వాహనాల రాకపోకలకు అవకాశం కల్పించినా క్రమబద్ధీకరణకు ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించలేదు. దీంతో రెండు వైపుల నుంచి వాహనాలు బ్రిడ్జిపైకి ప్రవేశిస్తుండటంతో తరచూ ట్రాఫిక్ ఏర్పడుతుంది. ఈ క్రమంలోనే సోమవారం ఉదయం 11 గంటల సమయంలో బ్రిడ్జిపై మరమ్మతులు జరుగుతున్న సమయంలో రెండు వైపులా వాహనాలు పెద్ద సంఖ్యలో బ్రిడ్జిపై నిలిచి పోయాయి. దీంతో సుమారు గంట పాటు ట్రాఫిక్ ఏ ర్పడింది. మరమ్మతు పనులు చేసే కాంట్రాక్టర్, సిబ్బంది ట్రా ఫిక్ గురించి పట్టించుకోక పోగా కనీసం పోలీసులకు కూడా స మాచారం ఇవ్వలేదు.

అదే సమయంలో ఎస్సై సుబ్బరాజు, నగరపంచాయతీ కమిషనర్ నారాయణరావు తమ సిబ్బందితో గుండ్లకమ్మ నదిలో వినాయక నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలనకు వెళ్తుండగా ట్రాఫిక్ నిలిచిపోయిన విషయాన్ని గుర్తించారు. వెంటనే సుమారు 20 నిమిషాల పాటు అక్కడే ఉండి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.





గుండ్లకమ్మ బ్రిడ్జిపై రెండు వరుసల్లో నిలిచిన వాహనాలు

పంటల వివరాలను నమోదు చేయించుకోవాలి

ఏవో ప్రసాదరావు

మేదరమెట్ల : రైతులందరూ పంటలవివరాలను ఈ క్రాప్ బుకింగ్ విధానంలో నమోదు చేయించుకోవాలని ఏవో ప్రసాదరావు తెలిపారు. సోమవారం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతులకు భూసార కార్డులు పరిశీలించి, ఉచితంగా బోరాన్, జిప్సమ్, జింక్ పంపిణీ చేశారు. వ్యవసాయ యంత్ర పరికరాలు అవసరమైన వారు తమ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఈవో శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర నూర్‌బాషా దూదేకుల యువజన

కోశాధికారిగా అహ్మద్

అద్దంకిటౌన్ : విజయవాడ ప్రెస్ క్లబ్‌లో ఆదివారం జరిగిన రాష్ట్ర నూర్‌బాషా దూదేకుల యువజన సమావేశంలో నూతన కమిటీ ఎన్నుకున్నారు. యువజన గౌరవ అధ్యక్షుడు షేక్ చాన్ బాషా అధ్యక్షతన జరిగిన సమావేశంలో అద్దంకికి చెందిన షేక్ షకీర్ అహ్మద్‌ను రాష్ట్రా నూర్‌బాషా యువజన కోశాధికారిగా నియమించారు. తన ఎంపికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డీపీ మస్తాన్, ఎన్ఎస్ మౌలాలి ఇతర జిల్లా నాయకులకు అహ్మద్ సోమవారం ఒక ప్రకటనతో కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

వెంకటేశ్వర్లుకు నివాళులు

మేదరమెట్ల : మండలంలోని అనమనమూరులో అనారోగ్యంతో మృతి చెందిన టీడీపీ కార్యకర్త బొడ్డు వెంకటేశ్వర్లుకు ఆ పార్టీ నాయకుడు కరణం వెంకటేష్ సోమవారం నిశాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సర్పంచ్ జంపు హరిబాబు, నాయకులు జంపు ఆదిశేషు, నాగేశ్వరరావు, పాల్గొన్నారు

నేడు రుణాలకు ఇంటర్వ్యూలు

పంగులూరు : ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. 337 దరఖాస్తుదారులు హాజరయ్యారు. కార్యక్రమంలో పంగులూరు, చందలూరు, ముప్పవరం గ్రామాల్లో గల ఎస్‌బీఐ, ఏపీజీబీ సిండికేట్ బ్యాంక్‌లకు చెందిన అధికారులు, జన్మభూమి కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా గణపతి ఉత్సవాలు



చందలూరులో గణనాథుడు

పంగులూరు : మండలంలోని పలు గ్రామాల్లో గణపతి ఉత్సవాలు సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. చలువ పందిళ్ల వద్ద విద్యుత్ వెలుగుల్లో వైభవోపేతంగా అలంకరించిన గణనాథుని విగ్రహాలకు భక్తులు ప్రత్యే క పూజలు నిర్వహించారు. చందలూరు, పంగులూరు, జనకవరం పరిసర గ్రామాల్లో సోమవారం రాత్రి భజన కార్య క్రమాలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు.

కాటాలను సరిచేయించుకోవాలి

అద్దంకి : ప్రతీ సంవత్సరం రేషన్ షాపుల డీలర్లు తప్పకుండా ఎలక్ట్రానిక్ కాటాల ను సరిచేయించుకోవాలని తూనికలు, కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ కేవీఎస్ రామకృష్ణ అ న్నారు. మండలంలోని 54 రేషన్ షాపులకు సంబంధించి సోమవారం స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో ఎలక్ట్రానిక్ కాటాలను స రిచూశారు. తూకాల్లో తేడాలు ఉంటే తనిఖీల సమయంలో కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు.



కాటాలను సరిచూస్తున్న ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

● ఏపీజీబీ ఆర్‌ఎం ప్రతాప్‌రెడ్డి

మేదరమెట్ల : రైతులు, విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రత్యేక రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీజీబీ ఆర్‌ఎం పీవీ ప్రతాప్ రెడ్డి సూచించారు. సోమవారం పమిడిపాడులో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జాగర్లమూడి రాఘవరావు, కొరిశపాడు మండల పరిషత్ అధ్యక్షురాలు రావి ప్రభావతి, సర్పంచ్ రావి శ్రీధర్, బ్యాంక్ భవన యజమాని రావినూతల రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ 1985లో పమిడిపాడులో అప్పటి పిణాకిని గ్రామీణ బ్యాంక్‌ను ప్రారంభించినట్టు చెప్పారు. ఎటువంటి తనఖా లేకుండా మెరిట్ విద్యార్థులు రూ. 5 లక్షల రుణం పొందవచ్చన్నారు. బ్యాంక్ పరిధిలోని 650 మంది రైతులకు రూ. 9 కోట్ల వ్యవసాయ రుణాలు, 275 పొదుపు గ్రూపులకు రూ. 7 కోట్ల రుణాలను ఇస్తున్నట్లు తెలిపారు. ఉన్నత విద్య కోసం విద్యార్థులకు తనఖాతో రూ. 10 లక్షల రుణం మంజూరు చేస్తామని, విదేశాల్లో చదువుకునే వారికి రూ. 20 లక్షల వరకు అందజేస్తామని వివరించారు. కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ శ్రీనివాసరావు, నాగులుప్పలపాడు బ్రాంచి మేనేజర్ బసవేశ్వరరావు, గ్రామ పెద్దలు బైసాని వెంకటేశ్వరరావు, జాగర్లమూడి జయకృష్ణ, కరణంగారి సుబ్బయ్య, వి క్రం కృపా నాగేశ్వరరావు, జాగర్లమూడి జాలయ్య, తదితరులు పాల్గొన్నారు.



పమిడిపాడులో ఏపీజీబీ నూతన కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఆర్‌ఎం ప్రతాప్‌రెడ్డి

ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి

● మున్సిపల్ కమిషనర్ నారాయణరావు



నాగేశ్వరరావును సన్మానిస్తున్న కమిషనర్ తదితరులు

అద్దంకిటౌన్ : ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని మున్సిపల్ కమిషనర్ డీవీఎస్ నారాయణరావు అన్నారు. సోమవారం స్థానిక గీత మందిర్‌లో శ్రీ దాస భారతీయ జానపద కళాక్షేత్రం, దాస సాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చెన్నుపల్లి నాగేశ్వరరావుకు సన్మాన కార్యక్రమం విద్వాన్ జ్యోతి చంద్రమౌళి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా కమిషనర్ నారాయణ రావు, హిందు ధర్మ ప్రచార పరిషత్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ రావినూతల రామకృష్ణ తదితరులు హాజరై నాగేశ్వరావు సేవలను కొనియాడారు. 14 సంవత్సరాలుగా వివిధ సంస్థల ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురి చేతుల మీదగా సత్కారాలు అందుకున్న నాగేశ్వరరావు అందరికీ ఆదర్శమని వక్తలు పేర్కొన్నారు. ప్రకాశం, గుంటూరు జిల్లాలతో పాటు వివిధ ప్రాంతాల్లో 40 కోలాట బృందాలను ఏర్పాటు చేశారని, వివిధ రాష్టాల్లో 400 ప్రదర్శనలు ఇచ్చారని వివరించారు. వీరవల్లి రుద్రయ్య, రోటరీ అధ్యక్షురాలు నర్రా శ్రీలక్ష్మి, ధర్మ ప్రచార పరిషత్ కార్యవర్గ సభ్యులు, దానయ్య, వీరాంజనేయులు, వివిధ సేవా సంస్థల సభ్యులు, కోలాట బృందాల సభ్యులు నాగేశ్వరరావును శాలువ, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.

రుణాలతో ఆర్థికంగా ఎదగాలి

● మున్సిపల్ చైర్‌పర్సన్ దయామణి

అద్దంకిటౌన్ : ప్రభుత్వం ఎస్సీల అభివృద్ధికి అందించే కార్పొరేషన్ రుణాలను సద్వినియోగ పర్చుకుని ఆర్థికంగా ఎదగాలని నగర పంచాయతీ చైర్‌పర్సన్ పరిమి దయామణి సూచించారు. సోమవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారికి బ్యాంక్ అధికారుల సమక్షంలో ఎంపిక జరిగింది. మండలానికి ఎస్సీలకు సంబంధించి 127 యూనిట్లు మంజూరు కాగా 348 మంది దరఖాస్తు చేసుకున్నారని, వారిలో 231 మంది ఇంటర్వ్యూలకు హాజరైనట్టు కమిషనర్ నారాయణరావు ఈ సందర్భంగా తెలిపారు.

ఇంటర్వ్యూలు జరుగుతున్న దృశ్యం →



సినిమాలు

అద్దంకి

కళామందిర్ - జయ జానికీ నాయక
శ్రీరామ - అర్జున్‌రెడ్డి
వీఎన్ఎస్ - వివేకం
మినీవిఎన్ఎస్ - నేనేరాజు-నేనేమంత్రి

మేదరమెట్ల

నారాయణ చిత్రాలయ - ఆనందో బ్రహ్మ

నిమజ్జనంలో వ్యక్తిపై కత్తితో దాడి

చీరాల టౌన్ : వినాయకనిమజ్జనం సందర్భంగా పాతకక్ష్యల నేపథ్యంలో ఒక వ్యక్తిపై ముగ్గురు దాడి చేసి గాయపరిచిన సంఘటన చీరాల సమీపంలోని వడ్డె సంఘంలో ఆదివారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వడ్డె సంఘానికి చెందిన కట్టా కుమార్‌తో అదే ప్రాంతానికి చెందిన ఇండ్ల జెస్సీ, దేవరపల్లి ఎఫ్రా, బడుగు కృపారావులకు పాత గొడవలున్నాయి. ఆదివారం రాత్రి నిమజ్జనం సందర్భంగా పాత వివాదాలను మనసులో పెట్టుకుని నిందితులు ముగ్గురు కత్తి, రాళ్ళు, కర్రతో దాడి చేసి గాయపరిచారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్సై పున్నారావు సోమవారం కేసు నమోదు చేశారు.

సీసీ రోడ్లకు నోచుకోని వీధులు

మేజర్ పంచాయతీ ఈపూరుపాలెంలో అభివృద్ధి అంతంతమాత్రం

దృష్టిపెట్టని అధికారులు, ప్రజాప్రతినిధులు



ఈపూరుపాలెం సెంటర్ సమీపంలో ఓ రహదారి



స్ట్రయిట్‌కట్ సమీపంలో ఓ వీధి

చీరాల టౌన్ : మండలంలోని ఈపూరుపాలెం మేజర్ పంచాయతీలో నేటికీ కొన్ని వీధుల్లో రహదారులు అభివృద్ధికి నోచుకోలేదు. దీంతో వర్షాకాలంలో బురదమయమై రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. అతి పెద్ద పంచాయతీగా ఈపురుపాలెం పేరు గడించింది. 15 సంవత్సరాల క్రితమే గ్రామ వీధుల్లో సిమెంట్ రహదారులు నిర్మాణం మొదలు పెట్టి అభివృద్ధి చేస్తున్నారు. కానీ కొన్ని వార్డుల్లో నేటికీ సిమెంట్‌రోడ్లకు నోచుకోని వీధులు 20కిపైగా ఉండటంతో స్థానికుల్లో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సిండికేట్ వీవర్స్‌కాలనీ, స్ట్రయిట్‌కట్ పరిసర ప్రాంతాలు, ఈపూరుపాలెం సెంటర్ సమీపంలో కొన్ని వీధులు, రాయిచెట్టు సమీపంలో కొన్నిచోట్ల నేటికీ సరైన రహదారులు లేక స్థానికులతో పాటు వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే నిధులు సమీకరించి రహదారులను అభివృద్ధి చేయాలని పలువురు కోరుకుంటున్నారు.

ప్రతిపాదనలు సిద్ధం చేశాం

పంచాయతీ పరిధిలో ఇప్పటికీ సిమెంట్ రోడ్లు వేయని వీ. దుల్లో వాటి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. రెండు చోట్ల అయితే ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్నాయి ఎమ్మెల్యే నిధులు, 14వ ఆర్థికసంఘం నిధులతో అన్ని రహదారులను నిర్మిస్తాం. **- బ్రహ్మయ్య, పంచాయతీ కార్యదర్శి**

వర్షాకాలంలో బురదమయం..



మా వీధి వర్షాకాలం వస్తే బురదమయం అవుతోంది. రాకపోకలకు ఎంతో ఇబ్బంది పడుతున్నాం. అధికారులు, ప్రజా ప్రతినిధులు దృష్టి సారించి రహదారులను మెరుగుపరచాలి.

-గంజి యల్లమంద

ఇంటర్వ్యూ

భవిత సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలి



కె.విజయకుమారి, ఫిజియోథెరపిస్ట్, భవిత సెంటర్, చీరాల

ప్రశ్న: మీరు నిర్వహించే కార్యక్రమాలు?

జవాబు: అంగవైకల్యంతో బాధపడుతున్న చిన్నారులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలతో పాటు ఫిజియోథెరఫీ శిక్షణ ఇస్తాం.

ప్ర: బయట ఫిజియోథెరఫీకి భవిత సెంటర్లో ఫిజియోథెరఫీకి వ్యత్యాసం ఏమిటి?

జ: బయట రూ.300 నుంచి రూ. 600 వరకు డబ్బులు వసూలు చేస్తారు. ఇక్కడ ఆ సేవలు ఉచితంగా అందజేస్తాం.

ప్ర: మీరు ఎప్పుడు అందుబాటులో ఉంటారు ?

జ: ప్రతి సోమవారం చీరాల భవిత సెంటర్‌లో అందుబాటులో ఉంటాను?

ప్ర: ప్రజలకు మీరిచ్చే సూచనలు, సలహాలు ?

జ: భవిత్ సెంటర్‌లో ఫిజియోథెరఫీని వినియోగించుకుంటే ఖర్చు ఉండదు. అలాగే ఇంటి సొంతంగా చేసుకోవడానికి శిక్షణ ఇస్తాం.

ప్ర: ప్రజలు మిమ్మల్ని సంప్రదించాలంటే?

జ: కేవలం భవిత సెంటర్లలో పేర్లు నమోదు చేసుకున్న వారికి మాత్రమే శిక్షణ ఇస్తాం. వారికి ఎటువంటి సందేహాలు ఉన్నా మమ్మల్ని నెంబరు 9885333215లో సంప్రదించవచ్చు.

- చీరాల రూరల్

వీఆర్‌వో సురేష్‌ని ఆదర్శంగా తీసుకోవాలి

వేటపాలెం : ఉత్తమ వీఆర్‌వోగా ఆవార్డు అందుకున్న సీహెచ్ సురేష్‌ను ఆదర్శంగా తీసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ మాధవీలత పేర్కొన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ అవార్డు అందుకున్న వీఆర్‌వో సురేష్‌ను రెవెన్యూ సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర వీఆర్‌వో సంఘం నాయకుల సత్యనారాయణ, జిల్లా నాయకులు ఉదయభాస్కర్, సీనియర్ ఆసిస్టెంట్ ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.



సురేష్‌ను సన్మానిస్తున్న రెవెన్యూ సిబ్బంది

నంద్యాల ఉపఎన్నిక ఫలితంపై టీడీపీ శ్రేణుల్లో ఆనందం

- ఎమ్మెల్యే ఆమంచి పర్యటించిన 10 గ్రామాల్లో 800 ఓట్ల మెజార్టీ
- నంద్యాల వచ్చిన ప్రతి ఒక్కరికీ సీబ్రీడ్జ్ రిసార్ట్స్‌లో ఎమ్మెల్యే విందు
- తనతో పాటు నెలరోజులు ఉన్న వారితో త్వరలో గోవా టూర్



ఎమ్మెల్యే ఆమంచికి పూలమాల వేస్తున్న నాయకులు

చీరాల : నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపుపై టీడీపీ శ్రేణుల్లో సర్వత్రా హర్షం వ్యక్తమైంది. సోమవారం ఉదయం నంద్యాలలో ఓట్ల లెక్కింపు ప్రారంభమైన తొలిరౌండ్ ఫలితాల నుంచి స్థానిక నాయకుల్లో ఆనందం నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆమంచిని కలిసిన స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనను పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. మిఠాయిలు పంచారు. వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డికి అనుకూలంగా ఉన్న గోస్పాడు మండలంలోని 10 గ్రామాల్లో 17 బూత్‌ల పరిధిలో ఎమ్మెల్యే ఆమంచి పార్టీ అభ్యర్థి తరుపున ప్రచారం చేశారు. ఆ 10 గ్రామాల్లో వైసీపీ మెజార్టీ ఉంటుందని పోటీ చేసిన అభ్యర్థులు, మీడియా విశ్లేషణలో వివరించారు. అయితే ఆ 17బూత్‌ల పరిధిలో టీడీపీ అభ్యర్థికి 800 ఓట్లు మెజార్టీ రావడం.. ఎమ్మెల్యే ఆమంచి సమర్థతకు నిదర్శనమని స్థానిక టీడీపీ నేతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆమంచి మాట్లాడుతూ తనతో పాటు ప్రచారంలో పాల్గొని భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపునకు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలపారు. నంద్యాల ఎన్నికల ప్రచారానికి చీరాల నియోజకవర్గం నుంచి హాజరైన అందరికి రామాపురంలోని సీబ్రీజ్ రిసార్ట్స్‌లో సోమవారం రాత్రి ఆత్మీయ కలయిక, విందు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీంతో పాటు తనతో పాటు నెలరోజుల పాటు నంద్యాలలో వెన్నంటి ఉండి ప్రచారంలో పాల్గొని గెలుపునకు కృషి చేసిన టీమ్ సభ్యులతో త్వరలో గోవా టూర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ఆభిమానులు, టీడీపీ శ్రేణులు పందిళ్ళపల్లిలోని ఎమ్మెల్యే స్వగృహం ఎదుట పెద్ద సంఖ్యలో బాణాసంచా పేల్చారు. మున్సిపల్ చైర్మన్ మోదడుగు రమేష్‌బాబు, కోట సాంబశివరావు, చీరాల రూరల్ మండల అధ్యక్షుడు బుర్ల మురళీకృష్ణ, మార్పు గ్రెగోరి, గలబా బాబు(పరుశురాం), కోటిదాసు, కౌన్సిలర్లు గుద్దంటి సత్యనారాయణ, కాగితాల ప్రకాష్, కడలి జగదీష్, కళ్ళగుంట అంజమ్మ, కాటా శివరాంప్రసాద్, ఈసర్ల రామారావు తదితరులతో పాటు పెద్దసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే ఆమంచిని కలసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మిరియాల శ్రీనివాసరావు, చంద్రయాదవ్ పాల్గొన్నారు.

గ్రీవెన్స్‌కు 22 అర్జీలు



అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్ శ్రీనివాసులు

చీరాల రూరల్ : మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు 22 అర్జీలు అందినట్టు తహసీల్దార్ ఆర్.శ్రీనివాసులు తెలిపారు. రేషన్‌కార్డులకు 2, గృహ నిర్మాణాలకు 7, ఎన్‌ఎఫ్‌బీఎస్‌కు 4, నివేశన స్థలాలకు 2, పింఛన్లకు 2, ఇతర సమస్యలపై 3 అర్జీలు వచ్చాయని వివరించారు. వీటిని ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరిస్తామన్నారు.

ముగిసిన రుణ ఇంటర్వ్యూలు

చీరాల రూరల్ : రాష్ట్ర వ్యాప్తంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్‌లకు నిర్వహిస్తున్న రుణ ఇంటర్వ్యూల్లో భాగంగా చీరాల మండలంలో నిర్వహించిన ఇంటర్వ్యూలు సోమవారంతో ముగిసినట్టు ఎంపీడీవో కోటేశ్వరరావు తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక విధానం బోర్డు సభ్యుల ఆమోదంతో జరుగుతున్నట్టు చెప్పారు. పురపాలకసంఘ పరిధిలోని ఇంటర్వ్యూలు కూడా ముగిసినట్లు కమిషనర్ శ్రీనివాసరావు వెల్లడించారు.

ఇంటర్వ్యూలకు 990 మంది హాజరు

వేటపాలెం : బీసీ, ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఇంటర్వ్యూలకు 990 మంది అభ్యర్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపీపీ బండ్ల తిరుమలాదేవి, ఎంపీడీవో కె.నేతాజీ, బ్యాంకు అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ క్యాడెట్లు ఆదర్శంగా ఉండాలి

చీరాల : ఎన్‌సీసీ క్యాడెట్లు ఇతరులకు ఆదర్శంగా ఉండాలని వీఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అడ్డగడ వేణుగోపాల్, ప్రిన్సిపాల్ జె.రేవతి పేర్కొన్నారు. సోమవారం కళాశాల ఆడిటోరియంలో ఎన్‌సీసీ 23 ఆంధ్రా బెటాలియన్ క్యాడెట్లుకు వాట్ కెన్ ఐ డూ ఫర్ క్లీన్ ఇండియా అనే అంశం పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీలకు సహకరించిన ఎన్‌సీసీ ఆఫీసర్ పోతిన రఘును కళాశాల యాజమాన్యం, సిబ్బంది అభినందించారు.



వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న ఎన్‌సీసీ క్యాడెట్లు

చదువులో రాణించాలి



విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేస్తున్న శ్రీనివాసరావు తదితరులు

వేటపాలెం : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చదువులో రాణించాలని హృదయ వెల్‌ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బొగ్గుల శ్రీనివాసరావు సూచించారు. సోమవారం కొణిజేటి చేనేత పురి కాలనీలోగల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల్లో విద్యార్థులకు అసోసియేషన్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమలో కాంప్లెక్స్ చైర్మన్ వై.రవికుమార్, ప్రధానోపాధ్యాయుడు ప్రేమ్‌సాగర్, అరుణ్ బి.శివయ్య, బి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చీరాల

మోహన్	- జయ జానకి నాయకా
సంగం	- అర్జున్‌రెడ్డి
సాయిప్యాలెస్	- వివేకం
శాంతి	- నేనే రాజు నేనే మంత్రి

వివాహిత ఆత్మహత్యాయత్నం

తాళ్లూరు : తాళ్లూరులో ఓ వివాహిత సోమవారం ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. పాల కేంద్ర భవనం ఎదురుగా ఉన్న భవనంలో ఈ సంఘటన జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. మారం నాగిరెడ్డి భార్య నాగమల్లేశ్వరి(22) బాత్‌రూమ్‌లోకి వెళ్లి కిరోసిన్ పోసుకుని నిప్పంటించు కుంది. మంటలు చెలరేగడంతో ఇరుగుపొరుగు వారు వచ్చి తలుపులు పగుల పగల గొట్టి ఆమెను బయటకు తీసుకొచ్చారు. తీవ్రగాయపడిన నాగమల్లేశ్వరిని మెరుగైన చికిత్స కోసం ఒంగోలుకు తరలించారు. దీనిపై సమాచారం అందుకున్న స్థానిక ఎస్ఐ విమహేష్ సంఘటనా స్థలానికి వెళ్లి ఆత్మహత్యాయత్నానికి దారితీసిన పరిస్థితులపై ఆరా తీశారు.



మాట్లాడుతున్న ఏపీడీ భవానీ

ఉపాధి సిబ్బందితో ఏపీడీ భేటీ

తాళ్లూరు : ఉపాధి పనులకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని డ్వామా ఏపీడీ ఆర్ భవాని సూచించారు తెలి పారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమ వారం ఆమె ఉపాధి సిబ్బందితో సమా వేశమయ్యారు. ప్రభుత్వం ఉపాధి పనులను పార దర్శకంగా చేపట్టేందుకు చర్యలు చేపట్టినట్టు తెలి పారు. పనుల తీర్మానం, జాబ్‌కార్డుల వివరాలు, డిమాండ్ వివరాలు, చేపట్టిన పనులు తదితర వాటిపై రికార్డులు నిర్వహించాలని సూచించారు. రికార్డులు సరిగ్గా లేకపోతే సంబంధిత సిబ్బందే బాధ్యత వహించాల్సి ఉంటుందని సూచించారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఆర్ లలితకుమారి, డ్వామా కార్యాలయ సూపరింటెండెంట్ బీ శ్రీనివా సరావు, ఏపీవో సీ సుధాకర్, ఈసీ భార్గవి తదిత రులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు

తాళ్లూరు : సబ్సిడీ పథకాలకు ఎస్సీ లబ్ధిదారు లను ఎంపిక చేసేందుకు సోమవారం ఇంట ర్వ్యూలు నిర్వహించారు. ఆంధ్రాబ్యాంక్, ఆంధ్రాప్ర గతి గ్రామీణబ్యాంక్, సిండికేట్ బ్యాంకుల పరిధి లోని 149 యూనిట్ల ఏర్పాటుకు అవసరమైన లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు నిర్వహించా రు. ఎస్సీ రుణాల కోసం 548 మంది దరఖాస్తులు చేసుకోగా, ఇంటర్వ్యూకు 278 మంది హాజర య్యారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్ సత్యం, బ్యాంక్ మేనేజర్లు టిసాల్మన్‌రాజు, లోకేష్, సుచంద్ర, పీవీ రమణ, కమిటీ సభ్యులు శాగంకొం డారెడ్డి, షేక్ పెదకాలేషావళి, లక్ష్మీనారాయణ, యల్లమంద తదితరులు పాల్గొన్నారు.

పరిహారం కోసం అర్జీలు

మర్రిపూడి టౌన్: 2016లో మిర్చి పంట లను సాగు చేసి నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలంటూ ఆర్డీవో కార్యాలయానికి రైతులు బారులుతీరుతున్నారు. నష్టపోయిన రైతుల వివరా లను ఉద్యానశాఖ, వ్యవసాయ శాఖ సేకరించింది. కొన్ని పంటలకు ఇన్‌పుట్ సబ్సిడీని అందించిన ప్రభుత్వం మిర్చి రైతులకు మాత్రం అందజేయ లేదు. ఈ విషయంపై రైతు సంఘం నాయకులు ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లటంతో నష్టపో యిన వారికి పరిహారం అందేందుకు చర్యలు తీసు కోవాలంటూ ఉద్యానవన శాఖ కమిషనర్‌కు ఉత్త ర్వులు జారీ చేశారు.

దర్శి సినిమాలు

వెంకటేశ్వర	ఆనందో బ్రహ్మ
శ్రీనివాస	అర్జున్‌రెడ్డి
శివశంకర్	జయ జానకి నాయక
భాస్కర్	నేనే రాజు నేనే మంత్రి

రామకృష్ణయ్య సేవలు స్ఫూర్తిదాయకం



సింగరాజు రామకృష్ణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు

దర్శి : సింగరాజు రామకృష్ణయ్య సేవలు స్ఫూర్తిదాయకమని ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వాకా జనార్దనరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఏపీటీఎఫ్ జోనల్ కార్యాలయంలో సింగరాజు 16వ వర్ధంతిని సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లా డుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఉద్యమ సారథి వ్యవహరించిన ఆయన ఎన్నో పోరాటాలు చేశారని వివరించారు. ఆయన పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. కార్యక్ర మంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ వై. చౌడిరెడ్డి, నాయకులు బి శ్రీనివాసరెడ్డి, సీహెచ్ వెంకటయ్య, వీ రాఘవరావు, ఎంవీ కృష్ణ, సీహెచ్ బసవయ్య, గొర్రెపాటి వేణు, అమరా శ్రీనివాసులు, ఎస్ రామారావు, రమణయ్య, నరసింహం, శ్రీశైలం పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

బదిలీ టీచర్లకు ఘన సన్మానం

కురిచేడు : బోదనంపాడు ప్రాథమికోన్నత పాఠశాల నుంచి వేరే చోటకు బదిలీ అయిన ఉపాధ్యాయులను సోమవారం ఘనంగా సన్మా నించారు. సత్యనారాయణ, పద్మజ, ప్రసూనాంబ, మస్తాన్ నాయక్, నాజినీ బేగంకు బదిలీ కావడంతో ఎంఈవో వస్రాం నాయక్, ప్రధానో పాధ్యాయులు వీవీ రమణారావు, మాజీ ప్రధానోపాధ్యాయులు పచ్చా పూర్ణచంద్ర రావు తదితరులు ఘనంగా సన్మానించారు. అంకిత భావంతో పనిచేసి మంచిపేరు తెచ్చుకోవాలని బదిలీ ఉపాధ్యా యుల కు ఎంఈవో సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

జూదరుల అరెస్ట్

దొనకొండ : పేకాట స్థావరంపై దాడి చేసిన 5గురు జూదరులను అరెస్టు చేసినట్టు ఎస్ఐ అజయ్‌కు మార్ తెలిపారు.వెంకటాపురం గ్రామ పొలాల్లో 5గురు పేకాట ఆడు తుండగా పట్టుకున్నామని చెప్పారు. వారి నుంచి రూ.1,350ల నగదును స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి మంగళ వారం దర్శి కోర్టులో హాజరు పర్చు తామన్నారు. ఏ గ్రామంలోనైనా పేకా ట, బెల్టు షాపుల నిర్వహణ జరిగితే తమకు సమాచారం అందజేయాలని ఎస్ఐ కోరారు.

బాబా ఆలయానికి భక్తుల తాకిడి

కురిచేడు : భక్తుల తాకిడితో కురి చేడు సాయిబాబా ఆలయం కిటకిట లాడింది. కాకినాడ ప్రాంతానికి చెం దిన సాయిబాబా ప్రచార కర్త అ మ్ముల సాంబశివరావు సోమవారం ఆలయ సందర్శనం చేశారు. భక్తుల సందేహాలను ఆయన నివృత్తి చేశారు. ఈ సందర్భంగా బాబాకు పలువురు పూజలు చేశారు.

సామాజిక సేవకు 'రోటరీ' కృషి

● క్లబ్ గవర్నర్ శివన్నారాయణ

దర్శి : ప్రపంచ వ్యాప్తంగా అనేక సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తున్నట్టు రోటరీ క్లబ్ నామినీ గవర్నర్ శివన్నారాయణ తెలిపారు. స్థానిక ర్యూస్సీ కళాశాలలో ఆదివారం రాత్రి దర్శి రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారోత్సవంలో ఆయన మాట్లాడారు. పోలి యో వ్యాధి నిర్మూలనకు రోటరీ ఎంతో కృషి చేసింద న్నారు. దర్శి రోటరీ క్లబ్ భవిష్యత్‌లో మరెన్నో సేవా కా ర్యక్రమాలు నిర్వహించాలని కోరారు. దర్శి రోటరీక్లబ్ నూతన అధ్యక్షుడిగా డాక్టర్ పరుచూరి రామవ, కార్యద ర్శిగా డాక్టర్ ఎస్ఎంబాషా, కార్యవర్గ సభ్యులతో ఆయన ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ వెంకటేశ్వరరెడ్డి, దర్శి ఏఎంసీ చైర్మన్ సూరె చినసుబ్బారావు, సంఘ సేవకుడు జీవీ రత్నం, రోటరీ సభ్యులు డాక్టర్ బీ కోటిరెడ్డి, సానికొమ్ము తిరుపతిరెడ్డి, కర్నా భాస్కర్, సీహెచ్ రాఘవరెడ్డి, వీ పేరిరెడ్డి, పీ రాజశేఖరరెడ్డి, కె. రామ్‌భూపాల్‌రెడ్డి, సోము నారాయణరెడ్డి, రెడ్డిమాసు శ్రీను, ఎం.భాస్కర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తి గృహాలకు నిధులు

కంభం : మండలంలో అసంపూర్తిగా నిలిచిపోయిన 184 గృహాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రీ ఎన్టీఆర్ స్కీమ్ కింద ఒక్కొక్క గృహానికి రూ. 25 వేల చొప్పున రూ 4.60 లక్షలు మంజూరు చేసినట్టు గృహ నిర్మాణశాఖ ఏఈ సురేష్ బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 184 గృహా ల్లో ఒక కంభం పసట్టణంలోనే 139, రావిపాడురోడ్డులో 50, మదర్ థెరిస్సా కాలనీలో 32, అర్బన్‌కాలనీలో 48, చిన్న కంభం పంచాయతీలో 10, కందులాపురంలో 19, లింగాపురంలో 1, పెద్దనల్లకాల్వలో 2, యర్రబాలెంలో 3, రావిపాడులో 4, తురిమెళ్లలో 2, అక్కడక్కడా 9 గృహాలు ఉన్నట్టు వివరించారు.



దొనకొండలో వినాయక విగ్రహాన్ని ఊరేగిస్తున్న భక్తులు

ఘనంగా నిమజ్జనోత్సవాలు

దొనకొండ : వినాయక విగ్రహాల నిమజ్జనోత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన భారీ గణనాథుడి విగ్రహాలను ఊరేగించిన అనంతరం నిమజ్జనం చేశారు. స్థానిక రైల్వే కాలనీలోని రాము లవారి దేవాలయం, భూమనపల్లెలో ఏర్పాటు చేసిన విగ్ర హాలను నిమజ్జనం చేశారు.

ముండ్లమూరు : పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను సోమవారం నిమజ్జనం చేశారు. పోల వరం, ఉమామహేశ్వర అగ్రహారం, రెడ్డినగర్, పులిపాడు గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇంచార్జ్ ఎస్ఐ వి. మహేష్, ఏఎస్ఐలు డి. ఎలీషా, జాన్‌పీటర్ తదితరులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

చంద్రన్న బీమా పంపిణీ



బీమా సొమ్మును పంపిణీ చేస్తున్న వెలుగు ఏపీఎం

దొనకొండ : చంద్రన్న సభ్యత్వం తీసుకున్న ఎం.శ్రీనివాస చక్రవర్తి సోమవారం మృతి చెందారు. దీంతో వెలుగు ఏపీఎం మాణిక్యరావు రూ.5వేలు నగదును ఆయన భార్య పాతిమాకు అందజేశారు. మిగిలిన రూ.25వేలను త్వరలో బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని ఏపీఎం తెలిపారు. ఆయన వెంట వెలుగు సీసీ సుచేంద్ర, కుందుర్తి కరుణ, బీమా మిత్రా లైసమ్మ ఉన్నారు.

సంప్రదాయ పంటల్లో అధిక పోషకాలు

● సేఫ్-చేతన డీమ్డ్ కోఆర్డినేటర్ పుల్లన్న

కంభం : జన్యు మార్పిడి పంటలకన్నా సంప్రదాయ పంట ల్లోనే అధిక పోషకాలు ఉంటాయని సేఫ్-చేతన డీమ్డ్ కోఆర్డినేటర్ జి.పుల్లన్న తెలిపా రు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సేఫ్ చేతన నెట్‌వర్క్ ఆధ్వర్యం లో జన్యుమార్పిడి పంటలపై విద్యార్థులకు అవగాహన సదస్సు ఏ ర్పా టుచేశారు. ఈ సందర్భంగా వారికి క్విజ్ పోటీలు నిర్వహించి బహుమ తులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యిని విక్టోరియా మహారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

30 నుంచి యోగా శిక్షణ

రాచర్ల : మండల కేంద్రం రాచర్లలోని స్పందన ఉన్నత పాఠశాలలో ఈ నెల 30 నుంచి 6 రోజులపాటు ఆనందమయ యోగా శిక్షణ నిర్వహించనున్నట్టు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా ఉపాధ్యాయుడు బీఎస్ నారాయణరెడ్డి తెలిపారు.

ఈదరలో జ్వర పీడితులకు మెరుగైన వైద్యం

ముండ్లమూరు : ఈదరలో జ్వర పీడితులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి శిద్దా రాఘవరావు సూచించారు. కాకినాడలో ఉన్న ఆయన ఫోన్‌లో కలెక్టర్‌తో మాట్లాడారు. ఈదర వెళ్ళి జ్వరపీడీతులకు మెరుగైన వైద్యసేవలు అందేలా చూడాలని కోరారు. జ్వరపీడీతులు కోలుకునే వరకు వైద్యశిబిరం కొనసాగించాలని ఆదేశించారు. గ్రామంలో జిల్లా వైద్యబృందంతో పాటు స్పెషల్ ఆఫీసర్ రవిని కూడా గ్రామంలో ఉంచాలని సూచించారు. జిల్లా ఇంచార్జ్ డీఎంహెచ్ఓ సురేష్‌కుమార్, డిప్యూటీ డీఎంహెచ్‌వో మాధవిలత, ఎంపీడీవో ఎం. వెంకటరెడ్డి, తదితరులు గ్రామాన్ని సందర్శించి అక్కడ వైద్యశిబిరం ఏర్పాటు చేశారు.


మాట్లాడుతున్న ఎంఈవో రఘురామయ్య

మాతృభాషను గౌరవించాలి

దర్శి : మాతృభాషను అందరూ గౌరవించి దాని వ్యాప్తికి కృషిచేయాలని ఎంఈవో కె. రఘు రామయ్య పిలుపునిచ్చారు. తూర్పువెంకటాపురం జెడ్ ఉన్నత పాఠశాలలో సోమవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజలంతా తెలుగు భాష గొప్పతనాన్ని ప్రపంచమంతా చాటిచెప్పాలని కోరారు. పిల్లలకు తెలుగు భాష ప్రాముఖ్యతను వివరించి చైతన్య వంతులు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ ఛైర్మన్ బాశం పిచ్చయ్య, సర్పంచ్ విజయలక్ష్మి, పాఠశాల హెచ్‌ఎం వీ జోసఫ్, జి రాజశేఖర్, ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ సీనియర్ నాయకుడు చక్రవర్తి మృతి

దొనకొండ : టీడీపీ సీనియర్ నాయకుడు ఎం.చక్రవర్తి(55) సోమవారం వీవీ పురంలోని తన స్వగృహంలో గుండెపోటుతో మృతిచెందాడు. ఆయన మృతి పట్ల మండల టీడీపీ అధ్యక్షుడు మోడి వెంకటేశ్వర్లు, సెక్రెటరీ కొమ్మతోటి సుబ్బారావు, మాజీ సర్పంచ్ మండ్లా అంతోనిపీటర్, వార్డుసభ్యులు బొందల.రాజు మరికొందరు మృతదేహన్ని సందర్శించి నివాళులర్పించారు.

కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలి

ముండ్లమూరు : పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో ఎం. వెంకటరెడ్డి సూచించారు. తన కార్యాలయంలో సోమవారం ఆయన కార్యదర్శులతో సమావేశమయ్యారు. గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని సలహా ఇచ్చారు. వీధుల్లో చెత్తాచెదారాన్ని తొలగించాలని నిర్దేశించారు. అన్ని గ్రామాల్లోనూ వీధిలైట్లు వెలిగేలా చర్యలు చేపట్టాలని కోరారు. పారిశుధ్యం లోపిస్తే కార్యదర్శులను బాధ్యులను చేస్తామ న్నారు.ప్రతి రోజు గ్రామాలను సందర్శించాలన్నారు. అలాగే గ్రామాల్లో తాగునీటి ఎద్దడిపై కూడా దృష్టి పెట్టాలన్నారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హనుమాన్‌బాబు, ఈవోఆర్‌డీ బి. చూడామణి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీడీవో వెంకటరెడ్డి

చురుగ్గా పారిశుధ్య పనులు

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు : డీఎంహెచ్‌వో సురేష్‌కుమార్


మాట్లాడుతున్న డీఎంఅండ్ హెచ్‌వో డాక్టర్ సురేష్‌కుమార్

దర్శి : గ్రామాల్లో యుద్ధప్రాతిపదికన పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని డాక్టర్ ఎస్. సురేష్‌కుమార్ సూచించారు. గ్రామీణుల ఆరోగ్య పరిస్థితులపై ఎప్పటికప్పుడు తమకు సమాచారం అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సురేష్‌కుమార్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణపై నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది రక్త నమూనాలు సేకరించాలని ఆదేశించారు. ప్రజలకు ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించాలని కోరారు. దర్శి నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ బి. రవి మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టవలసి ఉందన్నారు. నిర్లక్ష్యవైఖరి అవలంబించిన అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొన్ని పంచాయతీలో గత 6 నెలలుగా కనీసం బ్లీచింగ్ కూడా జల్ల లేదన్నారు. జిల్లాలోనే దర్శి నియోజకవర్గంలో అధిక శాతం మందికి జ్వరాలు సోకినట్టు నివేదికలు అందుతున్నాయన్నారు.అన్ని గ్రామాల్లోనూ పారిశుధ్యం నిర్వహణపై మంగళవారం సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు.

మురికి కాల్వల్లో మలాథియాన్ ద్రావణం ఉండలు వేయాలని సలహా ఇచ్చారు. సమావేశంలో డీఎల్‌పీవో భాస్కరరెడ్డి, ఎంపీడీవో ఆంజనేయశాస్త్రి, దర్శి, చందలూరు, కురిచేడు వైద్యాధికారులు డాక్టర్ రాధాకృష్ణ, డాక్టర్ విజయకుమార్, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.


కార్యదర్శులకు సిమ్ కార్డులు అందజేస్తున్న డీఎంహెచ్‌వో

సెల్‌సిమ్ కార్డుల పంపిణీ

దర్శి : నియోజకవర్గంలోని పంచాయతీ కార్యదర్శులకు సోమవారం సాయంత్రం సిమ్‌కార్డులను పంపిణీ చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో దర్శి నియోజకవర్గం స్పెషల్ ఆఫీసర్ బి. రవి వాటిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు అందించేందుకు ప్రభుత్వం ఉచిత సిమ్ కార్డులను అందజేసిందని చెప్పారు. విధులను అప్రమత్తంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ ఎస్. సురేష్‌కుమార్, డీఎల్‌పీవో భాస్కరరెడ్డి, ఎంపీడీవో ఆంజనేశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ పరిశీలన


ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్‌ను సందర్శించిన శైలజాలక్ష్మి

దర్శి : దర్శి పట్టణంలోని ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్లను రాష్ట్ర కో-ఆర్డినేటర్ పి. శైలజాలక్ష్మి, జిల్లా సమన్వయ కర్త బి. గోవిందయ్య సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టడీ సెంటర్ల కో-ఆర్డినేటర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ అర్థాంతరంగా బడి మానేసిన 14 ఏళ్ల గల వారిని 10వ తరగతిలో చేర్పించుకోవాలని సలహా ఇచ్చారు. కార్యక్రమంలో వైవీ సుబ్బయ్య, ఎన్. నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

21 మందికి జైలు, జరిమానా

దర్శి : వివిధ కేసుల్లో 21 మంది నిందితులకు ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ పి. శ్రీనివాసరావు జైలుశిక్ష, జరిమానా విధిస్తూ సోమవారం తీర్పు ఇచ్చారు. దర్శిలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ముగ్గురికి 4 రోజులు జైలుశిక్ష, ఒకరికి 10 రోజులు జైలుశిక్ష, రూ.100లు చొప్పున జరిమానా విధించారు. చందలూరులో పేకాట ఆడుతూ పట్టుబడిన నలుగురు నిందితులకు ఐదు రోజులు జైలుశిక్ష, రూ.100ల చొప్పున జరిమానా విధించారు. నిందితుల వద్ద దొరికిన నగదును రూ.3,670లను సీజ్ చేశారు. తాళ్లూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడుపు పట్టుబడిన ఒకరికి 15రోజులు జైలుశిక్ష, ఇద్దరికి 10 రోజులు జైలుశిక్ష, ఒకరికి 9 రోజులు జైలుశిక్ష, మరొకరికి 8 రోజులు, మరో ఇద్దరికి7 రోజులు, ఒకరికి 6 రోజులు, 4గురికి 5 రోజులు, ఒకరికి 4 రోజులు జైలుశిక్ష విధించారు.ఒక్కొక్కరికి రూ.100లు చొప్పున జరిమానా విధించారు.

జండర్ డెస్క్‌పై అవగాహన

దొనకొండ : పాఠశాలల్లో ఏర్పాటు చేసిన జండర్‌డెస్క్‌లను ఉపయోగించుకోవాలని ఏపీ మహిళా సమతా సొసైటీ కార్యకర్త ఎన్.బాలకాశమ్మ సూచించారు. గంగదేవిపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం జండర్ డెస్క్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటుచేశారు. దాని ప్రా ముఖ్యతపై అవగాహన కల్పించారు.


మిఠాయిలు అందజేస్తున్న టీడీపీ నాయకులు

నంద్యాల గెలుపుతో టీడీపీ సంబరాలు

దర్శి : నంద్యాలలో టీడీపీ ఘనవిజయం సాధించడంతో దర్శి లో టీడీపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్ఏ నారపుశెట్టి పాపారావు, మాజీ ఎంపీపీ పూసల సంజీవయ్య తదితరులు అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఆంజనేయస్వామి గుడిలో 101 కొబ్బరికాయలు కొట్టారు. కార్యక్రమంలో దర్శి సర్పంచ్ జీసీ గురవయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మారం శ్రీనివాసరెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు నారపుశెట్టి పిచ్చయ్య, మాజీ అధ్యక్షుడు గొర్రె సుబ్బారెడ్డి, రాష్ట్ర కనీస వేతన సవరణ సంఘం డైరెక్టర్ శోభారాణి, జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి బొగ్గవరపు సుబ్బారావు పాల్గొన్నారు.

ముండ్లమూరు : నంద్యాలలో టీడీపీ విజయం సాధించడంతో ముండ్లమూరులో టీడీపీ నేతలు సంబరాలు జరుపుకున్నారు.ఎంపీపీ వెంకట్రావు, గ్రామసర్పంచ్ వెంకట్రావుకు టీడీపీ నేతలు స్వీట్లు తినిపించారు. అనంతరం బస్టాండ్ సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి మండల టీడీపీ అధ్యక్షుడు సోమేపల్లి శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించి, స్వీట్లు పంపిణీ చేశారు.

దొనకొండ : నంద్యాలలో టీడీపీ గెలుపొందడంతో ఎంపీపీ నాగులపాటి గాలెమ్మ, శివకొటేశ్వరరావు ఆధ్వర్యంలో టీడీపీ నేతలు సంబరాలు నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయం నుండి నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా బస్టాండ్ సెంటర్‌కు వచ్చి భారీ స్థాయిలో బాణాసంచా కాల్చారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మోడి వెంకటేశ్వర్లు, దర్శి ఏఎంసీ డైరెక్టర్ దుగ్గెంపూడి చెంచయ్య, నాయకులు కొమ్మతోటి సుబ్బారావు, పత్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కురిచేడు : నంద్యాలలో టీడీపీ గెలుపొందడంతో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. గ్రామంలో బ్యాండు మేళాలతో ర్యాలీ చేశారు. చంద్రబాబు నాయుడు చేపట్టిన ప్రగతి పథకాలే పార్టీ అభ్యర్థి విజయానికి సోపానాలుగా నిలిచాయని టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు కాట్రాజు నాగరాజు చెప్పారు. టీడీపీ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో దర్శి ఏఎంసీ ఉపాధ్యక్షుడు మొఘల్ మస్తాన్ వలి, మండల పార్టీ అధ్యక్షుడు కాట్రాజు నాగరాజు, గడ్డం బాలయ్య, కిలారి కొండయ్య,గొట్టిపాటి వెంకటేశ్వర్లు, గంధం గురునాథం, అంకయ్య, మేరువ పెదిరెడ్డి, మేరువ వెంకటేశ్వర రెడ్డి, కొండలు, పాపారావు, కాటం చంద్రారెడ్డి, బాదం సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

తాళ్లూరు : నంద్యాలలో టీడీపీ విజయం సాధించడంపై తాళ్లూరు మండల టీడీపీ నేతలు సంబరాలు జరుపుకున్నారు. ప్రతి రౌండ్‌లోనూ ఆధిక్యత లభించడంతో టీడీపీ నేతల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ నేతలు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు షేక్ పెదకాలేషా వలి, జిల్లా టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మానం రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.


కురిచేడులో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నేతలు

ఆంధ్రజ్యోతి 4

కందుకూరు

ప్రకాశం ● మంగళవారం 29 ఆగస్టు 2017

శిక్షణ లేని ఎస్‌జీటీలు దరఖాస్తు చేసుకోవాలి

కందుకూరు : ఉలవపాడు మండలంలోని ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న స్పెషల్ గ్రేడ్ టీచర్లలో అన్‌ట్రైన్డ్ వారు ఉంటే ఎన్ఐఓఎస్ ద్వారా డీఈడీ శిక్షణ పొందేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో ఎన్.కోటేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన ఉపాధ్యాయులు ఇతర వివరాలకు 7032911380 నెంబరులో సంప్రదించాలని కోరారు.

ఏళ్ల తరబడి పేరుకుపోతున్న బురదమట్టి

- పూడు తలుపులు ఆపరేట్ చేయని అధికారులు... 15 ఏళ్లుగా ఇంతే
- ఏటా రాళ్లపాడు ప్రాజెక్టులో తగ్గిపోతున్న నీటినిల్వ సామర్థ్యం
- ఆందోళనలో ఆయకట్టు రైతులు



ఏళ్లుగా ఆపరేట్ చేయని ప్రాజెక్టు పాతస్పిల్‌వేలోని పూడు గేట్లు



పూడు తొలగింపునకు నోచుకోని రాళ్లపాడు ప్రాజెక్టు

లింగసముద్రం: రాళ్లపాడు ప్రాజెక్టు పాతస్పిల్ వేలోని పూడు తలుపుల గేట్లు గడిచిన 15సంవత్సరాలకు పైగా ఆపరేట్ చేయకపోతుండడంతో ప్రాజెక్టులో పూడు మట్టి పేరుకొనిపోయింది. వాస్తవానికి ఈ పూడు గేట్లను ప్రతి మూడు లేదా నాలుగేళ్లకోసారి అధికారులు ఆపరేట్ చేయాల్సి ఉంది. కానీ 15 సంవత్సరాల నుంచి ఈ గేట్లను ఆపరేట్ చేసేందుకు అధికారులు ప్రయత్నించడం లేదు. ఈ గేట్ల చైన్‌లు మరమ్మత్తులకు గురవ్వడంతో అధికారులు ఆపరేట్ చేయడం లేదని తెలిసింది. 2013లో ప్రాజెక్టు ఆధునీకరణ పనుల్లో భాగంగా అధికారులు ఈ పూడు తలుపులకు కొత్తగేట్లు, చైన్‌లు ఏర్పాటు చేశారు. కొత్తగేట్లు ఏర్పాటు చేసిన తరువాత కూడా వీటిని ఇప్పటి వరకు అధికారులు ఆపరేట్ చేయలేదు. కొత్తగేట్లు ఏర్పాటు చేసిన తరువాత 2015వ సంవత్సరంలో ప్రాజెక్టులోకి పూర్తిసామర్థ్యంతో నీరు చేరింది. ప్రాజెక్టులో నీరు అడుగంటిన సమయంలోనే ఈ పూడు గేట్లను ఎత్తి ప్రాజెక్టులో పేరుకొనిపోయిన బురదమట్టిని మన్నేరులోకి విడుదల చేయాల్సి ఉంటుంది. దీంతో ప్రాజెక్టులలో మేటవ కట్టిన బురద మట్టి కొట్టుకు పోతోంది. ఇలా ప్రతి మూడునాలుగేళ్లకు ఒకసారి ఈ గేట్లను ఆపరేట్ చేసి బురద మట్టిని ప్రాజెక్టులో నుంచి బయటకు పంపితే ప్రాజెక్టులో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది. సుమారు 15,20 సంవత్సరాల నుంచి పూడు తలపుల గేట్లు ఆపరేట్ చేయకపోవడంతో బురద మట్టి పేరుకొనిపోయి ప్రతిఏటా నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోతోంది. ప్రాజెక్టులో నీటిమట్టం 4 అడుగులకు పడిపోయిన ఏటా ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల ఆయకట్టు పరిధి లోని వరిపైరుకు సాగు నీరు సమస్య ఏర్పడుతుంది. దీంతో రైతుల మధ్య నీటికోసం వివాదాలు జరుగుతున్నాయి. పంట చివరిదశలో నీరు అందకపోతుండడంతో దిగుబడులు తగ్గిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రప్రభుత్వం మండలంలో నీరు-చెట్టు, నీరు-ప్రగతి కార్యక్రమాల కింద సాగునీటి చెరువులలో పూడికమట్టి తొలగిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా రాళ్లపాడు ప్రాజెక్టులో కూడా పూడు మట్టిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

రేపు కందుకూరు కేవీకేలో సంకల్పసిద్ధి దీక్ష

కందుకూరు: కందుకూరు సిటిఆర్ఐ ఆవరణలో ఉన్న కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె)లో ఈనెల 30న సంకల్పసిద్ధి దీక్షా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సిటిఆర్ఐ ఇన్‌ఛార్జ్ ఎం.అనూరాధ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవభారత నిర్మాణము - 2022 నాటికి దేశంలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయటానికి ఏడుసూత్రాలు అనే కార్యక్రమంలో దేశవ్యాప్తంగా తలపెట్టిన కార్యక్రమంలో సంకల్పసిద్ధి నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ అనుబంధసంస్థల జిల్లా అధికారులు హాజరయ్యే ఈ కార్యక్రమంలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయటానికి ప్రతిజ్ఞ చేయటంతో పాటు ఆ ప్రతిజ్ఞను సాకారం చేయటానికి అనుసరించనున్న పద్ధతులను వివరిస్తారని తెలిపారు. ముందుగా ప్రధాన మంత్రి సందేశం వినిపించటంతో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని అనూరాధ తెలిపారు. రైతులు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.



వెంకట్రావు దంపతులను సన్మానిస్తున్న గ్రామస్థులు

వెంకట్రావు సేవలు మరువలేనివి

ఉలవపాడు(కందుకూరు): మండలంలోని కరేడు పంచాయతీలోని చిన్నపల్లెపాలెం ఎంపియుపి స్కూలులో పనిచేసి మడనూరుకు బదిలీ అయిన హెచ్ఎం కలవకుంట్ల వెంకట్రావును చిన్నపల్లెపాలెం గ్రామస్థులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల క్రమశిక్షణకు అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఎం.లక్ష్మీ, విద్యాకమిటీ చైర్మన్ జి బ్రహ్మయ్య, గ్రామస్థులు గొల్లపోతు నారాయణ, కర్రా ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూలకు 423 మంది హాజరు

వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన సబ్సిడీ రుణాల ఇంటర్వ్యూలకు 423 మంది లబ్దిదారులు హాజరైనట్లు ఎంపిడిఓ విజయ్‌శేఖర్ తెలిపారు. 2017-18 ఆర్థిక సంవత్సరానికి ఎస్సీ,ఎస్టీ,బీసి, కార్పోరేషన్‌ల నుండి మండలానికి 206 యూనిట్లు మంజూరైన సంగతి తెలిసిందే. 854 మంది లబ్దిదారులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. వీరికి గాను 423 మంది లబ్దిదారులు హాజరయ్యారు. ఎస్సీ413మంది దరఖాస్తు చేసుకోగా 219 మంది, ఎస్టీలు 25 మంది దరఖాస్తు చేసుకోగా 11 మంది, బీసిలు 334 మంది దరఖాస్తు చేసుకోగా 173 మంది, కాపులు 23 మందికి గాను 17 మంది, మైనార్టీలు 9 మందికి గాను ముగ్గురు హాజరయ్యారు. ఎస్సీ కార్పోరేషన్ ఇడి జయరాం, మండల ప్రత్యేకాధికారి నాగమల్లేశ్వరరావు, ఎంపిడిఓ విజయ్‌శేఖర్, వలేటివారిపాలెం, పోకూరు, శాఖవరం బ్యాంకు మేనేజర్లు బత్తిన నాగేశ్వరరావు, మధు, జడ్పీటీసీ సభ్యు రాలు పట్టమనేని వీరమ్మ, మాదాల లక్ష్మీనరసింహం తదితరులు పాల్గొన్నారు.

కరేడులో భారీగా అన్నదానం

ఉలవపాడు(కందుకూరు): మండల ంలోని కరేడు చైతన్య నగర్‌లో నాల్గవ రోజు సోమవారం వినాయక చవితి వేడుకల్లో భాగంగా భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. దాదాపు 1000 మంది భక్తులు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారని నిర్వాహకులు గణేష్ విగ్రహం కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా విగ్రహం వద్ద పలు పూజా కార్యక్రమాలు నిర్వహించి మంగళ వారం నిమజ్జనోత్సవం జరుగుతుందని వారు తెలిపారు.

గ్రీవెన్‌సెల్‌కు 10 అర్జీలు

గుడ్లూరు: స్థానిక రెవిన్యూ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన గ్రీవెన్‌సెల్‌కు 10 అర్జీలు వచ్చినట్లు మండల తహసీల్దార్ ఇందిరాదేవి తెలిపింది. 5 అర్జీలు పొలం ఆన్‌లైన్‌ల కోసం మరో 5 అర్జీలు రేషన్‌కార్డుల కోసం వచ్చినట్లు ఆమె తెలిపింది.

బాకీ డబ్బులు అడిగినందుకు మహిళపై దాడి

లింగసముద్రం: బాకీడబ్బులు అడిగినందుకు వింజం రాజేశ్వరి అనే మహిళపై ఆమె బంధువు పల్లపోతు శ్రీను దాడి చేశాడు. ఈ సంఘటన మొగిలిచర్ల గ్రామంలో జరిగింది. వలేటివా రిపాలెం మండలంలోని జడ్ ఉప్పలపాడు గ్రామానికి చెందిన వింజం రాజేశ్వరి వద్ద ఆమె మేనమామ లింగసముద్రం మండలం మొగిలిచర్ల గ్రామానికి చెందిన పల్లపోతు శ్రీను అప్పు కింద 40వేల రూపాయలు మరియు బంగారం చైన్ మరలా ఇచ్చేలా తీసుకున్నాడు. అయితే ఆమె పలుమార్లు బాకీ గురించి బంగారం చైను గురించి శ్రీనును అడుగుతున్నా ఇవ్వలేదు. ఈ నెల 26న మొగిలిచర్ల గ్రామం వెళ్ళి తన భర్త తల్లితో కలిసి శ్రీనును బాకీ డబ్బులు బంగారం చైను ఇవ్వమని అడిగింది. దీంతో ఆగ్రహించిన శ్రీను రాజేశ్వరిని బూతులు తిట్టి జుట్టుపట్టుకొని నెట్టి చంపేస్తానని బెదిరించాడు. దీంతో కిందపడుతున్న రాజేశ్వరిని భర్త బాలచంద్ర పట్టుకున్నాడు. అలాగే రాజేశ్వరి అమ్మను కూడా శ్రీను బూతులు తిట్టాడు. దీంతో రాజేశ్వరి ఫిర్యాదు మేరకు శ్రీనుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు లింగసముద్రం పోలీస్‌స్టేషన్ ఇన్‌ఛార్జ్ ఎస్‌హెచ్ఓ కే.వి.మోహన్‌రావు సోమవారం చెప్పారు.

లబ్ధిదారులు తప్పనిసరిగా యూనిట్లు స్థాపించాలి

- ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జయరాం



అభ్యర్థులను ఇంటర్వ్యూ చేస్తున్న ఈడీ జయరాం

లింగసముద్రం: ఎస్సీ కార్పోరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు పొందే లబ్దిదారులందరూ తప్పనిసరిగా యూనిట్లు ఏర్పాటు చేయాలని ఆ కార్పోరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జె.జయరాం చెప్పారు. సోమవారం లింగసముద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ వై మహాలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఎస్సీ కార్పోరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు నిర్వహించిన ఇంటర్వ్యూ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈడీ జయరాం పలువురు అభ్యర్థులను ఇంటర్వ్యూ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ కార్పోరేషన్ దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను ఈ నెల 31కల్లా ఎంపిక చేయాలన్నారు. అలాగే జిల్లాలో 8,500ల మందిని ఎస్సీ కార్పోరేషన్ రుణాలకు లబ్దిదారులుగా ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. రుణాలు పొందిన లబ్దిదారులు యూనిట్లు ఏర్పాటు చేయాలని తమ కార్పోరేషన్ అధికారుల ద్వారా కూడా యూనిట్ల గ్రౌండింగ్‌ను తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి కల్పన మాట్లాడుతూ రుణాలు పొందిన లబ్దిదారులు యూనిట్లు ఏర్పాటు చేసి వాటి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఎంపీడీవో వై.మహాలక్ష్మి మాట్లాడుతూ మండలంలోని 16 గ్రామ పంచాయ తీలకు కలిపి ఎస్సీ కార్పోరేషన్ ద్వారా 82 యూనిట్లు మంజూరయ్యాయన్నారు. ఎస్టీ కార్పోరేషన్ ద్వారా 18, ముస్లిం మైనార్టీ కార్పోరేషన్ ద్వారా 8, బీసీ కార్పోరేషన్ ద్వారా 50, కాపు కార్పోరేషన్ ద్వారా 70 మంజూరయ్యాయని చెప్పారు. మొత్తం అన్ని కార్పోరేషన్లకు కలిపి 220 యూనిట్లు మంజూరైనట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి యు నరసింహారావు సర్పంచ్ కె.బాలచెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం

గుడ్లూరు: మండలంలోని అడవిరాజుపాలెంలో ఆదిఆంధ్రపాలెం పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేసిన చిన్నమ్మాయి సేవలు మరువలేనివని ఎంఈఓ సి.కల్లయ్య కొనియాడారు. పాఠశాలను ప్రగతిపథంలో నడిపించి మంచిపేరు తెచ్చారని ఎంఈఓ అన్నారు. స్థానిక పాఠశాలలో హెచ్ఎం వెంకట్రావు అధ్యక్షతన సన్మాన సభ సోమవారం ఘనంగా నిర్వహించారు. ఏపిపి పాఠశాలలో టీచర్‌గా 8 సంవత్సరాల పాటు పనిచేసి గుడ్లూరు ఏపిపి పాఠశాలకు బదిలీ అయిన చిన్నమ్మాయి అదేవిధంగా అంకితభావంతో కొనసాగాలని ఎంఈఓ అన్నారు. ఈ కార్యక్రమంలో యుపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాల్యాద్రి, ఉపాధ్యాయ సిబ్బంది ఆదిలక్ష్మి, స్థానిక ఎం పిటిసి శ్రీలత, మాజీ జడ్పీటీసి ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

● సినిమాలు

కందుకూరు

రాజ్	- ఫిదా
యువరాజ్	- ఆనందోబ్రహ్మ
ప్రశాంతి	- వీఐపీ-2
కోటేశ్వర	- నేనే రాజు నేనే మంత్రి
రాఘవ స్క్రీన్-1	- వివేకం
రాఘవ స్క్రీన్-2	- అర్జున్‌రెడ్డి, జయ జానకి నాయక

జన్మభూమి కమిటీ తీర్మానం మేరకే పనులు

వలేటివారిపాలెం: మండలంలోని చిన్నమ్మపాలెం పంచాయతీ బంగారక్కపాలెంలో నీరు-ప్రగతి పథకం కింద జరుగుతున్న చెక్‌డ్యాం పనులు జన్మభూమి కమిటీ తీర్మానం మేరకు జరుగుతున్నాయని ఆ పంచాయతీ జన్మభూమి కమిటీ సభ్యులు పసుపులేటి సుధాకర్, నంద్యాల శ్రీనివాసులరెడ్డి, జయంపు అంకమ్మ, భైరబోయిన లక్ష్మిలు ఒక ప్రకటనలో తెలియజేశారు. గ్రామంలో బినామీ ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న వ్యక్తి జన్మభూమి కమిటీ సభ్యులను తప్పుదోవ పట్టించి అసత్య ప్రచారాలు చేస్తున్నారని వారు ఒక ప్రకటనలో తెలియజేశారు.

నంద్యాల విజయంపై టీడీపీ శ్రేణుల సంబరాలు

కందుకూరు : నంద్యాల ఉప ఎన్నికలలో తెలుగుదేశంపార్టీ ఘనవిజయం సాధించటంతో కందుకూరు పట్టణంతో పాటు నియోజ కవర్గంలోని పలు ప్రాంతాలలో ఆ పార్టీ శ్రేణులు సోమవారం సంబరాలు నిర్వహించాయి. ఓట్ల లెక్కింపు ప్రారంభమై నాలుగు రౌండ్ల ఫలితాలు వెలువడినది మొదలు టిడిపికి భారీ ఆధిక్యం దక్కుతుందని స్పష్టం కావటం తో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు వీధుల్లోకి వచ్చి పెద్ద ఎత్తున బాణా సంచా కాలుస్తూ సంబరాలు నిర్వహించారు. ఎన్నికల ఫలితాలపై బెట్టింగ్‌లు కట్టిన కార్యకర్తలు పం దేలు గెలిచిన ఆనందంలో వీరికి తోడవటంతో సంబరాలు అంబరాన్నంటాయి. కందుకూరు పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్‌లో ఆపార్టీ నాయకులు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చటంతో పాటు డ్రమ్స్ వాయిద్యాల నడుమ కేకు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. వేలాది రూపాయలతో బాణసంచా, టపాకాయలు కాల్చటంతో పాత బస్టాండ్ సెంటర్‌లో గంటసేపు హోరెత్తింది. పోతురాజుమిట్ట సెంటర్‌లోను విజయోత్సవాలు జరుపుకున్నారు. టిడిపి నాయకులు వరపర్ల పుల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో బెజవాడ ప్రసాద్, కండ్రా మాల్యాద్రి, జియా తదితరులు పాల్గొన్నారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు నివాసంలోను టిడిపి నాయకులు, కార్యకర్తలు కేకు కట్‌చేసి నంద్యాల ఉప ఎన్నిక విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిడికిటి వెంకటేశ్వర్లుతో పాటు మహర్షి శ్రీను, షేక్ జమీల్ బాషా, తలమంచి బ్రహ్మయ్య, మేడా మల్లిఖార్జున, సలాం, జక్కుల మల్లిఖార్జున, ఖాదర్‌బాషా చిలకపాటి మధు, రఫి తదితరులు పాల్గొన్నారు. కందుకూరు పట్టణంలో పందేలలో బెట్టింగ్‌రాయుళ్లు రెండు కోట్లకు పైగా కలుపుకోగా టిడిపి శ్రేణులు డెబ్బై ఎనభై లక్షలు గెల్చుకున్నట్లు ఎన్నికల ఫలితాల అనంతరం నిర్ధారించారు. వీరంతా రెట్టించిన ఉత్సాహంతో విజయోత్సవ సంబరాలలో పాల్గొనగా వైసిపి శ్రేణులు ఊహించని మెజారిటీతో ఖంగుతిన్నాయి. ఎబిఎన్‌లో వచ్చిన సర్వే నూటికి నూరుశాతం ఫలితాలలో ప్రతిఫలించిందని సర్వత్రా వ్యాఖ్యలు వినిపిం చాయి.



కందుకూరు పాత బస్టాండ్ సెంటర్‌లో కేకు కట్ చేస్తున్న దృశ్యం



లింగసముద్రంలో బాణాసంచా కాలుస్తున్న టీడీపీ శ్రేణులు

లింగసముద్రం: నంద్యాల ఉప ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించడంతో తెలుగుదేశం పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ బాణాసంచా కాల్చి సంబరాలు జరుపు కున్నారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు చిట్టాబత్తిన వీరబాబు, మండల పోతుల యువసేన అధ్యక్షుడు బట్టరుశెట్టి రాఘవనాయుడు మాట్లాడుతూ చంద్రబాబు చేస్తున్న అభివృద్ధికి ఆకర్షించి నంద్యాల ఓటర్లు టిడిపి అభ్యర్ధికి పట్టం కట్టారని వారు చెప్పారు. చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. రాబోయే 2019 ఎన్నికలలో చంద్రబాబునాయుడు నాయకత్వంలో విజయం సాధిస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లింగసముద్రంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ఉపాధ్యక్షులు అడపా నరసయ్య, టిడిపి నాయకులు గాలంకి ప్రసాదు, అర్ధాకుల చినసత్యం, బొజ్జ శ్రీనివాసులు, కొణిదెన శ్రీనివాసులు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. నంద్యాలలో టిడిపి అభ్యర్ధి భూమా బ్రహ్మానందారెడ్డి ఘన విజయం సాధించడంపై మండల జడ్పీటీసీ సభ్యురాలు పి ప్రభావతి, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పి గురునాధం, విఠ ర్కోట టిడిపి నాయకులు కనపర్తి రమేష్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

వలేటివారిపాలెం: నంద్యాల ఉప ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడంపై మండలంలోని పలువురు టిడిపి నాయకులైన మాదాల లక్ష్మీనరసింహం, చెరువుపల్లి మాల్యాద్రి, పరిటాల భాస్కర్‌రావు, నవులూరి రాజారమేష్, సోమినేని నరసింహంలు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్లో టిడిపి అభ్యర్ధి విజయానికి కారణమని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

14,15 వార్డులలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

కందుకూరు: పట్టణంలోని 14,15 వార్డులలో మున్సిపల్ అధికారులు సోమవారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహింపజేశారు. ప్రధానంగా మురుగు నీటి కాలువలలో చెత్తా చెదారం తొలగించటంతో పాటు వర్షం వలన నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను గుర్తించి అక్కడ దోమల ఉత్పత్తి జరిగే ప్రమాదం తలెత్తకుండా ఆ నీటిని కాలువల్లోకి ప్రవహించేలా మున్సిపాలిటీ పారిశుధ్య సిబ్బందిచే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించగా మున్సిపాలిటీ ప్రత్యేకాధికారి ఆర్. బ్రహ్మయ్య పరిశీలన చేశారని ఇన్‌ఛార్జ్ కమీషనర్ సిహెచ్.శ్రీనివాసన్ తెలిపారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పట్టణ ప్రజలంతా చెత్త, ఇతర వ్యర్థ పదార్థాలను రోడ్లవెంట, ఖాళీ ప్రదేశాలలో వేయరాదని, వీటివలన దోమలు పెరిగి ఆ ప్రాంత ప్రజలకు అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని కమీషనర్ ప్రజలకు వివరించారు. మురుగు నిలబడే ప్రదేశాలలో కిరోసిన్, వేస్ట్ ఆయిల్‌వేసిన ఎడల దోమలు పెరిగే అవకాశం తగ్గుతుందని, డ్రైనేజి సౌకర్యం లేని ఏరియాలలో మురుగునీరు బయటకు వదలకుండా ఇంకుడుగుంతలు ఏర్పాటు చేసుకోవాలని ప్రత్యేకాధికారి ఆర్.బ్రహ్మయ్య సూచించారు.



స్టీలు క్యానులు పంపిణీ చేస్తున్న హెరిటేజ్ మేనేజరు దామచర్ల లక్ష్మీనారాయణ తదితరులు

హెరిటేజ్ సంస్థ ఆధ్వర్యంలో పాడిరైతులకు స్టీలు క్యానుల పంపిణీ

కందుకూరు : మండలంలోని మోపాడు, వలేటివారిపాలెం మండలంలోని శింగమనేనిపల్లి గ్రామాలలో హెరిటేజ్ సంస్థ ఆధ్వర్యంలో పాడి రైతులకు స్టీలు క్యానుల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. హెరిటేజ్ రైతు సంక్షేమనిధి ద్వారా కాకుటూరు హెరిటేజ్ యూనిట్ మేనేజరు దామచర్ల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. హెరిటేజ్ సంస్థ ద్వారా పాడి రైతులకు 2 లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించటంతో పాటు సబ్సిడీపై పశువుల దాణా, ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు పి.శ్రీనివాసులు, యు. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాల లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు

కందుకూరు : కందుకూరు మున్సిపాలిటీ పరిధిలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ, కాపు కార్పోరేషన్ల ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి యూనిట్లు స్థాపనకు సబ్సిడీ రుణాల మంజూరుకై సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. మున్సిపల్ ఇన్‌ఛార్జ్ కమీషనర్ సిహెచ్.శ్రీనివాసన్ ఆధ్వర్యంలో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి సెలక్షన్ కమిటీ సభ్యులు, వివిధ బ్యాంకుల ప్రతినిధుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. సోమవారం జరిగిన ఇంటర్వ్యూలకు 386 మంది అభ్యర్థులు హాజరయ్యారని కమీషనర్ తెలిపారు. వివిధ కార్పోరేషన్ల ప్రతినిధులు, బ్యాం కుల అధికారులతో పాటు ప్రత్యేకాధికారిగా నియమితులైన వ్యవసాయ శాఖ డీడీ ఆర్.బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూముల పంపిణీకి చర్యలు

లింగసముద్రం: ఎస్సీ కార్పో రేషన్ ద్వారా నిరుపేద ఎస్సీ రైతులకు భూమి కొనుగోలు పథకం కింద ఉచితంగా భూములు అందజేస్తామని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జె.జయరాం చెప్పారు. లింగస ముద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ భూములమ్మే రైతులు ఆ భూములు వారి పేర్లతోనే పాస్‌బు క్‌లో నమోదై ఉండాలన్నారు. ఎస్సీ,ఎస్టీల భూములు డికె భూములు ఈ పథకం కింద కొనుగోలు చేయరని చెప్పారు. ఈ పథకం కింద భూమిలేని ఎస్సీ లబ్దిదారులకు 9లక్షల రూపాయల వ్యయంతో 3 ఎకరాల మెట్ట భూ ములు, ఒక పంట అందించే రెండు ఎకరాల మాగాణి భూములను 12 లక్షల రూపాయల వ్యయంతో రెండు పంటలను అందించే ఎకరా మాగాణి భూమిని 15 లక్షల రూపాయలతో కొనుగోలు చేసి అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈ పథకం ద్వారా భూములు పొందిన రైతులకు ప్రభుత్వం 75శాతం సబ్సిడీ కింద, 25 శాతం లోన్ కింద ఈ భూములు కొనుగోలు చేసి అందజేస్తారని చెప్పారు. లబ్దిదారులు ఈ రుణాన్ని నామమాత్రపు వడ్డీతో పది సంవత్సరాల లోపు తిరిగి చెల్లించాలన్నారు. ఎస్సీలకు వ్యవసాయానికి అనుకూలం లేని భూములుంటే ఎకరాకు 10వేలు చొప్పున రెండున్నర ఎకరాలకు 25వేల రూపాయలు వాటి బాగు కోసం మంజూరు చేస్తామన్నారు. నీటి వసతి లేని రెండు ఎకరాలకు లక్ష25వేల రూపాయలతో బోరు ఏర్పాటు చేస్తామని చెప్పారు. బోరు ఉండి కరెంటు సౌకర్యం లేకపోతే 80వేల రూపాయలతో కరెంటు విద్యుత్ లైన్ ఏర్పాటుకు, 10వేల రూపాయలతో విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేస్తామన్నారు. బ్యాంకులతో సంబంధం లేకుండా నేరుగా ఎస్సీ కార్పోరేషన్ ద్వారా రుణాలు ఇచ్చే ఎన్ఎస్ ఎస్‌డిసి, ఎన్ఎస్‌కెఎస్‌డిసి పథకాల కింద దరఖాస్తు చేసుకున్న ఎస్సీ అభ్యర్ధులకు సెప్టెంబర్ మొదటి వారం నుంచి ఇంటర్వ్యూలు జరుగుతాయని ఆయన చెప్పారు.

జి.మేకపాడు, మాచవరంలలో నేడు ఎమ్మెల్యే పోతుల పర్యటన

కందుకూరు: మండలంలోని జి.మేకపాడు, మాచవరం గ్రామాలలో ఎమ్మెల్యే పోతుల రామారావు మంగళవారం పర్యటించి సమస్యలపై స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలతో చర్చిస్తారని మండల టిడిపి అధ్యక్షుడు నార్నె రోశయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ గ్రామాలలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై ఎమ్మెల్యే సమీక్షించటంతో పాటు రానున్న కాలంలో చేపట్టాల్సిన పనుల ప్రాధాన్యతపై ప్రజాభిప్రాయం తీసుకుంటారని తెలిపారు. వివిధ శాఖల అధికారులంతా హాజరయ్యే ఈ కార్యక్రమానికి ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని తమ సమస్యలు తెలుపుకోవాలని కోరారు.

లింగసముద్రంలో ఓ మోస్తరు వర్షం

లింగసముద్రం: బంగాళఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనంతో లింగసముద్రంతో పాటు పలు గ్రామాలలో సోమవారం రాత్రి 8:30 నుంచి ఓ మోస్తరు వర్షం కురిసింది. ఈ వర్షానికి లింగసముద్రం గ్రామంలోని ప్రధాన రహదారుల్లో వర్షం నీరు ప్రవహించింది. ఈ ఉపరితల ఆవర్తనంతోనైనా భారీ వర్షాలు కురిసి రాళ్లపాడు ప్రాజెక్టు, సాగునీటి చెరువులకు సమృద్ధిగా నీరు చేరాలని రైతులు ఆశిస్తున్నారు.

కళ్యాణభారతి ఆధ్వర్యంలో నేడు అష్టావధానం

కందుకూరు: కళ్యాణ భారతి సాహితీసంస్థ ఆధ్వర్యంలో ఈనెల 29న సాయంత్రం 6 గంటలకు స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో అష్టావధానం కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు వివి శేషయ్య, జివి మాల్యాద్రిలు సోమవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. రాజమహేంద్రవరంకు చెందిన శతావధాన విశారద, అవధాన రాజహంసిని బిరుదులు పొందిన పుల్లాభట్ల నాగశాంతిస్వరూప ఆధ్వర్యంలో ఈ అవధాన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి ఎస్. మహేంద్ర ఫణికుమార్, పలువురు కవులు ముఖ్య అతిథులుగా ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పృచ్ఛకులుగా వేదగిరి వెంకట నరసింహరాయశర్మ వ్యవహరిస్తుండగా అష్టావధానులుగా మానేపల్లి నాగకుమారశర్మ, దూపాటి రామాచార్యులు, వేదాంతం భాస్కరమూర్తి, పాపిశెట్టి శశికుమార్, భువనగిరి పురుషోత్తం, గుడ్లూరి వెంకటేశ్వరరావు, మునగాల వెంకటలక్ష్మిలు వ్యవహరిస్తారని పేర్కొన్నారు.

ఘనంగా జాలమ్మతల్లి కొలుపులు

సింగరాయకొండ రూరల్: పాత సింగరాయకొండలో సోమవారం ఘనంగా జాలమ్మతల్లి కొలుపులు నిర్వహించారు. మూడు సంవత్సరాల కొకసారి నిర్వహించే ఈ కొలుపుల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి భక్తులు సముద్రస్నానాలు ఆచరించి అనంతరం అన్న సంతర్పం చేసి సాయంత్రం అమ్మవారిని పురవీధులలో ఊరేగింపుగా తీసుకొచ్చి బొల్లావులు, వీరదాళ్లతో యువకులు నృత్యాలు చేశారు. రాత్రికి భక్తులు ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

సబ్సిడీ రుణాల నిధుల మంజూరులో కోతలా

టంగుటూరు: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీస్ సబ్సిడీ రుణాలకు కేటాయించబడ్డ నిధుల మంజూరులో కోతలు విధిస్తూ ఇక్కడ కొత్త విధానం అమలు చేస్తున్నారని ఎంఆర్‌పీఎస్ జిల్లా కార్యదర్శి బక్కా తిరుమల రావు మాదిగ సోమవారం ఒక ప్రకటనలో అధికారులపై ఆరోపించారు. ఈవిధానం వలన ముందుగా అనుకున్న యూనిట్ స్థాపనకు నిధులు చాల వని, లబ్ధిదారులు తీవ్ర గందరగోళం అవుతున్నారన్నారు.ఇక్కడ అధికా రులు, ప్రజాప్రతినిధులు కలసి రు ణాల నిధులను ప్రాతిపదికగా తీసు కొని టార్గెట్‌కు మించి ఎక్కువ మంది లబ్ధిదారులకు పంచిపెడు తున్నారని, దీని వలన ఆయా కార్పోరేషన్ల లక్ష్యం నెరవేరడం లేదన్నారు.ప్రజలపై అభిమానం ఉంటే రుణాల టార్గెట్ ఎక్కువగా ఉండేలా ప్రభుత్వ అనుమతి తీసుకురావాలని, అలా కాకుండా కేటాయించిన నిధులనే పందారం లాగా పంచితే ఎవ్వరికీ ప్రయోజనం ఉండదన్నారు. ఈవిధానం ప్రధానంగా ఎస్సీ కార్పొరేషన్ రుణాల విషయంలోనే ఎక్కువగా పాటిస్తున్నారని,అధికారులు తమ విధానం మార్చుకోకుంటే ఉన్నతాధికారులకు పిర్యాదు చేస్తామని తిరుమలరావు హెచ్చరించారు

టీడీపీ గెలుపుతో బంగార్రాజుల ఖుషీ

కొండపి: నంద్యాల ఫలితంతో టీడీపీ పక్షాన పందెం కాసిన బంగార్రాజులు ఖుషీ, ఖుషీగా అయ్యారు. వైసీపీపై రెండు రెట్లు ఇచ్చి మరీ టీడీపీ అభిమానులు బెట్టింగ్ పె ట్టారు. తొలుత వైసీపీ తరపున బెట్టింగ్ పెట్టడానికి ఆపార్టీ అభిమానులు వెనుకడు గు వేశారు. అయితే టీడీపీ అభిమానులు రెండు రెట్లు అనడంతో బెట్టింగ్‌లకు మొ గ్గారు. దీనికితోడు వాట్సాప్‌లు, ఫేస్ బుక్‌ల లో నంద్యాల రూరల్, గోస్పాడు మండలాల్లో వైసీపీకి అధికంగా మెజార్టీ వస్తుందన్న ప్రచారం జరిగింది. ఇది నంద్యాల టౌన్‌లో టీడీపీకి వచ్చే మెజారిటీని అధిగమిస్తుం దన్న అంచనాలు వాట్సాప్‌లలో హల్‌చల్ చే శాయి. దీంతో క్రమంగా వైసీపీ శ్రేణులు పం దేలకు మొగ్గాయి. మొత్తంమీద దాదాపు 25 లక్షల రూపాయల వరకు టీడీపీ తరపున పందెం పెట్టినవారు గెలుచుకున్నారని ప్రచారం జరుగుతున్నది.

రుణాల ఎంపికకు 207 మంది హాజరు

సింగరాయకొండ : ఎంపీడీవో కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ రాయతీ రుణాలకు దరకాస్తు చేసుకున్న వారికి సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 541 మంది ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం దరకాస్తు చేసుకోగా.. ఇంటర్వ్యూలకు మాత్రం 207 మంది మాత్రమే హజరైనట్లు ఎంపీడీవో షేక్ జమీవుల్లా తెలిపారు. సుదర్శి ప్ర సాద రావు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

ప్రాణాలు తీసే మూల మలుపులు



నెన్నూరుపాడు సమీపంలో ప్రమాదకరంగా ఉన్న మూల మలుపు

నెన్నూరుపాడు(కొండపి): మండలంలోని పలు గ్రామాల వద్ద ఉన్న మూల మలుపులు ప్రమాదకరంగా తయారయ్యాయి. కొండపి నుంచి మూగచింతల వెళ్లే రూటులో పలు గ్రామాల వద్ద మలుపుల్లో ప్రమాదాలు నిత్య కృత్యమయ్యాయి. అనకర్లపూడి- నెన్నూరుపాడు గ్రామాల మధ్యన మలుపులో పూర్తిగా తారురోడ్డు దెబ్బతినిపోయి కొద్దిగా తారు రోడ్డు ఉంది. వాహన దారులు కొద్దిగా ఉన్న తారు రోడ్డుపైనే వెళ్లాలని యత్నిస్తున్నారు. ఎదురెదురుగా వచ్చే వాహనదారులు ఇరువురూ కొద్దిగా అతుక్కుని ఉన్న తారురోడ్డుపైనే వెళ్లాలనే ప్రయత్నం కారణంగా రెండు వాహనాలు గుద్దుకుని ప్రమాదాలు జరుగుతున్నాయి.

నెన్నూరుపాడు ఎస్సీ కాలనీ వద్ద ఆర్ అండ్‌బీ రోడ్డులో ఉన్న మలుపు కూడా దెబ్బతిని ప్రమాదకరంగా తయారైంది. కొండపి నుంచి మూగచింతల వరకు ఉన్న ఆర్ అండ్‌బీ తారురోడ్డు పలుగ్రామాల వద్ద దెబ్బతిన్నది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

మూల మలుపుల వద్ద వేగ నిరోధాలు ఏర్పాటు చేయాలని, తారు రోడ్డులో ఏర్పడ్డ గుంతలను పూడ్చాలని ఈ రూటులోని గ్రామాల ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవాలి



లబ్ధిదారులను ఇంటర్వ్యూ చేస్తున్న ఎంపీపీ, అధికారులు

జరుగుమల్లి: ప్రభుత్వ సంక్షేమపథకాలను సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని ఎంపీపీ పోటు పద్మావతి తెలిపారు. సోమవాథం ఎంపీడీఓ కార్యాలయ సమావేశ ప్రాంగణంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్‌ల కింద రాయితీ రుణాల మంజూరుకోసం ముఖాముఖి పరీక్ష జరిగింది. ఈ పరీక్షలకు 20 పంచాయతీల నుంచి లబ్ధిదారులు హాజరయ్యారు. గత నెల క్రితం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సమాచారం అందించారు. అయితే భారీ సంఖ్యలో లబ్ధిదారులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. మండలంలో మెత్తం మైనార్టీలకు సంబంధించి 258 మంజూరు కాగా, 1529 మంది ఆన్‌లైన్ నందు దరఖాస్తు చేసుకున్నారు. ఇంటర్వ్యూలకు 1520 మంది వరకు హాజరయ్యారు. కార్యక్రమంలో బ్యాంకర్లు డి.నరసింహుడు, రాఘవేంద్రరావు, కె.ప్రసాద్, కె.ప్రవీణ్‌కుమార్, టి.లింగరాజు, టి.మహాలక్ష్మీ, ఎస్.రమేష్ జన్మభూమి కమిటీ సభ్యులు ఎంపికలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం కిటకిటలాడింది. 7టీంలుగా ఏర్పడి లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు.



ఊరేగుతున్న వినాయకుడు

కోలాహలంగా గణనాథుల నిమజ్జనం

మర్రిపూడి : గణేష్ నిమజ్జనత్సోవం సోమవారం మండలంలోని పలుగ్రామాల్లో కోలాహలంగా జరిగింది. 3 రోజుల పాటు పూజలు అందుకున్న గణనాథుడును భక్తులు ప్రత్యేక అలకరించిన ట్రాక్టర్లలో నుంచి నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా మర్రిపూడిలో ఏర్పాటు చేసిన 7 వినాయక విగ్రహాలను గ్రామంలో ఊరేగించారు. గ్రామోత్సవంలో యువతీ యువకులు, మహిళలు, గులాములు చల్లుకుంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు. మేళాతాళాలు, డప్పు వాద్యముల మధ్య గణనాథుల నిమజ్జనం సందడిగా జరిగింది. గ్రామాల్లో నిమజ్జత్సోవ కార్యక్రమాలు ప్రశాంతంగా ముగియడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

విజయవాడకు తరలిరండి : ఏపీటీఎఫ్

సింగరాయకొండ : సీపీఎస్ పించన్ విదానాన్ని రద్దు చేయాలని సెప్టంబర్ 1 విజయవాడలో జరిగే కార్యక్రమానికి ఏపీటీఎఫ్ మద్దతు ఇస్తుందని జిల్లా ఎపీటీఎఫ్ ఉపాధ్యక్షుడు తలారీ సుబ్బారావు పెర్కొన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఏపీటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు అంబటి బ్రహ్మయ్య, ప్రసాద్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

వర్షంతో సజ్జ పంటకు మేలు



పాల కంకి దశలో ఉన్న సజ్జ

పెట్లూరు (కొండపి): వర్షాలతో సజ్జ పైరుకు మేలు జరిగింది. మండలంలోని జాళ్లపాలెం గ్రామంలో 10 ఎకరాలు, పెట్లూరులో దాదాపు 200 ఎకరాల్లో సజ్జ పంటను ఆయా గ్రామాల రైతులు సాగు చేశారు. నాలుగు నెలలు ఫలన కాలం కలిగిన సజ్జ పైరు తక్కువ పెట్టుబడితో లాభాలను ఇస్తుంది. ప్రస్తుతం సజ్జ పాలకంకి దశలో ఉంది. పక్షం రోజుల్లో కురిసిన వర్షాలుతో సజ్జ ఊపందుకుంది. ప్రస్తుతం ఆశాజనకంగా ఉందని రైతులు తెలిపారు. పాలకంకి దశలో ఉన్నందున అడపి పందుల బెడద ఉంటుందని రైతులు తెలిపారు. ఇందుకు సజ్జ చేను చుట్టూ చీరలు, ముళ్ల కంపలతో కంచె ఏర్పాటు చేసుకుంటున్నామని పెట్లూరుకు చెందిన రైతు రమణయ్య తెలిపారు. కంకిదశలో ఉన్నపుడు అడవి పందులు, పక్షుల తాకిడి సజ్జకు ఎక్కువగా ఉంటుందని దాదాపు నెల రోజులు తగిన జాగ్రత్తలు తీసుకుంటామని వివరించారు. వర్షాల వల్ల నష్టం ఏమీ ఉండదని కాటుక కంకులు, తాలు కంకులు వచ్చే అవకాశం లేదని మండల వ్యవసాయాధికారి వి. రాము తెలిపారు. రెండు గ్రామాల్లో రైతులు వేసిన సజ్జ ఆశాజనకంగా ఉందన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన



కార్యకర్తలకు సూచనలిస్తున్న సీడీపీవో ఉమ

సింగరాయకొండ రూరల్: పట్టణంలోని స్థానిక అంబేద్కర్‌నగర్ పరిధిలో అంగన్‌వాడీ కేంద్రం వద్ద సోమవారం సీడీపీవో ఉమ అనుబంధ పౌష్టికాహారం, ఆహారంలో వైవిధ్యత గురించి సెక్టారు అంగన్‌వాడీ కార్యకర్తలకు సమావేశం నిర్వహిం చారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 6 నెలలు దాటిన చిన్నారులకు ఏవిధంగా పౌష్టికాహారం అందించాలనే దాని గురించి వారికి సూచించారు. మార్జిన్ నెం9 ప్రకారం అంగన్‌వాడీ కార్యకర్తలకు కూడా వారి పరిధిలోని సెంటర్‌లలోని గర్భవతులు, బాలింతలకు సంబంధించిన ఆహారం గురించి, పరిశుభ్రతల గురించి తెలియజేశారు. అన్న అమృతహస్తం కింద పౌష్టికాహారం అందజేయాలని సూచించారు. అం కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రతి ఒక్క కేంద్రం వద్దా మొక్కలను నాటా లని ఆమె కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ సుభాషిణి, 24 సెక్టార్‌లలోని అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా నగదు అందజేత

సింగరాయకొండ రూరల్: సోమరాజుపల్లి పంచాయతీ పరిధిలో టిపినగర్ లోని సోమవారం సీహెచ్.వీరయ్య (51) సహజమరణం చెందాడు. చంద్రన్న బీమాలో సభ్యుడు కావడంతో వీరయ్య కుటుంబానికి గ్రామ కన్వీనర్ శీలం సుబ్రమణ్యం రూ.5వేలు అందజేశారు. ఆయనతోపాటు బీమా మిత్ర శ్రీదేవి ఉన్నారు.

103 మందికి వైద్య పరీక్షలు

కట్టావారిపాలెం (కొండపి): మన ఊరి వికాసం ఆధ్వర్యంలో కిమ్స్ వైద్య బృందం సోమవారం కట్టావారిపాలెంలో ఉచిత వైద్య శిబిరం జరిగింది. ఈ శిబిరంలో 103 మంది రోగులకు కిమ్స్ ఆస్పత్రి వైద్య నిపుణుడు డా. నందకిషోర్ పరీక్షలు నిర్వహించి, రోగులకు ఉచితంగా మందులు అందజేశారు. 26 మంది రోగులకు ఉచితంగా ఈసీజీ పరీక్షలు 42 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో కిమ్స్ సిబ్బంది 10 మంది, కిమ్స్ పీఆర్వో ఎన్. మల్లికార్జునరావు పాల్గొన్నారు.



నిమజ్జనోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే స్వామి

ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

జరుగుమల్లి: వినాయక చవితి పండుగ సందర్భంగా గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణనాథుని విగ్రహాల వద్ద ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. మండలంలోని కొత్తపాలెం గ్రామంలో వినాయకుని వద్ద కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆయన తోపాటు జడ్‌పిటిసి గాలి పద్మావతి, తెదేపా కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం మధ్యాహ్నం జరుగుమల్లికి చెందిన గణనాథుని విగ్రహాలు పాకల సముద్ర తీరానికి తరలించారు. కార్యక్రమంలో జరుగుమల్లి సర్పంచ్ జి. హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

అరకొర నిధులు - అసంపూర్తి భవనాలు

లక్షలాది రూపాయల ప్రజాధనం నిరుపయోగం

మర్రిపూడి : అధికారుల అనలోచిత నిర్ణయాలు కారణంగా లక్షలాది రూపాయలు ప్రజాధనం నిరుపయోగంగా మారుతోంది. అరకొర నిధులు మంజూరు చేస్తుండడంతో అభివృద్ధి పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. పూర్తిస్థాయిలో నిధులు మంజూరు కాకపోవడంతో మండలంలో గత రెండేళ్లుగా పలు ప్రభుత్వ భవనాలు అసంపూర్తిగా నిలిచిపోయాయి. దీంతో ప్రభుత్వం లక్ష్యం నెరవేరక పోవడమే కాకుండా అసంపూర్తి భవనాలు ఆయా గ్రామ ప్రజలను వెకిరిస్తున్నాయి. అధికారుల అసంబద్ధ నిర్ణయాలను తేటతెల్లం చేస్తున్నాయి. మండలంలోని గుండ్లసముద్రం, రాజుపాలెం ఎస్టీ కాలనీలలో అంగన్‌వాడీ భవనాలు రెండేళ్లుగా పైగా అసంతృప్తిగా నిలిచిపోయి అలంకార ప్రాయంగా కనిపిస్తున్నాయి. టీడీపీ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తరువాత రూ.13లక్షల వ్యయంతో ఈ 2 భవనాల నిర్మాణపనులు ప్రారంభమయ్యాయి. నిధులు సరిపోకపోవడంతో భవనాలకు స్లాబ్ వేసి కనీసం తలుపులు కూడా అమర్చకుండా అసంపూర్తిగా వదిలివేశారు. దీంతో గుండ్లసముద్రం అంగన్‌వాడీ భవనాన్ని స్థానికులు వ్యవసాయ పనిముట్లను పంట ఉత్పత్తులను నిల్వ చేసుకొనేందుకు గొడౌన్‌లో వినియోగిస్తున్నారు. దీనికి తోడు తలుపు లేకపోవడంతో అసాంఘిక కార్యక్రమాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. రాజుపాలెం ఎస్టీ కాలనీలో గొర్రెల మందలను భవనంలోనికి తోలి గొర్రెల దొడ్డిగా మార్చారు. ఆ రెండు గ్రామాలలో అంగన్‌వాడీ పిల్లలు చాలీచాలని ఇరుకు గదుల్లో మగ్గి పోవలసి వస్తుంది. గుండ్లసముద్రంలో పాడుబడిన పాఠశాల భవనంలో అంగన్‌వాడీ కేంద్రం నిర్వహిస్తున్నారు. వలాయపాలెంలో రెండేళ్ల క్రితం ఎస్సీ కాలనీలో నిర్మించిన సామాజిక భవనం నిధుల కొరత కారణంగా అసంపూర్తిగా ఉంది. దీంతో ఆ కాలనీ వాసులు సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకొనేందుకు అవస్థలు పడుతున్నారు.

జువ్విగుంట, వేమవరం, తంగేళ్ల గ్రామాలలో పంచాయతీ భవనాలు కూడా అసంపూర్తిగా నిలిచిపోయాయి. ఇప్పటికైనా అధికారులు భవనాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు అవసరమైన నిధులు కేటాయించవలసి ఉంది. లేకపోతే లక్షలాది రూపాయలు ప్రజాధనం నిరుపయోగం అవడమే కాకుండా అసంపూర్తి భవనాలు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారే ప్రమాదం ఉంది.

నంద్యాల గెలుపుపై టీడీపీ సంబరాలు

అభివృద్ధికి ప్రజలిచ్చిన తీర్పు
ఎమ్మెల్యే స్వామి



కేక్ కట్ చేసి తినిపించుకుంటున్న ఎమ్మెల్యే స్వామి, దామచర్ల సత్య తదితర నాయకులు



కొండపిలో కేక్ పంచుతున్న టీడీపీ మండల అధ్యక్షుడు బొడ్డపాటి యల్లమంద నాయుడు

సింగరాయకొండ రూరల్: నంద్యాలలో టీడీపీ అభ్యర్థి మన విజయం రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న కృషికి నిదర్శనం అని ఎమ్మెల్యే స్వామి అన్నారు. పాతసింగరాయకొండలో సోమవారం కొలుపులకు హాజరై సర్పంచ్ గాలి బొల్లయ్య గృహాంలో ఎమ్మెల్యే, దామచర్ల సత్యనారాయణ, టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్స్, మిఠాయిలు పంచి పెట్టారు. పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాట్లాడుతూ ఒక్క నంద్యాలే కాదు రాష్ట్రంలో ఏవైపు చూసినా టీడీపీ అభివృద్ధిని ప్రతిపక్ష పార్టీలు ఓర్వలేకపోతున్నాయన్నారు. అభివృద్ధికి ప్రజలు ఇచ్చిన తీర్పుగా ఆయన అభివర్ణించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు వేల్పుల శింగయ్య, ప్రధాన కార్యదర్శి సుదర్శి ప్రసాదరావు, పట్టణాధ్యక్షులు తన్నీరు రామకృష్ణ, మాజీ మండలాధ్యక్షుడు బీమకుర్తి వెంకటేశ్వర్లు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ సన్నెబోయిన శ్రీనివాసులనాయుడు, మాజీ సర్పంచ్ ఎస్‌కె సందాని బాషా, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు పొనుగోటి కొండయ్య, కూనపరెడ్డి సుబ్బారావు, శీలం సుబ్రమణ్యం, గ్రామ నాయకులు గాలి హరిబాబు, మించల బ్రహ్మయ్య, కొట్టే కోటేశ్వరరావు పాల్గొన్నారు.

కొండపి: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భారీ విజయం సాధించడంతో టీడీపీ కార్యకర్తలు, నాయకులు సోమవారంనాడు ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు. కార్యకర్తలు బాణా సంచా కల్చారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు, జన్మభూమి మండల కమిటీ మెంబర్ బొడ్డపాటి యల్లమంద నాయుడు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గోనుగుంట వెంకటేశ్వర్లు, పెరిదేపి సర్పంచ్ చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, తెలుగు యువత నాయకుడు చింతల వెంకట్రావు, దేపూరి సుబ్బారావు, బూదవాటి సోమయ్య, ఈదర కిరణ్‌కుమార్, నేతి రవికుమార్, ఖాయేషా, ముసునూరి వెంకటేశ్వర్లు, రావిపాటి సీతమ్మ, టీడీపీ కార్యదర్శి యనమద్ని వెంకటేశ్వర్లు, ఎస్సీ, ఎస్టీసెల్ జిల్లా మానిటరింగ్ కమిటీ మెంబర్ యనమద్ని వెంకటేశ్వర్లు, చింతల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై నంద్యాల ఓటర్లు సరైన తీర్పు నిచ్చారని కొండపి ఏఎంసీ చైర్మన్ రామయ్య చౌదరి అన్నారు. సోమవారంనాడు ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ప్రతిపక్షనేత, వైసీపీ నాయకుల నోటిదురుసుతనానికి నంద్యాల ఓటర్లు తగిన బుద్ధి చెప్పారన్నారు. 2019 సాధారణ ఎన్నికల్లో కూడా టీడీపీ విజయం సాధిస్తుందన్నారు. సమావేశంలో తిప్పారెడ్డి క్రిష్టారెడ్డి, మారెడ్డి సుబ్బారెడ్డి, నరసారెడ్డి, వెంకట రఘునాథ్‌బాబు పాల్గొన్నారు.

జరుగుమల్లి: నంద్యాలలో టీడీపీ గెలుపుపై స్థానిక నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఎంపీపీ పోటు పద్మావతి, టీడీపీ మండల కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు, సర్పంచ్‌లు కె.ప్రభుదాసు, చదలవాడ బ్రహ్మం, నాయకులు పోటు పెదబాబు, దగ్గుమాటి సుబ్బారెడ్డి, వెంకటనరసింహం, నరాల సోమయ్య, నలమోతు వెంకటేశ్వర్లు, యెనిమిరెడ్డి పెదవెంకటేశ్వరరెడ్డి, బత్తిన కిష్టారావు, ఆరికట్ల రమణయ్య పాల్గొన్నారు.

మర్రిపూడి : నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడం పట్ల పార్టీ కార్యకర్తలు సోమవారం సంబరాలు జరుపుకున్నారు. పలు గ్రామాల్లో బాణసంచాకాల్చి ఆనందాన్ని పంచుకున్నారు. ముందుగా బస్టాండ్ సెంటర్‌లో ఉన్న ఎన్టీఆర్, దామచర్ల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఎర్రమోతు శ్రీనివాసులు మాట్లాడుతూ నంద్యాల ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ విజయ ఢాకా మోగిస్తుందని చెప్పారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు టి నరసింహారావు, మండల టీడీపీ అధ్యక్షులు చేరెడ్డి నరసారెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు జి. హనుమారెడ్డి, కాకర్ల ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ రేగుల వీరనారాయణ, ఎంపీటీసీ సభ్యులు కిలారి ఆంజనేయులు, టీడీపీ నాయకులు లెక్కల భాస్కరచౌదరి, ఎం రామారావు తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరు: చంద్రబాబు న్యాయకత్వంలోని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి నంద్యాల గెలుపు అక్కడి ప్రజలు ఇచ్చిన విజయమని ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్ అన్నారు. నంద్యాలలో టీడీపీ విజయం సాధించిన సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేశారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో మండల అ ధ్యక్షుడు కామని విజయకుమార్, జడ్పీటీసీ పటాపంజుల కోటేశ్వ రమ్మ, ఎంపీటీసీలు భారతి, పద్మ, టీడీపీ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, కామని శ్రీను, ఈదర ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

పొన్నలూరు: టీడీపీ గెలుపుపై పొన్నలూరులోని ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఆయనకు నివాళులర్పించి, స్వీట్లు, మిఠాయిలు పంచారు. ఈ సంద ర్భంగా మండల టీడీపీ నాయకులు మా ట్లాడుతూ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని అన్నారు. కాకినాడలో కూడా టీడీపీదే విజయమన్నారు. కార్యక్రమంలో మాజీ కన్వీనర్ మం డవ ప్రసాదు, కర్ణా కోటిరెడ్డి,మన్నెం వెం కటే శ్వర్లు, సన్నమూరి నరసింహారావు, నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మర్రిపూడిలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసిన నాయకులు



జరుగుమల్లిలో టీడీపీ నాయకుల సంబరాలు

నారాయణస్వామి ఆదాయం లెక్కింపు

సీఎస్‌పురం(పామూరు) : ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి ఆలయానికి ఆదివారం ఆదాయం రూ.74,959లు వచ్చినట్లు దేవస్థానం ఈవో కేపీవీ ప్రసాద్ తెలిపారు. దర్శనం టిక్కెట్లద్వారా రూ. 27వేలు, తీర్థప్రసాదాలకు రూ. 15,300లు, ఇతర విరాళాలు రూ.1,032లు, శాశ్విత అన్నదానానికి రూ. 31,627లు రాగా బెంగుళూరుకు చెందిన దోనపాటి కృష్ణారెడ్డి, వెంకటలక్ష్మమ్మ దంపతులు రూ.5001లు, విజయవాడ సీతానగరానికి చెందిన బాలిబోయిన నాగయ్య, ఆదిలక్ష్మమ్మ దంపతులు రూ. 5016లు, సీఎస్‌పురానికి చెందిన జీలకర నారాయణమూర్తి, అంజలీదేవి దంపతులు రూ. 3,500లు చొప్పున విరాళాలు అందజేసినట్టు ఈవో తెలిపారు.

ఇంటర్వ్యూ



జీవీ మోహన రావు, ఆర్‌డబ్ల్యూస్ ఏఈ, పామూరు.

మంచినీటి పథకాల అభివృద్ధికి నిధులు

ప్ర : నీటి పథకాలకు నిధులు మంజూరయ్యాయా?

స : మండలంలోని ఐదు గ్రామాల్లో వాటర్ ట్యాంకుల అభివృద్ధికి రూ. 28లక్షలు మంజూరయ్యాయి. వాటితో ట్యాంకుల చుట్టూ కాంపౌండ్‌వాల్, ఇంటింటికి నీటి కొళాయిలు ఏర్పాటుచేస్తాం.

ప్రశ్న : మండలంలో నీటి ఎద్దడి నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

సమాధానం : ప్రస్తుతానికి మండలంలో మంచినీటి పథకాలు బాగానే పనిచేస్తున్నాయి. ఎక్కడా నీటి ఎద్దడి లేదని, ఒక వేళ ఉంటే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా మంచినీటిని సరఫరా చేస్తాం.

ప్ర : మండలంలో మంచినీటి పథకాలు ఎన్ని ఉన్నాయి?

స : మండలంలో 974 చేతి పంపులు, 24 పీడబ్ల్యూడీ స్కీమ్‌లు, 43 ఎన్‌టీడబ్ల్యూస్, 58 డీప్‌బోర్లు ఉన్నాయన్నారు.

ప్ర : చేతి పంపుల మరమ్మతులకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

స : చేతిపంపుల మరమ్మతులకు అవసరమైన సామగ్రి అందుబాటులో ఉంది. అలాగే ఇద్దరు మెకానిక్‌లను కూడా అందుబాటులో ఉంచాము.

ప్ర : మరుగుదొడ్ల నిధుల మంజూరు వ్యవహారం ఎలా ఉంది?

స : స్వచ్ఛభారత్ కింద 3254 మరుగుదొడ్లు మంజూరయ్యాయి. త్వరలోనే లబ్ధిదారుల బ్యాంకు అకౌంట్లలో నిధులను జమచేస్తాం.

- పామూరు

ట్రాఫిక్ జామ్!

రోడ్డుకు అడ్డంగా వాహనాలు
రాకపోకలకు ఇక్కట్లు



ఎమ్మెస్సార్ రోడ్డులో నిలిచిన లారీ, వ్యాన్

కనిగిరి : కనిగిరి పరిసర ప్రాంతాల్లో నిత్యమూ ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది.ప్రధాన రోడ్లపై భారీ వాహనాలను నిలుపుదల చేసి లోడింగ్,అన్‌లోడింగ్ చేస్తుండడంతో ఈ సమస్య తలెత్తుతోంది. బోడ్డుచావిడి రోడ్డు నుంచి శ్రీనివాస మహాల్ సెంటర్ వరకు, ఎమ్మెస్సార్ రోడ్డు, కోట్లబజార్‌లో వాహనాల రద్దీ నెలకొంటుంది. చెప్పుల బజార్‌లోను, ఓవీరోడ్డులోను ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. కొబ్బరి బొండాల లారీలు, సిమెంట్ లారీలు పగటి పూట రోడ్లపై గంటలు తరబడి నిలుపుదల చేయడంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. శ్రీనివాసమహాల్ సెంటర్‌లో సోమవారం కొబ్బరి బొండాల లారీ గంటల తరబడి నిలుపుదల చేసి అన్‌లోడింగ్ చేయడంతో ట్రాఫిక్ జామ్ నెలకొంది. దీంతో పలువురు అందోళన వ్యక్తం చేశారు. తరచూ ఇదే పరిస్థితి నెలకొంటుందని పలువురు వాపోయారు. రాత్రి 10గంటల తరువాత లోడింగ్, అన్‌లోడింగ్ చేసుకుంటే ఎలా సమస్య ఉండదని పలువురు సూచిస్తున్నారు. కొట్లబజార్‌లోను, చెప్పుల జబార్‌లోను, ఓవీరోడ్డులోను సిమెంట్ లారీలను నిలుపుదల చేయడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. భారీ వాహనాలు రోడ్లపై గంటల తరబడి నిలిచిపోతున్నా, పోలీసులు పట్టించుకోవడం లేదు. భారీ వాహనాలను రాత్రి పూట మాత్రమే ప్రధాన రోడ్లలోకి అనుమతించాలని వారికి పలువురు సూచిస్తున్నారు.



కనిగిరిలో స్తంభించిన ట్రాఫిక్ జామ్

ఆట స్థలం కేటాయించాలని వినతి

పామూరు : తమకు తక్షణం ఆట స్థలం కేటాయించాలని పామూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు కోరుతున్నారు. ఆటస్థలం లేకపోవడంతో క్రీడా రంగానికి దూరమవుతున్నామని, స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ప్రభుత్వ స్థలంలో కొంత స్థలాన్ని ఆట స్థలం కోసం కేటాయించాలని సర్పంచ్ డీవీ మనోహర్‌కు సోమవారం వారు వినతి పత్రం అందజేశారు. దీనికి స్పందించిన సర్పంచ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కదిరి బాబూరావు సహకారం మేరకు ఆటస్థలం ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం పంపిణీ

పామూరు : నర్రమారెళ్ళ ప్రాథమికోన్నత పాఠశాలలో 125 మంది విద్యార్థులకు ఎంపీటీసీ సభ్యుడు గుంటుపల్లి సుబ్బలక్ష్మమ్మ, సుబ్బరాయుడు దంపతులు సోమవారం పౌష్టికాహారం పంపిణీ చేశారు. వారి సేవలు స్ఫూర్తిదాయకమని హెచ్‌ఎం ఎం.ముసలయ్య పేర్కొన్నారు. దాతల సహకారంతో ఇంగ్లీష్ మీడియం ఏర్పాటు చేసి విద్యాబోధన సాగిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పీ. రమేష్, జీ. రవీంద్రబాబు, చంద్రమౌళి, వినోద్ పాల్గొన్నారు.

న్యాయ సేవాధికార సేవలపై ప్రచారం

ఒంగోలు నగరం: జిల్లా న్యాయసేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా న్యాయ సేవలు పొందే అవకాశం ఉందని, దీనిపై విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా న్యాయ సేవాధికార కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి టి.రాజావెంకటాద్రి అ న్నారు. స్థానిక స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలోని సమావేశం హాలులో సోమవారం సాయంత్రం జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. న్యాయసేవాధికార సం స్థ ద్వారా ఎస్సీలు, ఎస్టీలు, మహిళలు, అ క్ర మ రవాణాకు గురయినవారు ఉచితంగా న్యా య సేవలు పొందే అవకాశం ఉందన్నారు. మహిళలు సివిల్ కేసులకు సంబంధించి ఉచి త సేవలు పొందే సమయంలో రాజీమార్గమే మేలన్నారు. మహిళలకు న్యాయం అందించే దిశగా న్యాయసేవాధికార సంస్థ కృషి చేస్తుందన్నారు. బాల్య వివాహాలు నిలుపుదల చేయటంలో, అక్రమ రవాణాను అడ్డుకోవటంలో ఎదురయ్యే న్యాయపరమైన సమస్యల పట్ల కూడా తగిన అవగాహన కలిగి ఉండాలని ఆయన కోరారు.

లారీ డ్రైవర్ హల్‌చల్

గిద్దలూరు : మద్యం మత్తులో ఓ లారీ డ్రైవర్ హల్‌చల్ చేశాడు. నంద్యాల వైపు నుంచి మార్కాపురం వైపునకు లోడుతో వెళుతున్న లారీ దిగువమెట్ట వద్ద ఆదివారం అర్ధరాత్రి ఆగి ఉన్న మరో లారీని ఢీకొట్టింది. బాగా తాగి ఉన్న డ్రైవర్ ఆపకుండా గిద్ద లూరు మీదుగా తాటిచెర్లమోటు వద్దకు వచ్చి చెక్‌పోస్టు గేటును కూడా ఢీకొట్టాడు.

అంధకారంలో రైలు బోగీలు

గిద్దలూరు : కాచిగూడ నుంచి గిద్దలూరు మీదుగా గుంటూరు వెళ్లే ప్యాసింజర్ రైలులో లైట్లు వెలగకపోవడంతో బోగీలన్నీ చిమ్మ చీకటిగా మారాయి. దీంతో ప్రయాణికులు ఆం దోళన చెందారు. రైలులోని 6 బోగీల్లో లైట్లు వెలుగక అంధకారంలో ఉన్నామని, రైల్వే సిబ్బందికి చెప్పినా పట్టించుకోలేదని ప్రయాణికులు సోమవారం రాత్రి విలేఖర్లకు ఫోన్లలో తెలిపారు.

వ్యవసాయ భూములు మంజూరు చేయాలి

పామూరు : తమకు వ్యవసాయభూమి కేటాయించాలని కోరుతూ మోపాడు గంగానగర్‌కు చెందిన ఎస్టీలు కోరారు. తహసీల్దార్ వై. మేర్సికుమారికి సోమవారం వారు వినతి పత్రాన్ని అందజేశారు.మోపాడు గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 566లో ప్రభుత్వభూమి ఖాళీగా ఉన్నందున దానిని కేటాయిస్తే తాము జీవనోపాధిని మెరుగుపరుచుకుంటామని ఆర్. మాలకొండయ్య, గంగయ్య,ఆర్. శ్రీవాణి, అడివయ్య, పీ. అంజలీ, రత్తమ్మ,కొండయ్య తదితరులు తహసీల్దార్‌కు చెప్పారు.

ఉపాధి బిల్లుల చెల్లింపునకు డిమాండ్

హనుమంతునిపాడు : ఉపాధి కూలీలకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఉపాధి కూలీల సమస్యలపై హాజీపురం, దొడ్డిచింతల, హనుమంతునిపాడు,హనుమంతాపురం, తిమ్మారెడ్డిలో ఆయన పర్యటించారు. సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో అవస్థలు పడుతున్నామని వారికి కూలీలు వివరించారు. మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలకు సంబంధించిన బిల్లులు నేటికి చెల్లించలేదన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి వెంటనే బిల్లులు చెల్లించాలని కోరారు.

లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు

పీసీపల్లి : సబ్సిడీ పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీవో డీ సురేష్‌బాబు ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు జరిగాయి. 421 మంది దరఖాస్తుదారులు అన్‌లైన్ ద్వారా ఎస్సీ కార్పొరేషన్‌కు దరఖాస్తు చేసుకోగా, 271 మంది ఇంట ర్వ్యూలకు హాజరయ్యారు. జన్మ కమిటీ సభ్యులు, బ్యాంకు అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు.



వినతి పత్రం ఇస్తున్న మోపాడు గ్రామస్థులు

ఆక్రమణలను అడ్డుకోవాలి

పామూరు : ఆక్రమణలను అడ్డుకోవాలని కోరుతూ వైసీపీ నాయకులు గంగసాని హుస్సేన్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు సీహెచ్ రామయ్య, మాలకొండయ్య తదితరులు సోమవారం తహసీల్దార్ వై. మేర్సికుమారికి వినతిపత్రం అందజేశారు. మన్నేరువాగుకు వేసి వున్న కట్టను చదును చేస్తే కట్ట తెగిపోయే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అయితే కొందరు ఆక్రమణ దారులు దౌర్జన్యంగా చదును చేస్తున్నారని వివరించారు. 1996 నాటి వరదల్లో 176 మంది చనిపోయారని, అలాంటి విపత్తు మళ్లీ జరగకుండా చూడాలని వారు కోరారు.

స్వచ్ఛ భారత్‌కు సహకరించాలి

పామూరు : స్వచ్ఛభారత్‌కు ప్రజా సహకారం ఎంతో అవసరమని ఏఎంసీ ఛైర్మన్ దారపనేని చంద్రశేఖర్, సర్పంచ్ డీవీ మనోహర్ అన్నారు. స్థానిక ఆల్ఫా హైస్కూల్ నిర్వాహకులు గ్రామపంచాయతీ కార్యాలయానికి పారిశుధ్య కార్యక్రమాల అవసరాల కోసం రూ. 25వేలు విలువ చేసే ఇనుప రిక్షాను, ప్లాస్టిక్ డ్రమ్‌లను ఏఎంసీ ఛైర్మన్ దారపనేని ఆధ్వర్యంలో సర్పంచ్ డీవి మనోహర్‌కు హైస్కూల్ ప్రిన్సిపాల్ సీహెచ్ జయరామిరెడ్డి సోమవారం బహుకరించారు.సంపూర్ణ పారిశుధ్య కార్యక్రమాలకు రిక్షాలు ఎంతో అవసరమని చెప్పారు.ఆల్ఫా సిబ్బంది సీహెచ్ రాజమోహన్‌రెడ్డి, బెల్లంశెట్టి సుధాకర్ పాల్గొన్నారు.



రిక్షాను బహూకరిస్తున్న 'ఆల్ఫా' ప్రతినిధులు

ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం

కనిగిరి : ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం చేస్తామని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్. రామచంద్రారెడ్డి చెప్పారు. సోమవారం యూటీఎఫ్ సభ్యత్వ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఉపాధ్యాయ సమస్యలను తమ సంఘం పోరాట పటిమతోనే పరిష్కరిస్తుందని చెప్పారు. వారి సంక్షేమానికి మరింత బాధ్యతగా పనిచేస్తామని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ అనిమిరెడ్డి రామిరెడ్డి, షేక్ ఖాజారహంతుల్లా, ఎస్. నారాయణరెడ్డి, రాము, సత్యనారాయణ, పదిలం బాబు, తిరుపతయ్య,కృష్ణమూర్తి, ఖాజాహుస్సేన్, మన్నం శ్రీనివాసులు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

కనిగిరిని సస్యశ్యామలం చేయండి

కనిగిరి : వెలిగొండ ప్రాజెక్టుతో కనిగిరి ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని రైతు సంఘ నాయకులు వీరపనేని చెన్నయ్య చౌదరి కోరారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాగార్జున సాగర్ కుడి కాల్వ రెండో దశ నిర్మాణంతో ప్రకాశం - నెల్లూరు జిల్లాల దశ తిరుగుతుందని భావించిన ప్రజలకు నిరాశే ఎదురవుతుందన్నారు.ఉదయగిరి కాలువ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. కనిగిరి నియోజకవర్గంలోని ఉమ్మన్నపల్లి సమీపంలో వెలిగొండతో సొరంగాన్ని నిర్మించి కుడి కాల్వ ఉదయగిరికి, ఎడమ కాల్వ వేములపాడు,గొట్లగట్టు ప్రాంతానికి నీరు పారుదలయ్యేలా నిర్మిస్తున్నారన్నారు.

ధర్మమే గెలిచింది

జగన్ మాటలు నిజమయ్యాయి : నంద్యాల ఫలితాలపై కదిరి వ్యాఖ్య



కనిగిరి : వైసీపీ అధినేత జగన్ చెప్పిన విధంగా నంద్యాల ఉప ఎన్నికల్లో ధర్మమే గెలిచిందని ఎమ్మెల్యే కదిరి బాబూరావు అన్నారు. నంద్యాలలో టీడీపీ విజయం సాధించిన సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. సీఎం చంద్రబాబు గత మూడేళ్లలో చేపట్టిన అభివృద్ధి పథకాలే విజయానికి సోపానాలుగా నిలిచాయని పేర్కొన్నారు. నంద్యాల ఎన్నికలు వైసీపీకి బుద్ధి చెప్పాయన్నారు. 2019 ఎన్నికలకు నంద్యాల ఉప ఎన్నిక రెఫరెండంగా నిలిచిందన్నారు. రానున్న ఎన్నికల్లోనూ టీడీపీ విజయ ఢంకా మ్రోగిస్తుందన్నారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లోను టీడీపీ ఘన విజయం ఖాయమన్నారు.

జగన్‌కు బుద్ధి చెప్పారు. : ఎరిక్షన్‌బాబు

కనిగిరి : గత మూడేళ్ళలో సీఎం చంద్రబాబు రాష్ట్రంలో చేపట్టిన సంక్షేమ పథకాలే నంద్యాలలో టీడీపీ విజయానికి సోపానంగా నిలిచిందని లిడ్‌క్యాప్ చైర్మన్ గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల ఫలితం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ అధినేత వైయస్ జగన్ నంద్యాల నియోజకవర్గంలోనే 13 రోజులు పడిగాపులు పడినా అక్కడి ప్రజలు టీడీపీకే పట్టం కట్టారని చెప్పారు. టీడీపీ గెలుపుతో వైసీపీకి నూకలు చెల్లాయన్నారు. 2019 ఎన్నికల్లోనూ టీడీపీ విజయం ఖాయమన్నారు. ఎన్నికల ప్రచారంలో సీఎం చంద్రబాబును ఇష్టానుసారంగా మాట్లాడిన వైసీపీ అధినేత జగన్‌కు నంద్యాల ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారన్నారు.

పామూరులో అన్నదానం

పామూరు : వినాయక మండపాల వద్ద భక్తులకు శుక్రవారం అన్నదానం చేశారు. తూర్పు వీధి, సీతారామతోట, అంకాలమ్మదేవస్థానం వద్ద, ఆకుపాటి రమణయ్య ఇంటి వద్ద ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఆకుపాటి రమణయ్య, మద్దిశెట్టి వెంకటేశ్వర్లు, నరసింహరావు, సర్వేయర్ శ్రీనివాసులు, ఆకుపాటి వెంకటేష్, చెన్నయ్య, వార్డు సభ్యుడు తిరుపాలు, ఓగూరి నరసింహరావు, గుత్తి రాజా పాల్గొన్నారు.

నేడు వినాయక విగ్రహాల నిమజ్జనం

పామూరు : పామూరులో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను మంగళవారం స్థానిక పామూరు పాత చెరువులో నిమజ్జనం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మండలంలో 32 విగ్రహాలు ఏర్పాటు చేసినట్లు అంచనా. మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి నిమజ్జనోత్సవాలు ప్రారంభమవుతాయని నిర్వాహకులు తెలిపారు.

లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు



దరఖాస్తులు పరిశీలిస్తున్న అధికారులు

వెలిగండ్ల : స్వయం ఉపాధి పథకాలు అమలు కోసం లబ్ధిదారుల ఎంపికకు సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించగా, 364 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఎస్సీలు 214 మంది, బీసీలు 103, కాపులు 31, ఎస్టీ 8, మైనార్టీ 8 మందిని రుణ పథకాలకు అధికారులు ఎంపిక చేశారు. ఎంపీడీవో రామ్మోహన్‌రెడ్డితోపాటు బ్యాంకు అధికారులు దరఖాస్తుదారుల పత్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ ముక్కు జయరామిరెడ్డి, వైస్ ఎంపీపీ గుంటక తిరుపతిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు రామన తిరుపతిరెడ్డి, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, గోనా ప్రతాప్, ఆకుల రాజ్‌కుమార్ నాయుడు, చిలకల మంగమ్మ పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందించండి

వెలిగండ్ల : అంగన్‌వాడీ కేంద్రాలను కార్యకర్తలు సక్రమంగా నిర్వహించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పార్వతి సూచించారు. స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. పిల్లలకు పౌష్టికారం సక్రమంగా అందించాలని, చిన్నారుల ఎత్తు,బరువుల సమాచారాన్ని రికార్డుల్లో నమోదు చేయాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు.

ముగ్గుల పోటీలు

పామూరు : ఇనిమెర్ల ఎస్సీకాలనీలో వినాయక చవితి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. సుమారు 50 మంది మహిళలు పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారు విజేతలకు మంగళవారం బహుమతులు అందజేస్తున్నట్టు నిర్వాహకుడు వై. తిరుపతయ్య తెలిపారు.

సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు

కనిగిరి టౌన్ : స్వయం ఉపాధి పథకాల దరఖాస్తుదారులకు సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్సీ కార్పొరేషన్ 157 యూనిట్లు మంజూరు చేయడంతో 558 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారి లో 342 మంది ఇంటర్వ్యూకు హాజరయ్యా రు. ఎస్టీలకు 3 యూనిట్లు కేటాయించగా, 73 మంది దరఖాస్తు చేసుకున్నారు. 43 మంది హాజరయ్యారు. బీసీలకు 50 యూనిట్లు మంజూరు కాగా, 297 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇంటర్వ్యూకు 159 మంది మాత్రమే హాజరయ్యారు. మైనార్టీలకు 8 యూనిట్లు మంజూరుకాగా 27 మంది దరఖాస్తు చేసుకున్నారు. 21 మంది హాజరయ్యారు. కాపు కార్పొరేషన్ కింద 50 యూనిట్లు మంజూరు కాగా 118 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 76 మంది హాజరైనట్లు ఎంపీడీవో పీ. కోదండరామయ్య తెలిపారు.నగర పంచాయతీ పరిధిలో కాపు కార్పొరేషన్ ద్వారా 8 యూ నిట్లు మంజూరు చేయగా, 10 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 9 మంది ఇంటర్వ్యూలకు హాజరైనట్టు కమిషనర్ కేవీ పద్మావతి తెలిపారు.

రేపు ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా

సీఎస్‌పురం (పామూరు) : ఉపాధి కూలీల పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ ఈనెల 30న ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా చేయనున్నట్టు డివిజన్ యాకా సంఘం అధ్యక్షుడు ఉసా వెంకటేశ్వర్లు తెలిపారు. ఉపాధి కూలీల వలసలను నివారించాలని, చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని కోరుతూ ధర్నా చేయనున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ కూలీలు పాల్గొలని కోరారు. ధర్నాకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.



రోడ్డుపై పారుతున్న వర్షపు నీరు

సీఎస్‌పురంలో భారీ వర్షం

కనిగిరి(సీఎస్‌పురం) : సీఎస్ పురం మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం రాత్రి భారీ వర్షం కురిసింది. గత నెలరోజులుగా ఇతర ప్రాంతాల్లో వర్షం ఉన్నా సీఎస్‌పురంలో వర్షం కురవలేదు. అంబవరం, అనికాళ్ళపల్లి, నల్లమడుగుల, శీలంవారిపల్లి, వీబైలు, దర్శిగుంటపేట, గణేషునిపల్లి,అయ్యవారిపల్లి తదితర గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. మండలంలో గత రెండేళ్ళుగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. బోర్లు, బావులు అడుగంటిపోతున్న తరుణంలో వర్షం కురవడంతో భూగర్భ జలాలు వృద్ధి చెందడానికి అవకాశం ఏర్పడింది. మండలంలో 2వేల ఎకరాల్లో సజ్జ, 4వేల ఎకరాల్లో కంది, పసుపు సాగయ్యింది. సోమవారం నాటి వర్షంతో పైర్లు ఏపుగా ఎదగడానికి అవకాశం ఏర్పడింది.

బీఎస్పీ కార్యాకర్తల సమావేశం

పామూరు : ప్రజా విశ్వాసాన్ని రెవెన్యూ వ్యవస్థ కోల్పోయిందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒంగోలు చిట్టిబాబు అన్నారు. స్థానిక బీఎస్పీ కార్యాలయంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన రెవెన్యూ ప్రజాదర్బార్ అర్జీలు నేటికీ పరిష్కారానికి నోచుకోలేదని ఆదేవన వ్యక్తం చేశారు. ఇంటి స్థలాల కోసం దళితులు, పేదలు అర్జీలు ఇచ్చినా అధికారులు పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రమేష్, ఫ్యాన్సీఫ్, ప్రభాకర్, రాజు, జీపీ దాస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఒంగోలు చిట్టిబాబు



సంబరాలు జరుపుకుంటున్న టీడీపీ శ్రేణులు

టీడీపీ విజయోత్సవం

కనిగిరి టౌన్ : నంద్యాలలో టీడీపీ విజయం సాధించడం పట్ల కనిగిరిలో టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. ఈ సందర్భంగా నగర పంచాయతీ చైర్మన్ షేక్ చినమస్తాన్, మండల టీడీపీ అధ్యక్షుడు భేరి పుల్లారెడ్డి మాట్లాడుతూ ధర్మయుద్ధంలో నిజాయితీకే ప్రజలు పట్టం కట్టారన్నారు. పట్టణంలోని శ్రీనివాసమహల్ సెంటర్, సుగుణావతమ్మ ఆస్పత్రి, నగరికంటి బసవయ్య సెంటర్, ఒంగోలు బస్టాండ్, పామూరు బస్టాండ్ వద్ద ఈ సంబరాలు జరిగాయి. అనంతరం మిఠాయిలు తినిపించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నంబుల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ చిరంజీవి, కదిరి రమణయ్య, కౌన్సిలర్ రాచమల్ల శ్రీను, జిలాని, ఫయాజ్, పచ్చవ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికే పట్టం కట్టారు



కేక్ కట్ చేస్తున్న ఏంఎసీ చైర్మన్ దారపనేని

పామూరు : నంద్యాల ఓటర్లు అభివృద్ధికే పట్టం కట్టారని ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రాహ్మనందరెడ్డి విజయం సాధించడంపై మండల టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. స్థానిక మమ్మీడాడీ సెంటర్‌లో సోమవారం బాణాసంచాకాల్చి కేక్ కట్ చేశారు. నంద్యాల ఎన్నికల తీర్పు వైసీపీకి చెంప పెట్టులాంటిదన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆవుల నాగేశ్వరరావు, వైస్‌ఎంపీపీ పువ్వాడి రాంబాబు, సర్పంచ్ డీవీ మనోహర్, కోఆప్షన్ షేక్ ఖాజారహంతుల్లా, ఎంపీటీసీ సభ్యుడు యూ. హరిబాబు, పట్టణ అధ్యక్షుడు బీవీ భోజయ్యాచారి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ శ్రేణుల సంబరాలు

పీసీపల్లి : నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి విజయం సాధించడం పట్ల టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. కోదండరామపురం,వెంగళాయపల్లి, తలకొండపాడు, పీసీపల్లి తదితర గ్రామాలటీడీపీ నాయకులు, కార్యకర్తలు బాణా సంచాపేల్చి మిఠాయిలు పంచుకున్నారు. మూడున్నరేళ్ళలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులే టీడీపీ అభ్యర్థి విజయానికి సోపానంగా నిలిచాయని వారు పేర్కొన్నారు.

వెలిగండ్ల : నంద్యాలలో టీడీపీ అభ్యర్థి ఘనవిజయం సాధించడంపై వెలిగండ్లలో టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. ఈ విజయం 2019 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ గెలుపు సంకేతమని పేర్కొన్నారు. ఉప ఎన్నికలతో వైసీపీ అడ్రస్ గల్లంతైందని పేర్కొన్నారు. సంబరాలు నిర్వహించిన వారిలో ఏఎంసీ డైరెక్టర్ మల్లెబోయిన మీరాకుమారి, మైనార్టీసెల్ నాయకులు మౌలాలి పాల్గొన్నారు.

మూడు బోర్లతో ఓవర్‌హెడ్ ట్యాంకుకు నీరు

యథావిధిగా చేయనున్న నీటి సరఫరా

మార్టూరు: మూడునెలల నుంచి మార్టూరు గ్రామంలో తాగునీటి చెరువులో నీరు లేకపోవడంతో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రైవేటు ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తున్నారు. అందుకు రూ.8 లక్షలకు పైగా వ్యయం కావడంతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాలకు అనుగుణంగా గ్రామ సర్పంచ్ కేళావత్తు దేవుని దయానాయక్ మూడు బోర్లు, వాటికి మోటార్లను ఏర్పాటు చేశారు. తాగునీటి చెరువు వద్ద రెండు బోర్లు, మండల కాంప్లెక్సు వద్ద ఉన్న ఓవర్‌హెడ్ ట్యాంక్ వద్ద ఒక బోరును ఏర్పాటు చేశారు. తాగునీటి చెరువు వద్ద రెండు బోర్లు ద్వారా నీటిని ఫిల్టర్ బెడ్, ఆ తరువాత సంప్‌లోకి పంపింగ్ చేసి అనంతరం మండల కాంప్లెక్సు వద్ద ఉన్న ఓవర్‌హెడ్ ట్యాంక్, జడ్పీ హైస్కూల్ వద్ద మరో ఓవర్‌హెడ్ ట్యాంకుకు పంపింగ్ చేయడానికి ఏర్పాట్లు చేశారు. అక్కడ నుంచి యథావిధిగా తాగునీటి పైపు ద్వారా గ్రామంలో నీటి సరఫరా చేస్తారు. ఈ బోర్ల ఏర్పాటుకు దాదాపు రూ.5 లక్షలకు పైగా వ్యయం అయినట్లు తెలిసింది. మూడునెలల నుంచి ఇప్పటివరకు ప్రజలకు తాగునీటి సరఫరా నిమిత్తం రూ.13 లక్షలకు పైగా వ్యయం చేయడం విశేషం.

త్వరలో తాగునీటి సరఫరా

ముత్యాల శ్రీనివాసరావు, ఈవో

కొత్తగా ఏర్పాటు చేసిన మూడు బోర్లను వినియోగించుకుని త్వరలో గ్రామంలో పైపు లైన్‌ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తాం. తద్వారా ప్రైవేటు ట్యాంకర్లకు డబ్బులు చెల్లించే అవసరం ఉండదు.

ఘనంగా పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు

హాజరైన సినీనటుడు సంపు

పర్చూరు: జనసేన అధినేత ప్రముఖ సినీ నటుడు పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు పర్చూరులోని ఎంఆర్ ఆర్ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాస్య సినీనటుడు సంపూర్ణేష్ బాబు(సంపు) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నేతాజీ యువజన కేంద్రానికి చెందిన వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ఒక నెల నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సినీనటుడు సంపు మాట్లాడుతూ వృద్ధులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరునిపై ఉందన్నారు. నేటి సమాజంలో మానవతా విలువలు రోజురోజుకి తగ్గిపోవటం విచారకరం అన్నారు. ఈ కార్యక్రమంలో జనచైతన్య ప్రతినిధులు షేక్ అబ్దుల్ రహీమ్, స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ చందు శ్రీనివాసరావు పాల్గొన్నారు,



సరుకులు పంపిణీ చేస్తున్న సినీనటుడు సంపూర్ణేష్‌బాబు

వినాయక విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు

పర్చూరు: పర్చూరులోని అద్దంకమ్మ మాన్యంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద భక్తులు విశేష పూజలు నిర్వహిస్తున్నారు. మంగళవారం స్వామివారి మండపం వద్ద అన్నదాన కార్యక్ర మం ఏర్పాటు చేయనున్నట్లు కమిటీ నిర్వాహకులు లగడపాటి శంకర్, తులసి భువనేశ్వరావు, బాపనపల్లి అవినాష్, లగడపాటి అంకమ్మగాంధీ, తులసి అప్పారావు, తులసి సురేష్ తెలిపారు. మధ్య బజార్‌లో నాయుడు యూత్, తూర్పువారివీధిలో చౌదరి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్‌ని మండపాల వద్ద నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు అలరిస్తున్నాయి.

ఇంకొల్లు : వినాయకచవితి చవితి పూజలను నాలుగోరోజైన సోమవారం ఘనంగా నిర్వహించారు. తటాకాంజనేయస్వామి దేవాలయ ఆవరణలో జరిగిన పూజల్లో కాపు నాయకులు ఆమంచి స్వాములు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మోటార్‌సైకిళ్లతో ర్యాలీ నిర్వహించారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

మార్టూరు: ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో సోమవారం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీవో బి.శింగయ్య ఆధ్వర్యంలో జన్మభూమి కమిటీ సభ్యులు పర్యవేక్షణలో వివిధ బ్యాంకులు ప్రతినిధులు హాజరయ్యారు. మండలంలో ఎస్సీలకు 145 యూనిట్లు మంజూరు కాగా ఆన్‌లైన్‌లో 600 మంది దరఖాస్తు చేసుకున్నారు.

చినగంజాం మండలంలో...

ఎస్సీ కార్పొరేషన్ రుణాల లబ్ధిదారుల ఎంపిక సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జరిగింది. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మండలానికి 76 యూనిట్లు మంజూరు కాగా 265 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నట్లు రుణాలు మంజూరు మండల కమిటీ అధ్యక్షురాలు ఆసోది భాగ్యలక్ష్మి తెలిపారు. ఇంటర్వ్యూలకు 130 మంది హాజరు అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా బ్యాంకుల ప్రతినిధులు, రుణాల మంజూరు మండల కమిటీ సభ్యులు పొద వీరయ్య, యార్లగడ్డ లక్ష్మి, వి.సత్యనారాయణ, కుంభా నాగమణి, కత్తి లాజరు, సయ్యద్‌అబ్దుల్‌కలాం ఆజాద్ పాల్గొన్నారు.

ఇంకొల్లు మండలంలో...

ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు జరిగాయి. కార్పొరేషన్ కింద 112 యూనిట్లు మంజూరు కాగా 365 మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో స్వరూపారాణి, వివిధ బ్యాంకుల మేనేజర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాల పంపిణీ

పర్చూరు: మండలంలోని ఉప్పుటూరు, పర్చూరు పాఠశాలలోని విద్యార్థులకు పర్చూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఉచితంగా 200 నోట్‌పుస్తకాలను పంపిణీ చేశారు. శాతవాహన హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు పోలిశెట్టి చంద్రశేఖరరావు, కార్యదర్శి పాబోలు వెంకటేశ్వర్లు, రోటేరియన్ కోటా శ్రీనివాసరావు, కాల్వ సత్యన్నారాయణ, గడ్డిపాటి శ్రీనివాసరావు, రంగిశెట్టి రవికుమార్, పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ తేళ్ళ వెంకటరాము తదితరులు పాల్గొన్నారు.

చినగంజాం మండలంలో...

పెదగంజాం గ్రామపంచాయతీ పరిధిలోని పల్లెపాలెం ప్రాథమిక పాఠశాలలో సోమవారం రాత పుస్తకాలు, పలకలు పంపిణీ చేశారు. పాఠశాల ఉపాధ్యాయురాలు ఎం.వాణి దంపతులు వారి సొంత నిధులు రూ.10 వేలతో వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో కె.వెంకటేశ్వరరావు, పెదగంజాం జడ్పీ పాఠశాల హెచ్‌ఎం దేవదత్తం, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

గాలికుంటు టీకాల కార్యక్రమం

చినగంజాం : మండలంలోని సోపిరాల గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని సోమవారం చినగంజాం గ్రామసర్పంచ్ కుంభా నాగమణి ప్రారంభించారు. పశువైద్యాధికారి కె.అనూరాధ రైతులకు, పశుపోషకులకు అవగాహన కల్పించారు. మంగళ, బుధవారాలలో చినగంజాం, పూలవారిపాలెం గ్రామాల్లో పశువులకు గాలికుంటువ్యాధి టీకాలు వేయటం జరుగుతుందని పశువైద్యాధికారి తెలిపారు.

తాగునీటి పథకాలకు కమిటీలు

హాజరైన జడ్పీ చైర్మన్ ఈదర హరిబాబు

పర్చూరు: సమగ్ర రక్షణ తాగునీటి పథకం కమిటీల ఏర్పాటుపై పర్చూరు ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో సోమవారం అధికారులు, జడ్పీటీసీలు, ఆయా గ్రామాల సర్పంచ్‌లతో సోమవారం జెడ్పీ చైర్మన్ ఈదర హరిబాబు ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీచైర్మన్ మాట్లాడుతూ నీటి సామర్థ్యాన్ని పెంచి భవిష్యత్‌లో నీటి ఎద్దడి లేకుండా ఉండేందుకు సీపీడబ్ల్యూ స్కీమ్‌లను బలోపేతం చేయటానికి కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. తాగునీటి పథకాలకు సంబంధించిన కార్యక్రమాలను నూతనంగా ఏర్పాటు చేసిన కమిటీల సారథ్యంలోనే నిర్వహించటం జరుగుతుందన్నారు. నీటి సామర్థ్యాన్ని పెంచటం, స్వచ్ఛమైన తాగునీటిని ప్రజలకు అందించటమే లక్ష్యంగా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. చైర్మన్‌గా జడ్పీ చైర్మన్, వైస్‌చైర్మన్‌లుగా జెడ్పీటీసీ సభ్యులు, కన్వీనర్‌గా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మెంబర్‌లుగా ఆయా గ్రామాల సర్పంచ్‌లు వ్యవహరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ మర్ధన్‌ఆలీ, డీఈ ఓ.ప్రభాకరరావు, పర్చూరు, కారంచేడు, యద్దనపూడి జడ్పీటీసీలు దాసరి ఉషారాణి, దగ్గుబాటి నాగజ్యోతి, ఇంటూరి సౌజన్య, ఏఈలు ఎ.శివయ్య, బేగం అబ్దుల్లా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సమీక్షలో మాట్లాడుతున్న జడ్పీచైర్మన్ ఈదర

ప్రజావాణికి 13 అర్జీలు

చినగంజాం : తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణికి వివిధ సమస్యలకు సంబంధించి 13 అర్జీలు అందినట్లు తహసీల్దార్ కె.హరిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

పేద బ్రాహ్మణులు దరఖాస్తు చేసుకోవాలి

యద్దనపూడి : రాష్ట్ర ప్రభుత్వం పేద బ్రాహ్మణ వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా అందజేయనున్న నెలవారీ పించన్లకు సెప్టెంబర్ 15వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని పర్చూరు నియోజకవర్గ బ్రాహ్మణ నాయకులు నారాయణం శ్రీనివాసాచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 60 సంవత్సరాలు నిండిన వారు ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలతో పాటు రెండు ఫొటోలు జతచేసి నెట్ ద్వారా పంపుకోవాలన్నారు. ఎన్టీఆర్ భరోసా, ఇతర పెన్షన్లు తీసుకునే వారికి ఇది వర్తించదని తెలిపారు.

టీడీపీ విజయోత్సవ సంబరాలు

పర్చూరు: నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించిన సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు షేక్ జమాలుద్దీన్ ఆధ్వర్యంలో టీడీపీ కార్యకర్తలు, నాయకులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. బొమ్మల సెంటర్‌లో బాణసంచా కాల్చి మిఠాయిలుల పంచారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు చిట్టినేని రామకృష్ణ, పట్టణ పార్టీ అధ్యక్షుడు అగ్నిగుండాల వెంకటకృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

- అభివృద్ధి కార్యక్రమాలే నంద్యాల గెలుపునకు కారణమని రాష్ట్ర తెలుగు రైతుసంఘం కార్యదర్శి రావి రమణయ్యచౌదరి అన్నారు.

చినగంజాం మండలంలో...

చినగంజాంలో మండల టీడీపీ అధ్యక్షుడు పొద వీరయ్య ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ అభివృద్ధి కమిటీ సభ్యులు యార్లగడ్డ లక్ష్మి, జిల్లా తెలుగురైతు కార్యదర్శి చందు శ్రీనివాసరావు, చినగంజాం పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ తాటి రాజశేఖర్, మోటుపల్లి ఎంపీటీసీ వి.సత్యనారాయణ, చింతగుంపల్లి పీఏసీఎస్ అధ్యక్షుడు టి.జయరావు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఇంకొల్లు మండలంలో...

పట్టణంలోని స్థూపం సెంటర్‌లో పూలమాలలు వేసి నంధ్యాల గెలుపు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు గుంజి వెంకట్రావు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి బోడావుల శ్యాంసుందర్, మాజీ జడ్పీటీసీ సభ్యులు వీరగంధం ఆంజనేయులు, బాచిన అమరరావు, కొల్లూరి పానకాలు, శివాజీ, ఎంపీటీసీ సభ్యుడు భాగ్యరావు, బండ్ల శ్రీను, షేక్ ఉస్మాన్, దుద్దుకూరు సర్పంచ్ చిగురుపాటి శ్రీనివాసరావు, గాలి అంజయ్య, మారెళ్ల బ్రహ్మం, కరి శ్రీను, వడ్డమూడి సాంబయ్య, అన్సర్, ఆరె చిన్నబ్బాయి, గుంజి వెంకట్రావు, బెల్లం సాంబయ్య పాల్గొన్నారు.

మార్టూరు మండలంలో...

ఇసుకదర్శి ఏలూరి క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులు కామేపల్లి హరిబాబు ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఎగరవేసి మిఠాయిలు పంచారు. వలపర్లలో పార్టీ నాయకులు బషీర్, మ్యాక్స్, గౌస్ తదితరులు ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి మిఠాయిలు పంచి పెట్టారు.



సంబరాల్లో పాల్గొన్న నాయకులు

ఉద్యోగులకు బదిలీలు సహజం

చినగంజాం : ప్రతి ఉద్యోగికి బదిలీ సహజమని, వారు చేసిన సేవలు మాత్రం నిరంతరం గుర్తుంటాయని ఎంఈవో కె.వెంకటేశ్వరరావు, పెదగంజాం జడ్పీ పాఠశాల హెచ్‌ఎం దేవదత్తం పేర్కొన్నారు. పల్లెపాలెం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళుతున్న పి.యమునకుమారి, పి.వెంకటేశ్వరరావులకు సోమవారం పాఠశాలలో ఆత్మీయ వీడ్కోలు సభ జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం మల్లారెడ్డి, విద్యాకమిటీ చైర్మన్ దండుప్రోలు తిరుపతిరావు, ఉపాధ్యాయులు, విద్యావాలంటీర్లు పాల్గొన్నారు.

మొక్కలతోనే మనుగడ

మద్దిపాడు : మొక్కలతోనే మానవాళి మనుగడ సాధ్యమవుతుందని టీడీపీ మండల అధ్యక్షుడు మండవ జయంతిబాబు అన్నారు. సోమవారం బసవన్నపాలెంలో నిర్వహించిన వనం-మనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు, వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గర్నిపూడి విక్టోరియా, ఏపీవో ప్రసాద్, మండవ లక్ష్మీనారాయణ, సిహెచ్. వెంకట సుబ్బయ్య, తులశమ్మ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ విజయోత్సవ సంబరాలు

చీమకుర్తి : కర్నూలు జిల్లా నంద్యాల ఉప ఎన్నిక విజయోత్సవ సంబరాలను టీడీపీ నాయకులు సోమవారం చీమకుర్తిలో నిర్వహించారు. బాణ సంచా కాల్చి, ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎన్నికల్లో టీడీపీకి భారీ మెజారిటీ ఇచ్చిన ప్రజలు ప్రతిపక్ష నేత జగన్‌కు గుణపాఠం చెప్పారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమానికి ప్రజలు మద్దతు పలుకుతున్నారని ఈ విజయం ద్వారా నిరూపితమైందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు రావిపాటి రాంబాబు, వైస్ చైర్మన్ కందిమళ్ల గంగాధరరావు, జిల్లా కార్యదర్శులు మన్నం ప్రసాద్, అవిశినేని వెంగన్న, ఎస్. ఆంజనేయులు, కాట్రగడ్డ రమణయ్య, సూరంపల్లి హనుమంతరావు, శిద్దా సుధాకర్, ఉన్నం సుబ్బారావు, నూకల సుబ్రమణ్యం, చౌదరి, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడులో..

నాగులుప్పలపాడు : నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానంద రెడ్డి భారీ మెజారిటీ విజయం సాధించడంతో నాగులుప్పలపాడు మండలంలోని పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. గ్రామగ్రామానా బాణ సంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. నాగులుప్పలపాడులో జరిగిన సంబరాల్లో పొగాకు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు మారెళ్ల వెంకటశేషయ్య, టీడీపీ యువనేత కరణం వెంకటేష్, పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఖాజావలి, తెలుగు యువత నాయకులు మారెళ్ళ కిరణ్, గ్రామ టీడీపీ అధ్యక్షుడు మారెళ్ళ వెంకట్రావులతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామంలో జరిగిన వినాయక ఊరేగింపులో కరణం వెంకటేష్ పాల్గొని పూజలు చేశారు. ఓబనపాలెంలో టీడీపీ మండల ఉపాధ్యక్షుడు పోలినేని బాబూరావు, చలపతి రావు, పాలకేంద్రం అధ్యక్షులు కట్టా వెంకటేశ్వ ర్లు, గిరిబాబుల ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేశారు. ఉప్పుగుండూరు, అమ్మనబ్రోలు, మద్దిరాలపాడు, తిమ్మసముద్రం, ఒమ్మెవరం, ఈదుమూడి, పోతవరం, బి.నిడమానూరు తదితర గ్రామాల్లోనూ సంబరాలు జరిగాయి.



చీమకుర్తిలో బాణ సంచా కాల్చి సంబరాలు చేసుకుంటున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

మద్దిపాడులో..

మద్దిపాడు: మద్దిపాడులో తెలుగు యువత అధ్యక్షుడు పోతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నారిపెద్ది వరహాల చౌదరి, రైతు నాయకులు బోయపాటి వెంకయ్య, మొనపాటి రామకృష్ణ, గడ్డం రవి, ఎంపీటీసీ సభ్యుడు శ్రీను, ఘడిపూడి సత్యనారాయణ, మండవ హనుమంతరావు, కృష్ణమోహన్‌రెడ్డి, వడ్డెంపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



నాగులుప్పలపాడులో జరిగిన సంబరాల్లో పాల్గొన్న యువనేత వెంకటేష్

సంతనూతలపాడులో..

సంతనూతలపాడు : నంద్యాల ఉప ఎన్నిక విజయోత్సవం స్థానిక టీడీపీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చెరుకూరి శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు తన్నీరు శ్రీనివాసరావు, సర్పంచ్ ఆర్.అంకరావు, నాయకులు మాదాల రమేష్, టి. నరసింహం, బి. సుబ్బారావు, బండారు లక్ష్మీనారాయణ, రామారావు పాల్గొన్నారు.



ఫాగింగ్ చేస్తున్న పంచాయతీ సిబ్బంది

బండ్లమూడిలో ప్రత్యేక పారిశుధ్య పనులు

చీమకుర్తి : విష జ్వరాలతో విలవిల్లాడుతున్న బండ్లమూడి దళితవాడలో అధికారులు సోమవారం ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టారు. కాలువల్లో పూడిక తీయించడంతో పాటు, ఫాగింగ్ చేశారు. దోమల లార్వా నిర్మూలనకు ఎబెట్ ద్రావణాన్ని చల్లించినట్లు సర్పంచ్ శేషిరెడ్డి, సెక్రటరీ వెంకటేశ్వర్లు తెలిపారు.

ఎమ్మార్పీఎస్ సంతకాల సేకరణ

మద్దిపాడు : ఫైనాన్స్ వ్యాపారిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు విషయంలో పోలీసుల జాప్యాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు సోమవారం మద్దిపాడులో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాటిబండ్ల అంజమ్మ, అన్నంగి వెంకట్రావు, కావూరి విజయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణేష్ నవరాత్రులు

మద్దిపాడు : వినాయకుడి నవరాత్రి ఉత్సవాలు మండలంలో ఘనంగా జరుగుతున్నాయి. మద్దిపాడులోని క్షత్రియులు ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద మహిళలు సోమవారం పెద్దఎత్తున పూజలు చేశారు. వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన గణేశుని విగ్రహం వద్ద పూజారి మద్దిపాటి వెంకటరమణ దీక్షితులు ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి.

కోలాహలంగా నిమజ్జనం

చీమకుర్తి: గణేష్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమం సోమవారం కోలాహలంగా సాగింది. పట్టణంలో ఏర్పాటు చేసిన పలు విగ్రహాలను సోమవారం ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా సూర్యానగర్ విగ్రహ కమిటీ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ఎన్‌జీపాడులో..

నాగులుప్పలపాడు : నాగులుప్పలపాడు, ఉప్పుగుండూరుల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలను పెదగంజాం వద్ద సముద్రంలో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించారు.

కాపుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

రుణ లబ్ధిదారుల ఎంపికలో చైర్మన్ రాఘవరావు

చీమకుర్తి : కాపుల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని నగర పంచాయతీ చైర్మన్ కౌత్రపు రాఘవరావు అన్నారు. అందుకోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని చెప్పారు. సోమవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కాపు కార్పొరేషన్ రుణ లబ్ధిదారుల ఎంపికలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాపుల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు. పట్టణంలోని అర్హత కలిగిన కాపులందరికీ రెండు విడతలుగా రుణాలు, పింఛన్‌లు మంజూరు చేశామన్నారు. కమిషనర్ ఆముదాలపల్లి ఆదినారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం కాపు కార్పొరేషన్ ద్వారా 109 రుణాలు మంజూరుకాగా వాటి కోసం 187 మంది దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. ఎంపికైన వారి జాబితాను రెండు రోజుల్లో వెల్లడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ కందిమళ్ల గంగాధరరావు, ఎంపిక కమిటీ సభ్యులు శ్రీనివాసులు, మాధవి, కుమారి, బ్యాంకర్లు, ఇతర కాపు నాయకులు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడులో..

నాగులుప్పలపాడు : బీసీ, కాపు, ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా బ్యాంకు రుణాల లబ్ధిదారుల ఎంపిక కోసం సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీవో శిలార్ మాట్లాడుతూ బీసీలకు 50, కాపులకు 60, ముస్లింలకు 10, క్రిస్టియన్ మైనారిటీలకు 1 యూనిట్ మంజూరైనట్లు చెప్పారు. కార్యక్రమంలో ఈవోఆర్‌డీ సుబ్బారావు, బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

మద్దిపాడులో..

మద్దిపాడు : మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఇంటర్వ్యూల్లో ఎంపీడీవో కృష్ణ పాల్గొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణం మంజూరు చేస్తామని ఆయన చెప్పారు.

చంద్రన్న బీమా నగదు అందజేత

చీమకుర్తి : నగర పంచాయతీ పరిధిలోని 17వార్డుకు చెందిన చిట్టిబోయిన విజయగోపాల్ ఈనెల 7న ప్రమాదవశాత్తు మరణించారు. నామినీ అయిన శశిరేఖకు చంద్రన్న బీమా కింద మట్టి ఖర్చుల నిమిత్తం రూ. 5వేలను సోమవారం చైర్మన్ కౌత్రపు రాఘవరావు అందజేశారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ కందిమళ్ల గంగాధరరావు, అవిశినేని వెంగన్న, షేక్ మోమిన్, మర్రి లక్ష్మీనారాయణ, ఖాజా, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

మద్దిపాడు : సీపీఎస్ విధానాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కె.ఎల్. నరసింహారావు డిమాండ్ చేశారు. వచ్చేనెల 1న అమరావతిలో నిర్వహించనున్న మిలియన్ మార్చ్ పోస్టర్‌ను ఆయన సోమవారం మద్దిపాడులో విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీపీఎస్ విధానం వలన ఉద్యోగులకు అన్ని విధాలా నష్టం జరుగుతుందన్నారు. దీన్ని రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజేష్, పశువైద్యాధికారి విజయమాధవి, డాక్టర్ మల్లేశ్వరి, వ్యవసాయాధికారి జి. స్వర్ణలత, పాటిబండ్ల శేషయ్య, కాలేషా, శ్రీకాంత్, ఎస్. దాని, వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కేఎల్, ఎస్సై రాజేష్ తదితరులు